ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**సోమవారము, ఆగస్టు 17, 2009**

**13 వ శా. స. II స. వాల్యూం -- III నంబరు -- 4**

**శక సంవత్సరము – 1931, శ్రావణం – 26**

**MONDAY, THE 17th AUGUST, 2009**

13 L.A. II S. VOL-- III No. - 4

*26 - Sravan, 1931 - S.E.*

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : పదహారవరోజు)

**సోమవారము, ఆగష్టు 17, 2009**

సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

(వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

**4.** జీరో అవర్

**5.** లఘు చర్చ

రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితితో పాటు విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

(కొనసాగింపు)

....

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri Suddala Devaiah garu and others regarding the deteriorating quality and quantity of mid day meals due to rise in prices is disallowed.

Adjournment Motion given notice of by Sri B. Satyananada Rao garu and others regarding the return of acquired land to the poor due to non-establishment of industries in SEZ is disallowed.

Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding the problems of youth migrating to Gulf countries from Telangana areas due to non-availability of irrigation and agricultural facilities is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Mallesh garu and others regarding the problems of poor students due to alleged irregularities in implementation of mid day meals scheme is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu and others regarding the problems of temporary and contract employees working in various departments due to non regularization of their services is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu and others regarding the problems of poor students due to alleged irregularities in implementation of mid day meals scheme is disallowed.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి(వనపర్తి): అధ్యక్షా, చిన్న పిల్లల ఆరోగ్యం పట్టించుకోవాలి సర్.........(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు(తుంగతుర్తి): అధ్యక్షా, మహిళాసంఘాలకు ఇచ్చారు, వారు చేసే పరిస్థితిలో లేరు.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి సర్.......(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఆల్‌రెడీ డిమాండ్స్ మూవ్ అయ్యాయి. సోషల్ వెల్ఫేర్ డిమాండ్ ఫస్ట్ డిమాండ్. ఆ డిమాండ్స్‌లో చర్చించవచ్చు. Question No. 504 is postponed at the request of the Member. Now Question No.653, Minister for Minor Irrigation.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### శివసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం.142(653)

శ్రీ పి. మహేందర్ రెడ్డి (తాండూరు)– గౌరవనీయులైన చిన్న తరహా సాగునీరు, ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. మలాల్‌లో శివసాగర్ ప్రాజెక్టు (చిన్న తరహా సాగునీటి చెరువు) నిర్మాణంలో జాప్యానికి గల కారణాలేమిటి,

ఆ. నిర్లక్ష్యం పైఖరి గల కాంట్రాక్టరు లేదా అధికారులపై తీసుకున్న చర్య లేమిటి,

ఇ. ప్రాజెక్టు క్రింద ఎన్ని ఎకరాలను సాగుచేయాలని ప్రతిపాదించడమయింది, రైతులకు ఎప్పటిలోగా నీటిని సరఫరా చేయడమవుతుంది,

ఈ. కుడి, ఎడవ కాలువల నిర్మాణం కోసం రైతుల నుండి భూములను సేకరించడానికి సంబంధించి రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించడంలో జాప్యానికి గల కారణావలేమిటి, నష్టపరిహారాన్ని మార్కెటు రేటుకు సరి సమానంగా చెల్లిస్తున్నారా?

**చిన్న తరహా సాగునీరు, ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రి (శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి):**

అ. సెంట్రల్ డిజైన్ల ఆర్గనైజేషన్, చీఫ్ ఇంజనీరు తెలియజేసిన కాలవ మళ్లింపు మార్గం డిజైన్లు, డ్రాయింగులలో మార్పుల వల్ల, 2008 మార్చి నెలలో ఇంతకు ముందు ఎన్నడూ లని అసాధారణ వర్షాల వల్ల గడువు తేదీలోపల పని పూర్తి చేయడానికి వీలు కలుగలేదు.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ప్రాజెక్టు క్రింద 988 ఎకరాల ఆరుతడి ఖరీఫ్ 247 ఎకరాల ఆరుతడి రబీ పంటలను సాగుచేయడానికి ప్రతిపాదించడమయింది. రైతులకు నీటిని 2010, ఖరీఫ్ పంట నాటికి సరఫరా చేయడమవుతుంది.

ఈ. 280 ఎకరాల భూమిని సేకరించడం కోసం మంజూరు అయిన రూ. 1,54,00,000/- లు కేటాయింపుకాగా, పెరిగిన మార్కెటు రేట్ల ప్రకారం వారి అభ్యర్థన పై ఆధారపడి వికారాబాదులోని రెవిన్యూ డివిజన్‌లు అధికారి వద్ద రు. 2,30,24,109/- ల మొత్తాన్ని డిపాజిటు చేయడమయింది. ఈ మొత్తాన్ని ఇప్పటికే భూమి యజమానులకు చెల్లించమయింది. వీటికి తోడు, తదుపరి చెల్లింపులు

చేయడం కోసం రు. 15,56,918/- ల మొత్తాన్ని 10.08.2009 తేదీన వికారాబాదులోని రెవిన్యూ డివిజనులు అధికారి వద్ద డిపాజిటు చేయడమయింది.

శ్రీ పి. మహేందర్‌రెడ్డి: అధ్యక్షా, యాలాల్‌లోని శివసాగర్ ప్రాజెక్ట్ ముఖ్యమంత్రిగారు జలయజ్ఞంలో భాగంగా 4 సంవత్సరాల క్రితం స్టార్ట్ చేశారు. రెండు సంవత్సరాల్లో పూర్తిచేస్తామని చెప్పటం జరిగింది. 4 సంవత్సరాలు అయినా పూర్తికాలేదు. ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ 280 ఎకరాల రైతుల భూములను తీసుకోవటం జరిగింది. అక్కడ ఎకరం 5 నుండి 10 లక్షల రూపాయల విలువ ఉన్నది. లక్ష రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లిస్తామని రైతులకు చెప్పి ఇప్పటికి కూడా ఆ నష్ట పరిహారం చెల్లించలేదు. ఈ 280 ఎకరాలలో ఒక్కొక్క ఎకరానికి లక్ష రూపాయల నష్టపరిహారం చాలా తక్కువ మొత్తం కాబట్టి 5 నుండి 10 లక్షలకు తక్కువకాకుండా ఇవ్వాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ కాంట్రాక్టర్, అధికారులు సరిగా పనిచేయటంలేదు. అక్కడ పనులన్నీ ఆగిపోయి ఉన్నాయి, డబ్బంతా వృథా అవుతోంది. ఎప్పటిలోగా ఈ ప్రాజెక్ట్ కంప్లీట్‌చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా దీనికి మన గౌరవ ముఖ్యమంత్రిగారు 14-08-05 నాడు ఫౌండేషన్ స్టోన్ వేయటం జరిగింది. ఈ ప్రాజెక్ట్‌ను శాంక్షన్ చేసుకోవటమే మనం ఆలస్యంగా శాంక్షన్ చేసుకున్నాము. 2 సంవత్సరాల్లో కంప్లీట్ చేద్దామని అనుకున్నాము. అగ్రిమెంట్ పీరియడ్ 08-05-08 వరకు ఉన్నది. లోతైన వాగు ప్రదేశంలో పనులు చేయాల్సి ఉండటంవలన, 4 ½ మీటర్స్‌కే హార్ట్ సాయిల్ వస్తుందని అనుకున్నప్పటికీ 7 ½ మీటర్స్‌కు కూడా హార్ట్ సాయిల్ రాలేదు. ఛీఫ్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ సి.ఇ.గారు అక్కడకు వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేయటం, డిజైన్స్ మరియు డ్రాయింగ్స్‌లలో మార్పులు చేయటంవల్ల కొంత ఆలస్యం జరిగింది. అంతేకాకుండా 2008 మార్చ్‌లో అసాధారణమైన రీతిలో 175 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాబడటంవలన పనులలో జాప్యం జరిగిన మాట వాస్తవం. ఈ పనులను 2010 ఖరీఫ్ నాటికి పూర్తిచేసి రైతాంగానికి నీరు అందచేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. ల్యాండ్ ఎక్విజిషన్ విషయానికి వస్తే రూ.1.54 కోట్లు ముందు కేటాయించటం జరిగింది. అక్కడ ఉన్నటువంటి రైతుల రిక్వెస్ట్ మేరకు రూ.2.30 కోట్లకు దీనిని పెంచటం జరిగింది. ఆర్.డి.ఓ.గారి రిక్విజిషన్ ప్రకారం అక్కడ ఉన్నటువంటి మార్కెట్ రేటు ప్రకారం ఇస్తున్నాము. ల్యాండ్ ఎక్విజిషన్‌కోసం ఆర్.డి.ఓ. ఇచ్చిన ప్రతిపాదనలమేరకు రైతులకు పే చేయటం జరుగుతుంది మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. 2010 ఖరీఫ్ నాటికి ఈ కార్యక్రమం పూర్తిచేయటానికి ప్రయత్నిస్తాము.

**ఉ.8.40**

శ్రీ పి.మహేందర్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజున అక్కడ మార్కెట్ వాల్యూ రు. 5 నుంచి రు. 10 లక్షల వరకు ఉంది. కాని ప్రస్తుతం రైతులకు చెల్లిస్తున్న పరిహారం చాలా తక్కువగా ఉంది కాబట్టి వాళు నష్టపోయే పరిస్థితి ఉన్నది. కాబట్టి వాళ్లకు చెల్లించే కాంపెన్సేషన్ ఇంకా పెంచాల్సిన అవసరమున్నది. అట్లాగే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగినట్లు మంత్రి గారు తెలిపారు కాని ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్న దానిని కరెక్ట్‌గా చెప్పలేదు. కాబట్టి ఆ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూరి చేస్తారో కరెక్ట్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.సునితా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, 2010 ఖరీఫ్ నాటికి ఈ ప్రాజెక్టు కార్యక్రమాలన్నీ పూర్తి చేసి రైతులకు సాగునీరిస్తామని నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి ఇక్కడ మనం ధరలు నిర్ణయించడం లేదు. రెవిన్యూ డివిజనల్ అధికారి గారే రైతులతో నెగోషియేషన్స్ జరిపి వాటినినిర్ణయించడం జరుగుతున్నది. వారు నిర్ణయించిన విధంగానే రైతులకు కాంపెన్సేషన్ చెల్లించడం జరుగుతుంది.

## మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలచే ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం

ప్రశ్న నెం.143(152)

Sri Etala Rajender(Huzurabad), Sri Thaneeru Harish Rao(Siddipet), Sri E. Ravinder Reddy(Yellareddy), Sri K. Taraka Rama Rao(Sirisilla), Sri K. Eshwar(Dharmapuri), Sri G. Aravinda Reddy(Manchirial), Sri N. Odelu(Chennur), Sri K. Sammaiah(Sirpur), Sri . Vinaya Bhaskar (Warangal-west)Sri K. Vidyasagar Rao(Koratla), Sri G. Mallesh(Bellampalli), Sri V. Yadagiri Rao(Munugode), Sri K. Sambasiva Rao(Kothagudem), Kum B. Chandravathi(Wyra), Sri Errabelli Dayakar Rao(Palakurthi), Sri M. Venkateshwara Rao(Nizamagad-rural), Sri Pocharam Srinivas Reddy(Bansawada), Sri R. Prakash Reddy(Narsampet), Sri S. Venugopala Chary(Mudhole). Sri Palle Raghunatha Reddy(Puttaparthi) - Will the Minister for Major Irrigation be pleased to state :

a) Whether it has been brought to the notice of the Government that neighboring States of Maharashtra and Karnataka are taking up illegal constructions across the rivers of Godavari, Krishna, Bhima and Tungabhadra adversely effecting the interests of our State;
b) If so the details of such projects together with the measures taken by the Government to stop illegal construction of those projects and
c) The measures taken by the Government to prevent these States from taking up any constructions illegally in future contrary to regulations?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAXMINARAYANA) :**

a) Yes, Sir.
b) The details of various illegal projects constructed by Maharashtra and Karnataka are given at Annexure-I. Government of Andhra Pradesh had taken up the matter of construction of illegal projects by the neighboring States of Maharashtra and Karnataka with the Government of India in a sustained basis at various levels. Andhra Pradesh had also filed a case in the Hon'ble Supreme Court of India seeking direction to stop the illegal construction of Babhli Project by the State of Karnataka. Hon'ble Supreme Court had also taken cognizance of the contempt petition filed by the Government of A.P., against the Maharashtra Government. The case is coming up for hearing in the Hon'ble Supreme Court on 8th September, 2009. Similarly, the case of Paragodu is on 29th September, 2009.

In addition, the State of Andhra Pradesh has effectively articulated its stand against the illegal projects constructed by the Maharashtra and Karnataka before the Krishna Water Disputes Tribunal by adducing oral evidence by expert witnesses and written statements by the State.

c) The following measures are available with the Government of Andhra Pradesh to prevent neighboring states from taking up construction of illegal projects.

i) Seek intervention of Government of India by invoking the powers vested in it under Section 9(A) of Inter State River Water Disputes Act, 1956 to collect and verify data and utilization.

ii) Seek legal remedy by filing cases in Hon'ble Supreme Court and

iii) Any other Constitutional measures including approaching the respective States not to carry out such illegal constructions.

మిస్టర్ స్పీకర్: రాజేందర్ గారూ, ఈ ఇస్యూ షార్ట్ డిస్కషన్ క్రింద లిస్ట్ అయి ఉంది. కాబట్టి ఎక్కువ టైం తీసుకోకుండా బ్రీఫ్‌గా మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, మా మంత్రి గారు ఉత్తర తెలంగాణ జిల్లాకు చెందినవారు. వారు పుట్టింది కరీంనగర్ జిల్లా. పెరిగింది వరంగల్ జిల్లా. గోదావరి నదీ జలాలు ఇప్పటివరకు పారుతున్న, అందుతున్న, లాభం పొందుతున్న పెద్ద జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణం కలిగిన జిల్లాలు నాకు తెలిసి కరీంనగర్ మరియు వరంగల్ జిల్లాలు మాత్రమే. 1969లో బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం జరిగింది. 1975 నుంచి 1980 వరకు పది రాష్ట్రాల మధ్య జలపంపిణీ చేస్తూ అవార్డ్స్ కూడా పాస్ చేయడం జరిగింది. మనకు గోదావరి నదిలో 1480 టిఎంసిల నీటి వాటాను కేటాయించడం జరిగింది. ఇవ్వాళ గోదావరి నది మీద అక్రమంగా బాబ్లీతో సహా 12 ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని 2004 నుంచి చర్చ జరుగుతోంది. వీళ్లు చెబుతున్న దానిలో వాస్తవం లేదు. బాధాకరమైనదేమిటంటే మంత్రి గారికి అన్ని విషయాలూ తెలుసు కాబట్టి వారు వాస్తవాలు చెబుతారని నేను ఆశించాను. కాని మంత్రి గారు వాస్తవాలు చెప్పడం లేదు. మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది, చెబుతున్నదంతా అవాస్తవం, మోసం, దగా తప్ప ఇంకొకటి కాదు. వారు చేసేదానిలో నిజాయితీ లేదనడానికి సాక్ష్యం అక్కడ బాబ్లీతో సహా 12 ప్రాజెక్టులను అక్రమంగా నిర్మించడమే. బాబ్లీ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 2.74 టిఎంసిలు మాత్రమే అని రికార్డులలో చూపించారు. దీని విషయంలో గతంలో ఆర్గ్యుమెంట్స్ జరిగినప్పుడు మంత్రిగారేమన్నారంటే వాళ్లు త్రాగునీటి కోసం కట్టుకుంటున్న ప్రాజెక్టులు కదా దానివల్ల మనకు నష్టమేముందన్నారు. ఎస్ఆర్ఎస్‌పి పైన 60 టిఎంసీల నీటిని వాడుకునే హక్కు వాళ్లకుంది. ఆ హక్కునుపయోగించుకొని వాళ్లు అప్పటికే మాజెల్‌గావ్ 12.4 టిఎంసీలు, దూత్‌నా 14 టిఎంసీలు , తేర్నా 11 టిఎంసీలు, విష్ణుపురి 11.34 టిఎంసీలు చొప్పున ఐదు ప్రాజెక్టులు నిర్మించుకోవడం జరిగింది. దానికి అదనంగా ఒక్క టిఎంసీనీటిని కూడా నిల్వ చేసుకునే హక్కులేనట్టి మహారాష్ట్ర ఇవ్వాళ దాదాపు వాళ్ల లెక్కల ప్రకారమే చూసుకుంటే 12 టిఎంసీల నీటిని ఉపయోగించుకునేందుకు మనమెందుకు అలా చేస్తున్నామో సమాధానం చెప్పాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఎంత బాధాకరమైన విషయమంటే ఒక్కొక్క ప్రాజెక్టు లో నీరు నిల్వ ఉండే స్థలం దాదాపు 40 నుంచి 50 కిలోమీటర్ల చొప్పున 12 బ్యారేజీలకు కలిపి మొత్తం 600 కిలోమీటర్ల ప్రాంతం గోదావరి నదీ జలాలను నిల్వ పెట్టుకునే సామర్థ్యమున్న ఈ ప్రాజెక్టులలో మహారాష్ట్ర ప్రభుత్వం తమ రైతులకు ఒక్కో ఎకరానికి రు. 50 వేల చొప్పున లోన్ ఇచ్చి లిఫ్టులు కూడా ఏర్పాటు చేసుకునే సౌకర్యం కల్పించడం జరిగింది. దీనిని బట్టి ఈ విషయం ఎటుపోతున్నదో మనం ఒకసారి

ఆలోచించుకోవాలి. గోదావరి నదిలో కేవలం ఒక నెలా లేక రెండు నెలలు మాత్రమే వరద నీరు వచ్చే ఆస్కారమున్నదని మనకు తెలుసు. ఆ వరద నీరు వస్తేనే మన ఎస్ఆర్ఎస్‌పికి వాళ్లు నీళ్లిచ్చే అవకాశమున్నది.

పడవాటి నీరు అంటే రీజనరేటెడ్ వాటర్ అంటారు. ఆలాంటి రీజనరేటెడ్ వాటర్ మూడు లేదా నాలుగు వేల క్యూసెక్కులు వస్తే తప్ప ఒక్క చుక్క నీరు కూడా మన పోచంపాడు ప్రాజెక్టుకు వచ్చే ఆస్కారం లేదు. వాళ్లది ఎంత దుర్మార్గమంటే దీనిని ఎట్లా అలా చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ప్రాజెక్టు గర్భంలో వాళ్లు ప్రాజెక్టు కడుతున్నారు. ఇవ్వాళ ఎవరికైనా ప్రాజెక్టు గర్భంలో ప్రాజెక్టు కట్టుకునే అవకాశముంటుందా? నదీ జలాల పంపిణీకి సంబంధించి రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్య కాని, దేశానికీ దేశానికీ మధ్యకాని మన భారత దేశంలో అనేక చట్టాలున్నాయి. ట్రిబ్యునల్స్ ఉన్నాయి. ఎవరైనా వాటిని పాటించాల్సిందే. ఇంత ఉన్నా ఇవ్వాళ 17.4 ఫీట్ల నీటి నిల్వ సామర్థ్యమున్న ఈ ప్రాజెక్టులను కట్టడమంటే ఎస్ఆర్ఎస్‌పిని ఎడారిగా మార్చే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు. మంత్రి గారిని నేను నాలుగు ప్రశ్నలడుగుతున్నాను. రివర్సిబుల్ గేట్ల గురించి నేను ఇంతవరకు ఎక్కడా వినలేదు. ఎక్కడైనా సరే నీళ్లు నిండిన తరువాత ఎ క్స్‌ట్రా అయిన నీటిని బైటికి వదిలేసే సాంప్రదాయముంటుంది. కాని ఇక్కడ వాళ్లు వాళ్ల ప్రాజెక్టుల్లో నీళ్లు లిఫ్టుల ద్వారా పారించడం పూర్తయిన తరువాత రివర్సిబుల్ గేట్ల ద్వారా ఎస్ఆర్ఎస్‌పి నీళ్లు ఆటోమెటిక్‌గా ఆ నీటి ప్రెజర్‌కి ఓపెన్ అయ్యి వాళ్ల ప్రాజెక్టులోకి వెళ్లిపోయే ఆస్కారముంది. వాళ్లకు 2.7 టిఎంసీల నీళ్లు వాడుకునే అవసరం, ఆస్కారమే ఉంటే ఈవిధంగా రివర్సిబుల్ గేట్లు పెట్టుకునే అవకాశం ఎందుకొచ్చిందో మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

వరంగల్ జిల్లాలో ఫేజ్ వన్ క్రింద మూడు లక్షల 36 వేల ఎకరాలకు, అట్లాగే ఫేజ్ టు క్రింద ఒక లక్షా 20 వేల ఎకరాలకు సాగు నీరిస్తామని చెప్పుకున్నాం. కాని మంత్రి గారి అంతరాత్మకు తెలుసు. ఏనాడైనా మూడు లక్షల 36 వేల ఎకరాలకు సాగు నీరిచ్చిన చరిత్ర ఉన్నదా? దుర్మార్గమేమంటే 1963లో జవహర్‌లాల్ నెహ్రూ గారు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే 40 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ నీళ్లు రాని ప్రాంతం ఇవ్వాళ తెలంగాణా ప్రాంతం అని మరచిపోవద్దని గుర్తు చేస్తున్నాను. ఇవ్వాళ తెలంగాణా ప్రాంతంలోని ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలకు నీరిచ్చే ఆస్కారముందా అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ పరిస్థితుల్లో నేను మంత్రి గారిని కోరేదొకటే. ఇవ్వాళ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నది. అట్లాగే ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. ఇవ్వాళ తెలంగాణా ప్రాంతం వలసలతో, రైతుల ఆత్మహత్యలతో దగా పడ్డ ప్రాంతం. అక్కణ్ణుంచి ఇవ్వాళ ఉద్యమాలు లేవనెత్తుతున్న సందర్భం. కాబట్టి దయచేసి బాబ్లీతో కూడుకున్న ఈ 12 అక్రమ ప్రాజెక్టులను నిలువరించాలని తెలంగాణా ప్రాంత రైతులను, ప్రజలను ఆదుకోవాలని నేను మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.8.50

అదే విధంగా కృష్ణా బేసిన్‌లో కొత్త పద్ధతి వచ్చింది అధ్యక్షా. 2003 లోనే కర్ణాటక ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు వాదిస్తూ క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఇదిగో మేము ఆల్మట్టి ప్రాజెక్టు కడుతున్న సందర్భంగా మా నీళ్లే మేము ఉపయోగించుకుంటున్నాం, ఏ ఒక్క చుక్క ఇతరుల నీటిని మేము వాడుకోవడం లేదని చెప్పారు. 2003 నుంచి ఈనాటి వరకు కృష్ణా నది మీద దాదాపుగా 55 రోడ్ కమ్ బ్యారేజీలను కడుతున్నారు, అదే పద్ధతిలో లిఫ్టులు పెట్టి నీటిని దొంగలించుకపోయే ప్రయత్నం చేస్తున్నారు. అదే గనుక

జరిగితే తెలంగాణా ప్రాంతం మొత్తం కూడా ఎడారిగా మారిపోయే ప్రమాదం వుంది కాబట్టి మీద్వారా మంత్రిగారిని సూటిగా నాలుగు ప్రశ్నలు అడగదలుచుకున్నాను.

MR. SPEAKER : It is an important issue. మీరు ప్రశ్నలు వేయండి, ఇదే అంశం షార్ట్ డిస్కషన్ క్రింద కూడా వుంది. కాబట్టి అందులో విపులంగా మాట్లాడుకోవచ్చు .

శ్రీ ఈటెల రాజేందర్ : సార్, ఇది మా బతుకుకు సంబంధించి సమస్య . మీకందరికీ తెలుసు, ఇప్పటికే మాప్రజలు వలస పోతున్నారు బలుపు దేశాలకు . ఎందుకు పోతున్నారు? ఇక్కడ తాగడానికి నీళ్లు లేవు, వ్యవసాయానికి నీళ్లు లేవు కాబట్టి . ఈ పన్నెండు ప్రాజెక్టులకు సంబంధించి మీకంటె ముందు పోరాడిన ముగ్గురు యంపీలున్నారు. ఆనాడు మధు యాష్కీగారు, వినోద్‌కుమార్‌గారు, దయాకర్‌రావుగారు కోర్టులో ఈ విషయంపై కేసు వేసి వాదించారు. మేము మాట్లాడుతున్నపుడు ఇది రాజకీయం మాత్రమేనని అన్నారు. ఈరోజు అడుగుతున్నాను, మీరు అంగీకరించారు కాబట్టి అక్రమంగా కడుతున్న ఈ ప్రాజెక్టులకు గేట్లు పెట్టకుండా మీరు ఎప్పటిలోగా నిలవరిస్తారు? రెండు – ఈ అక్రమ ప్రాజెక్టుల వల్ల జరుగుతున్న నష్టాన్ని మీరు ఏవిధంగా పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు? మూడు – కృష్ణా నది మీద కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న 55 రోడ్డు కమ్ బ్యారేజీల నిర్మాణాన్ని మీరు ఎప్పటిలోగా ఆపే ప్రయత్నం చేస్తారు? దీనికి సంబంధించి ఒక అఖిల పక్షాన్ని కేంద్రం దగ్గరకు తీసుకెళ్లాలని గతంలోనే మేము సూచించడం జరిగింది. ఇప్పటివరకు తీసుకెళ్లలేదు. ఇది కేవలం పార్టీలకు, రాజకీయాలకు సంబంధించి విషయం కాదు. ఈ రాష్ట్ర ప్రజల బతుకులకు సంబంధించిన సమస్య కాబట్టి దీని మీద యునానిమస్‌గా అందరమూ కలసి ఒక తీర్మానం చేసి, ఆ తీర్మానాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తున్నాం .

శ్రీ జి. మల్లేష్ : సార్, ఇది అత్యంత ముఖ్యమైన ప్రశ్న . గత కొద్దిరోజులుగా చర్చించబడుతున్న అంశం . మహారాష్ట్ర ప్రభుత్వం తమ ఇష్టమొచ్చినట్లుగా, ఎవరు చెప్పినా లెక్కపెట్టకుండా గోదావరి పైన బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి యావత్ భారత్ ప్రజలకు తెలిసే విధంగా ప్రయత్నిస్తోంది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టింది, పైళ్లు పెట్టకుంటే తప్పు చేస్తున్నారని హెచ్చరించింది. ఈ రాష్ట్ర జల వనరులను ప్రజల కొరకు వినియోగిస్తామని గొప్పగా ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వం ఈ సమస్యపై చిత్తశుద్ధితో, నిజాయితీతో ప్రయత్నిస్తున్నట్లు భావించేటటువంటి పరిస్థితి ప్రజలకు లేదు, మాకు కూడా కలగడం లేదు. ఎందుకు ఈ విషయాలు చెబుతున్నానంటే – ఈ విషయంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఇక్కడ రాష్ట్రంలో వున్నటువంటి అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి, ప్రధానమంత్రిగారితో మాట్లాడించి ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరం వుంది. మన రాష్ట్రం నుంచి 32 మంది పార్లమెంటు సభ్యులను పంపారు, మీరు ఏ పని అడిగితే ఆ పని అవుతుందని పలువురు ఢిల్లీలో వ్యాఖ్యానాలు చేస్తున్నారు. కేంద్ర మంత్రులు కూడా చెబుతున్నారు. అటువంటప్పుడు మీరు చెబితే మీ మాట వినే నాథుడే లేడా అక్కడ అని అడుగుతున్నాను. ఇంత పెద్ద పరిపాలన చేస్తున్న వారికి బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణ విషయం పట్టదా? ఈ బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణా ప్రజల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోంది, గోదావరి నదిలో నీళ్లు లేకుండా పోయాయి. మీరు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు గురించి ప్రతిష్ఠాత్మకంగా చెప్పుకుంటున్నారు. ప్రాణహిత – చేవెళ్ల మీద కూడా కోర్టుకెళ్లే పరిస్థితులు సృష్టిస్తున్నారు మహారాష్ట్ర ప్రభుత్వం వాళ్లనే విషయం తెలుస్తోంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి, చిత్తశుద్ధితో వ్యవహరించి ఈ సమస్య పరిష్కారం కోసం

ఎంత ప్రయత్నం చేయాలో అంత ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. చాలా రోజుల క్రితమే ఈ సమస్యను ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ శాఖామంత్రి గారి దృష్టికి తీసుకొచ్చాం . ఇప్పుడు ఈ శాసనసభలో తమరి ద్వారా కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాం . గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టు విషయంపై వెంటనే ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో వ్యవహరించి తెలంగాణా ప్రజల వ్యవసాయ భూములు, తాగునీటి సమస్యలను మరియు పారిశ్రామిక రంగ అవసరాలకు నీటిని అందించవలసిన అవసరం వుంది. లేకపోతే రానున్న తరాలకు చాలా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి వస్తుంది. జల వివాదాలకు సంబంధించి పెద్ద మనుష్యుల ఒప్పందాలను తృణీకరించడం జరుగుతోంది, కోర్టుల ఆర్డర్లు కూడా తృణీకరించబడుతున్నాయి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఎట్టకేలకు గవర్నమెంటు – బాధాకరమైనా ఈ మాట అనక తప్పదు – కళ్లు తెరచింది. ఈ ప్రాజెక్టుల నిర్మాణం అవుతున్న రోజున మంత్రిగారు గానీ, ప్రభుత్వం నుంచి గానీ వచ్చిన స్టేట్‌మెంట్లను ఒకసారి చూస్తే దానికి సమాధానం ఇప్పటి వరకు దొరకదు. వాళ్లేదో వాళ్లకున్న ఎలోకేషన్స్‌లో ప్రాజెక్టులు కట్టుకుంటున్నారని మీరు చెప్పిన మాట వాస్తవమా కాదా? ఈరోజు మంత్రిగారిని సూటిగా ప్రశ్నలు అడుగుతున్నాను. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చాలా వివరాలు చెప్పారు, వాటి జోలికి పోను . ఈరోజు 18 లక్షల ఎకరాలకు నష్టం వాటిల్లుతున్న విషయాన్ని గ్రహించామనే మాట చెబుతున్నారు . ఈరోజున కడుతున్న ఒక్క బాబ్లీ ప్రాజెక్టుమీదే మీరు కోర్టుకెళ్లడానికి కారణాలేమిటి? అక్కడ మరొక 11 అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్న మాట వాస్తవం కాదా? ఈ ఉదాసీనత వల్ల ఆ 11 ప్రాజెక్టులు పోయి మొత్తం 16 కడుతున్నారనే మాట చెప్పారు, అటువంటపుడు ఒక్క బాబ్లీనే గాకుండా మిగిలిన ఈ 15 ప్రాజెక్టుల మీద మీరెందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎందుకు మీరు పోరాటం చేయడం లేదు? విష్ణుపురి ప్రాజెక్టుకు కేటాయించిన 9 టియంసి ల నీటిని కూడా ఈ ప్రాజెక్టులకు మళ్లించిన మాట వాస్తవమా? విష్ణుపురి ప్రాజెక్టు క్రింద దాదాపు 75 వేల ఎకరాలను సాగు లోకి తీసుకున్న మాట వాస్తవమా? అదే విధంగా వాళ్లు ఈ 12 ప్రాజెక్టుల మీద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్న విషయం వాస్తవమా? అటువంటి వాటి మీద మీరు ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? సిడబ్ల్యుసి ఇచ్చిన రిపోర్టు ఏమిటి? వాళ్లు కూడా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని చెబుతున్నా ప్రభుత్వపరంగా మీరెందుకు పోరాటం చేయడం లేదు? పి.యం . కూడా ఇంటర్‌ఫియర్ అయ్యారనే మాట చెబుతున్నారు. పి.యం . ఇంటర్‌ఫియర్ అయిన తర్వాత కూడా ఎందుకు ఈ సమస్య ఒక కొలిక్కి రావడం లేదు? వీరప్పమొయిలీగారు ఒక న్యాయ శాఖా మంత్రిగా ఉంటూ – వాళ్లు కడుతున్న దాంట్లో తప్పేమి లేదనే మాట మాట్లాడారు. ఈ ప్రభుత్వ విధానం కూడా అదేనా? లేకపోతే దాని మీద మీరు ఏమైనా ఖండించారా? దాని నివారణకు సంబంధించి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? కృష్ణా నది మీద అక్రమంగా నిర్మించబడుతున్న ప్రాజెక్టులను ఆపడానికి మీరు ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, ఈరోజు కృష్ణా నది మీద నిర్మాణం చేస్తున్న అక్రమ ప్రాజెక్టుల వల్ల నాగార్జున సాగర్ ఆయకట్టు క్రింద కృష్ణా, ఖమ్మం, నల్గొండ, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో 22 లక్షల ఆయకట్టు బీడువారిపోయింది. గత 9 సంవత్సరాల నుంచీ మేము అడుగుతూనే వున్నాం . కృష్ణా, గోదావరి నదులపై కర్ణాట, మహారాష్ట్ర ప్రభుత్వాలు నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టుల మీద చర్చ దయచేసి పెట్టండి, సమాధానం చెప్పండి. మేము ఒక బృందంగా కర్ణాటకకు వెళ్లాం . గుల్బర్గా జిల్లాలో యస్ఆర్‌యస్ ఎనర్జీ

ప్రైవేటు లిమిటెడ్  ఆధ్వర్యంలో  పది మెగావాట్ల  పవర్ ప్రాజెక్టును ముఖ్యమంత్రిగారి కుమార్తె, అల్లుడు డైరెక్టర్లుగా వుండి నిర్మాణం చేస్తుంటే, ఇక ఏవిధంగా ప్రభుత్వం  ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతుంది? నేను మంత్రిగారిని డైరెక్ట్‌గా అడుగుతున్నాను.   ముఖ్యమంత్రిగారి కుమార్తె, అల్లుడే  ఈరోజు అక్రమ ప్రాజెక్టుల మీద తమ పవర్ ప్రాజెక్టులను నిర్మాణం చేస్తుంటే మీరు ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా కాపాడుతారు? మీద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను.  ఇది మా ఆవేదన సార్.  ఈరోజు రాష్ట్రంలో ఏడు జిల్లాలకు కృష్ణా నది నుంచి ఒక్క టియంసి నీళ్లు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. పశువులు తాగడానికి చెరువుల్లో నీళ్లు లేవు, తాగుడానికి మనుష్యులకు నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతుంటే  అది ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా అని అడుగుతున్నాను.   ఐదు సంవత్సరాలుగా సర్‌ప్లస్ వాటర్ మీద నిర్మాణం జరుగుతున్న అక్రమ ప్రాజెక్టుల గురించి అడుగుతూనే వున్నాం .   మంత్రిగారిని ఇప్పుడు సూటిగా అడుగుతున్నాను,  నితేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు మీరు ఏమి వాదనలు వినిపించారు?  ఆ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించే ముందు రాష్ట్రంలో వున్న అన్ని రాజకీయ పక్షాలను మీరు ఎందుకు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు?   ఒక సమావేశాన్ని మీరెందుకు ఏర్పాటు చేయలేదు?  మీరు అడ్వకేట్స్‌ను మార్చవలసిన అవసరం ఏముంది?  రాష్ట్రంలో తీసేసిన అడ్వకేట్ జనరల్‌ను అక్కడ పెట్టి వాదనలు సరిగా వినిపించకపోవడం వల్లే మన కేసు బలహీనంగా వుంది, మంత్రిగారు ఏదైనా సమాధానం చెబుతారా దీని మీద?  మీ స్టాండ్ ఏమిటి? ఇప్పటికైనా కళ్లు తెరుస్తారా?

ఉ. 9.00

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య.  దీనివల్ల మొత్తం తెలంగాణా ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది.   ప్రభుత్వానికి నిజాయితీ, చిత్తశుద్ధి లేదు. ఎందుకంటే మహారాష్ట్ర వారు 12 ప్రాజెక్టు కడితే బాబ్లీప్రాజెక్ట్ మీద మాత్రమే సుప్రీంకోర్టులో కేసు వేశారు.   మిగతా ప్రాజెక్టు మీద కేసు వేయలేదు.  కనీసం ప్రయత్నం చేయడం లేదు.  కాంగ్రెసు పార్టీ క్రమశిక్షణ గల పార్టీ, జాతీయపార్టీ అని మా పార్టీకి తిరుగులేదని అన్నారు.   కేంద్రంలో, మహారాష్ట్రలో, మన దగ్గర కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది. మన రాష్ట్రం నుండి 33 మంది ఎమ్.పి.లను గెలిపిస్తే  సోనియాగాంధీగారు మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి రాజకీయ పరిష్కారం చేయలేరా?   మీకు పార్టీ ప్రయోజనాలు ముఖ్యమా? రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమా?

మిస్టర్ స్పీకర్ః మూడు ప్రశ్నలు  మూడు పార్టీల నుండి వస్తే మూడింటిని క్లబ్ చేయడం జరిగింది.   I think they have gone enough.  In short discussion we will take it up.

శ్రీ టి.హరీష్ రావుః నిజాయితీగా పరిష్కారం కావాలనుకుంటే మీ పలుకుబడి సరిపోదంటే అందరం కలిసి ఢిల్లీకి  రావడానికి మేము సిద్ధంగా ఉన్నాము.   కోర్టుల ద్వారా ఇది అనవసరం .  రాజకీయం అనుకోకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలి.  ఈ సమస్య కోర్టుల ద్వారా పరిష్కారం కాదు.  ఒక కేసు మీద మాత్రమే కోర్టుకు వెళ్లారు.  దానితోనే వీరికెంత నిజాయితీ ఉందో  అర్థమవుతుంది.  రాష్ట్ర ప్రయోజనాలు, తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఇది ప్రశ్న రూపకంగా కాకుండా చర్చలో అయితే ఎక్కువమంది భాగస్వాములు అయ్యే వారు. ఇది ప్రజలకు బాగా తెలిసివచ్చేది. గౌరవసభ్యులు కొన్ని ప్రశ్నలు అడిగారు. మిగతావి అంతా డిస్క్రిప్టివ్‌గానే ఉన్నాయి. రాజేందర్‌గారు చాలా సేపు మాట్లాడారు. నిజాలు చెప్పాలి కాని నేను నిజం చెప్పడం లేదని అన్నారు. ఇది అవాస్తవము. నేను చెప్పేదంతా నిజమే. ప్రజలకు సమాచారం వెళ్లింది.

శ్రీ ఇ.రాజేందర్ః అధ్యక్షా ............

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నేను మంత్రిని. ఈ సభలో గౌరవ శాసనసభ్యులు నిజాలు చెప్పడం లేదు, ©★★ చెబుతున్నారు. నాకు కాని, ఈ ప్రభుత్వానికి కాని ★★ చెప్పవలసిన అవసరం, అగత్యం లేదు. రెండవది అన్నీ లిఖిత పూర్వకంగా, చర్చా వేదకలలో ప్రశ్నలకు సరైన సమాధానాలు చెబుతున్నామని వారికి, ప్రజలకు తెలియచేస్తున్నాను.

బాబ్లీ ప్రాజెక్ట్ 2.7 టిఎమ్‌సి నీరు మాత్రమే కదా, ఇది త్రాగునీటికి అని అన్నానని ఆరోపణ చేశారు. ఇది వాస్తవం కాదు. నేను చట్టసభలో ఒక బాధ్యత గల మంత్రిగా మాట్లాడుతున్నాను. మీరే పేపర్‌లో వేయించారో తెలియదు. కాని ఇప్పటి వరకు త్రాగునీటి ప్రాజెక్టే కదా అని నేను అనలేదు. బాబ్లీ విషయంలో క్రోనలాజికల్ ఈవెంట్స్ చదివి వినిపించమంటే వినిపిస్తాను. 2005 వరకు ఏమి జరిగింది, 2005 తరువాత ఏమి జరిగిందనే విషయాలు చెబుతాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః షార్ట్ డిస్కషన్‌లో చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః షార్ట్ డిస్కషన్‌లో చెప్పమని అంటున్నారు. No, no I will give you the information with regard to steps taken by Andhra Pradesh Government. 2003లో కెడబ్ల్యుటి అన్నారు. కాని 2004లో కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ఏర్పాటు అయింది. దాని ముందు వాదనలు వినిపిస్తున్నాము. మహారాష్ట్ర ఇఛి.గల్ ప్రాజెక్ట్స్ మీద ట్రిబ్యునల్‌లో ఉంది. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ట్రిబ్యునల్ వాదనలు అనుమతిస్తే చెబుతాను. ఇందులో దాచుకోవడానికి ఏమిలేదు.

(అంతరాయం)

గౌరవ శాసనసభ్యులు మల్లేష్‌గారు కర్నాటక ప్రాజెక్ట్ గురించి, గేట్సు గురించి, ఆల్‌పార్టీ మీటింగ్ గురించి అడిగారు. గేట్సు విషయంలో, బాబ్లీ విషయంలో ఇప్పటికే చెప్పిన క్రోనలాజికల్ ఈవెంట్ అప్ టూ 2005, బిఫోర్ 2005 చదివి వినిపించమంటే వినిపిస్తాను. ఎప్పుడు మొదలైందో, ఏమి జరిగిందో అన్నీ వినిపిస్తాను.

(అంతరాయం)

---

© Expunged as ordered by the Chair

బాబ్లీ విషయంలో తే.10.3.1995లో రు.31.37 కోట్లకు మహారాష్ట్ర ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది. మార్చి 1995 బడ్జెట్‌లో నాలుగైదు సంవత్సరాల వరకు బడ్జెట్ పెట్టలేదు. 1995లో శాంక్షన్ చేసింది. 2000-01లో సిడిఓ వద్దకు డిజైన్సు అప్రూవల్ కోసం పంపించారు. రివైజ్డ్ ఎస్టిమేట్సు 2000-01లో రు.92.51 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రివైజ్ చేశారు. డిజైన్సు అన్నీ తే.26.2.2001లో అప్రూవ్ అయ్యాయి. డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తే.6.10.2001నాడు అయ్యాయి. ఫైనల్లీ అప్రూవ్డ్ డిజైన్డ్ లేఅవుట్ 2003లో ఎస్ఎస్ఆర్ రేట్సు మీద టెండర్సు పిలిచారు. డీటెయిల్డ్ టెండర్ నోటీస్ 2002-04లో ఇచ్చారు. తరువాత ఆగస్టు9 2004లో ఈ ఒప్పందాలు కుదిరాయి. 2005 నుండి ...........

(అంతరాయం)

1995 నుండి 2004వరకు ఈ ప్రభుత్వం వచ్చే నాటికి ఒక్క ఆక్షేపణ కాని, అభ్యంతరం కాని రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి కాని గతంలో చేయలేదని తెలియచేస్తున్నాను. 2005లో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రాజెక్ట్‌లో ప్రాజెక్ట్ అంతర్భాగం అనేది అన్యాయమని, అక్రమమని రాజకీయంగా, పరిపాలనాపరంగా, చట్టపరంగా అన్ని స్థాయిలలో ప్రధానమంత్రి వద్ద, ముఖ్యమంత్రుల సమావేశంలో, సిడబ్ల్యుసి సమావేశంలో, వాటర్ రిసోర్సెస్ సమావేశంలో I will handover this అధ్యక్షా I will send the relevant papers to you. మొట్టమొదటిసారిగా సుప్రీంకోర్టులో మధ్యంతర ఉత్తరువును కాకుండా, సుప్రీంకోర్టులో కాంటెంప్ట్ కేసు పెడితే మహారాష్ట్ర ప్రభుత్వానికి లీగల్ నోటీసు ఇచ్చిన సంగతి మీకు తెలియచేస్తున్నాను. ఇది సంతోషించవలసిన విషయం . ఇంత చేసిన ప్రభుత్వం కాని నేను కాని ఏమి చేయలేదంటే ఎలా? ప్రభుత్వం పరిపాలనాపరమైన, రాజ్యాంగపరమైన, చట్టపరమైన అంశాలు ఇన్ని పేజీలలో ఉన్నాయి. ( సభకు చూపించారు.) నేను ఇది పంపిస్తాను. I will circulate it to all ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం . ఆ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము.

ఉ.9.10

వెంకటేశ్వర రావు గారు, ఈ ప్రభుత్వం కళ్లు తెరిచింది అని సర్టిఫికేట్ ఇచ్చారు. చాలా సంతోషం. మేము కళ్లు తెరిచామన్న సంగతని గుర్తించినందుకు వాళ్లు కళ్లుతెరిచినట్లుగా మేము భావిస్తున్నాము. అందుకు నేను అభినందిస్తున్నాను. బాబ్లీ ప్రాజెక్టును గురించి మాత్రమే కోర్టుకు వెళ్లారు, మిగతా 12 ప్రాజెక్టుల గురించి ఎందుకు కోర్టుకు వెళ్లలేదని మాట్లాడారు. 16 ప్రాజెక్టులకు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకున్నారని కూడా అన్నారు. విష్ణుపురి ప్రాజెక్టు విషయానికి సంబంధించి 7.3 టి.యం.సిల రెండవ దశ గురించి కూడా మాట్లాడారు. బాబ్లీ ప్రాజెక్టులో, ప్రాజెక్టు అంతర్భాగం కాబట్టి ఆ ఇష్యూ మీద సుప్రీంకోర్టుకు వెళ్తే న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో సుప్రీంకోర్టుకి వెళ్లాము. అదే విధంగా 11 ప్రాజెక్టుల విషయానికి సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అంశాలు, ఈ నోట్‌లో దశల వారీగా, తేదీల వారీగా, క్రోనోలాజికల్ ఆర్డర్‌లో పొందుపరచడం జరిగింది. ఈ నోట్‌ని గౌరవసభాపతి ద్వారా సభ్యులకు అందిస్తున్నాను. ఈ వివరాలు ఇదివరకూ ఇచ్చాము. ఇప్పుడు కూడా ఇస్తాము. ఎప్పుడైనా సరే వివరాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమే. ప్రభుత్వం పారదర్శకంగా ఉంది. 12 ప్రాజెక్టుల, 16 ప్రాజెక్టుల అంశం ఏదైతే ఉందో దానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జలవనరుల సంఘం సమక్షంలో మనప్రభుత్వానికి గాని, కేంద్ర మంత్రిత్ర శాఖకు గాని పూర్తి సమాచారం అందించ లేదు. దీని మీద పలు దఫాలుగా చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రుల

సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నా సమాచారం అందించ లేదు. సుప్రీం కోర్టులో బాబ్లీ ప్రాజెక్టు పై వాదన జరుగుతున్న సమయంలో, మహారాష్ట్ర న్యాయవాది, ఈ ఒక్క ప్రాజెక్టు పైనే కాదు, ఇంకా 12 ప్రాజెక్టుల మీద అభ్యంతరాలు తెలుపుతున్నది. ఇవి జల వివాదాల అంశంలోకి వస్తుంది కాబట్టి జల వివాదాల ట్రిబునల్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. సుప్రీంకోర్టులో వాదించడానికి వీలు లేదని, బాబ్లీ ప్రాజెక్టును కూడా దాంట్లో కలిపి జలవివాదాల సమస్యగా సృష్టించే ఎత్తుగడగా మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దానిని అడ్డుకోడానికి ఈ రాష్ట్రప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు మీద కోర్టులో కేసు వేయడం జరిగింది. ఈ సమాచారాన్ని పూర్తిగా అందించేంతవరకూ ఒత్తిడి తీసుకొస్తాము. ఈ కేసు తీర్పు వచ్చేవరకూ మిగతా జలవివాదాల జోలికి పోకుండా ఉండే విధంగా, జల వివాదాల ట్రిబునల్ దృష్టికి వస్తే, మరో అయిదు, పది సంవత్సరాలు అవుతుందని వ్యూహాత్మకంగా చేసే కార్యక్రమం కాని, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా, రాష్ట్ర ప్రయాజనాలకు భంగం కలిగించే విధంగా ఈ రాష్ట్రప్రభుత్వం పని చేయడం లేదని మీ ద్వారా గౌరవసభ్యులకు, ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక మాట అన్నారు. సి.డబ్ల్యు.సి అక్రమం అంది కదా అన్నారు. ప్రధానమంత్రి జోక్యం చేసుకోలేరా, కేంద్రంలో, రాష్ట్రంలో, మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలో ఉంది అని అన్నారు. ఈ విషయాలు రాజకీయంగా ఉపయోగపడతాయేమో కాని, సమస్య పరిష్కారానికి ఈ సంఘటన, ఈ ఉదంతం, ఈ ఉదాహరణ ఉపయోగపడదని మనవి చేస్తున్నాను. వారి ప్రభుత్వాల కాలంలో అలా జరిగిందేమో అని ఆత్మ విమర్శ చేసుకోవాలని చెబుతున్నాను. ఊకదంపుడు మాటలతో, ప్రజలను రెచ్చగొట్టడానికి, ఈ వేదికను ఉపయోగించకూడదని నేను మనవిచేస్తున్నాను. వీరప్ప మొయిలీ స్టేట్‌మెంట్ గురించి మాట్లాడారు. వీరప్ప మొయిలీ గారు ఏమి మాట్లాడారో దాని గురించి నేను పది మంది పాత్రికేయులతో మాట్లాడితే వారు పదిరకాలుగా చెప్పారు. ఇదే ప్రాంగణంలో మీడియాతో మరుసటి రోజునే దాని గురించి వివరంగా చెప్పాను. వీరప్ప మొయిలీ గారు మాట్లాడింది .. it cannot be authenticated, unless I ask him. As a matter of fact, 10 different people have given 10 different versions. దానిని పట్టుకొని ఈ చట్టసభలో వారు రాజకీయం చేస్తున్నారు. ఇది మంచిది కాదు. వీరప్ప మొయిలీ గారే కాదు, ఎవరు ఏమి చెప్పినా, ఈ రాష్ట్రప్రయోజనాలు, ఈ రాష్ట్రానికి ముఖ్యం తప్ప, వ్యక్తులు ముఖ్యం కాదని స్పష్టంగా చెబుతున్నాను.

వారు అడిగిందీ, అడగని దాని గురించి కూడా చెబుతాను. చాలా సంతోషం. కర్నాటక ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టులను కడుతుందని దేవినేని ఉమామహేశ్వర రావు గారు మాట్లాడారు. అక్రమ ప్రాజెక్టుల విషయాన్ని ప్రశ్నల రూపకంగా అడిగితే బాగుండేది. ప్రశ్నలు అడగకుండా, ముఖ్యమంత్రి గారి కూతురు ప్రాజెక్టు ఉంది అనే ఆరోపణ చేయడానికి ఈ వేదికను తీసుకోవడాన్ని నిజంగా ఖండించాలి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ డి. ఉమామహేశ్వరరావు చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. మినిస్టర్ గారిని పూర్తి చెయ్యనివ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు హరీష్‌రావు గారు ఈ 12 ప్రాజెక్టులు వర్సెస్ బాబ్లీ ప్రాజెక్టు గురించి అడిగారు. నిజాయితీ, చిత్తశుద్ధి లేదని మాట్లాడారు. అది వాస్తవం కాదు. ఈ ప్రభుత్వం నిజాయితీతో, చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి ప్రయత్నం చేస్తుందని చెబుతున్నాను. మిగతా

వివరాలకు సంబంధించి ప్రశ్నలు అడగండి. నేను సమాధానం చెబుతాను. అదే విధంగా అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లమని కోరారు. అపాయింట్‌మెంట్ గురించి మేము పెట్టాము. మొన్నటి దాకా పార్లమెంట్ సమావేశాలు జరిగాయి. ఇప్పుడు మన అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. సోమవారం నుండి శుక్రవారం వరకు అపాయింట్‌మెంట్ ఇచ్చే పరిస్థితి లేదు. కేవలం శనివారం మాత్రమే అపాయింట్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

చెప్పనివ్వండయ్యా! మీరు నన్ను అడిగారు. నేను సమాధానం చెప్పాలి కదా.

MR. SPEAKER: Don't respond to them.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మేము అపాయింట్‌మెంట్ తీసుకుంటాము. ఇందులో మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. మీరు అక్కడ ఏమి చెప్పినా ఫరవా లేదు. ఏ రకంగా చెప్పి ఈ ప్రభుత్వాన్ని ప్రోత్సహిస్తారో మీరు ఆలోచించుకొని రండి. నేను అపాయింట్‌మెంట్ ఇప్పిస్తాను. దీంట్లో ప్రభుత్వానికి ఏ విధమైన ఇబ్బంది, అడ్డంకులు లేవని చెబుతున్నాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ డి. ఉమామహేశ్వర రావు తమ స్థానం నుండి వచ్చి శ్రీ ఇ. దయాకర్ రావు పక్కకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: Uma Maheshwar Rao garu, go to your seat. దయాకర్ రావు, గారు మాట్లాడండి. ఒక పార్టీలో ఇంతమంది మాట్లాడడం కష్టం. It is the party's view. We cannot take 10 people in one party. We have to take the party's view. That is how questions are asked.

శ్రీ ఇ. దయాకర్‌రావు : అధ్యక్షా, మంత్రి గారు ఆవేశంతో మాట్లాడడం జరిగింది. వారు వాస్తవాలను మరుగున పెట్టారు. ఇది ఆరు జిల్లాల ఆవేదన. ఆ ఆవేదనను ఇతర పార్టీల మీద, గత ప్రభుత్వం మీద నెట్టివేసే ప్రయత్నం చేశారు తప్ప సరైన జవాబు చెప్పలేదు. విష్ణుపురి, అయిదు ప్రాజెక్టులు మొత్తం ఆరింటికి కలిపి ఎన్ని టి.ఎం.సిల నీటిని వారు వాడుకుంటున్నారో మీరు క్లియర్‌గా సమాచారం తెప్పించారా? మహారాష్ట్ర ప్రభుత్వం అరవై టి.ఎం.సిల నీటిని వాడుకోవాలి. ఇప్పుడు ఎన్ని టి.ఎం.సిల నీటిని వాడుకుంటున్నారు? విష్ణుపురితో సహా అయిదు ప్రాజెక్టులను గతంలో నిర్మించారు. ఒకొక్క ప్రాజెక్టు నుండి రెండు టి.ఎం.సిలు, లేక రెండున్నర టి.ఎం.సిల నీటిని వాడుకోడానికి పర్మిషన్ ఉంది. ఇప్పుడు ఒకొక్క ప్రాజెక్టు నుండి ఎన్ని టి.ఎం.సి ల నీటిని వాడుకుంటున్నారనే సమాచారం మంత్రి గారి వద్ద ఉందా? ఈ సబ్జెక్ట్ గురించి నాకు తెలుసు. ఆ ప్రాజెక్టుల వద్దకు నేను చాలాసార్లు వెళ్లాను. బాబ్లీ ప్రాజెక్టుతో బాటు 12 ప్రాజెక్టులు కట్టారు. ఆ పన్నెండు ప్రాజెక్టులు ఏ పొజిషన్‌లో ఉన్నాయి? ఒకొక్క ప్రాజెక్టుకు ఎన్ని టి.ఎం.సిల నీటి నిల్వకు పర్మిషన్ ఇచ్చారు? ఒకొక్క ప్రాజెక్టు నుండి ఎన్ని టి.ఎం.సిల నీటిని వాడుకోడానికి పర్మిషన్ ఇచ్చారు? అక్కడ రైతులు కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆ సొసైటీల ద్వారా ఎంత లిఫ్ట్ పెట్టుకొని 12 ప్రాజెక్టుల నుండి నీళ్లు వాడుకోడానికి అవకాశం ఉంది? దీనికి సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వాలి. అది రాష్ట్రప్రభుత్వం అలసత్వం.

దాని మీద ఆవేదనతో గట్టిగా మాట్లాడితే కప్పిపుచ్చుకుంటుందని మంత్రి గారు అనుకుంటున్నారు. మార్చి 95 లోపల ముప్పై ఒక్క కోట్ల రూపాయలతో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారని అన్నారు.
ఉ.9.20

2003వ సంవత్సరంలో నోటిఫికేషన్ ఇచ్చారనేది వాస్తవం. అవన్నీ రహస్యంగా ఇచ్చారు. పత్రికలలో ఆ నోటిఫికేషన్ ఇవ్వలేదు. లోపల లోపల రహస్యంగా టెండర్లు పెట్టారు. ఆ రాష్ట్ర ప్రజలకు కూడా ఆ విషయం తెలియదు. మన రాష్ట్రానికి, మన రాష్ట్ర ప్రజలకు ఎట్లా తెలుస్తుంది? తెలుగుదేశం ప్రభుత్వం కాలంలోనే నోటిఫికేషన్ ఇచ్చారనే విషయాన్ని వారు చెప్పడం జరిగింది. మహారాష్ట్రలో రహస్యంగా ఇచ్చిన నోటిఫికేషన్ గురించి ఎవరికి తెలుస్తుంది? మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సోమ కన్‌స్ట్రక్షన్ కంపెనీతో అగ్రిమెంటు చేసుకున్నది వాస్తవమా, కాదా? భూమిపూజ 2005వ సంవత్సరం జనవరి ఒకటవ తేదీన చేశారు. భూమి పూజ చేసినపుడు మాకు తెలిసింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిగారు ముందుగా దానిని గుర్తించి ప్రాజెక్టు స్థలానికి వెళ్లడం జరిగింది. 2005వ సంవత్సరం జనవరి ఆరవ తారీకున ప్రాజెక్టు పనులు మొదలుపెట్టారు.

మిస్టర్ స్పీకర్ : దయాకరరావుగారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఇ. దయాకరరావు : అధ్యక్షా, నేను వాస్తవాలు చెబుతున్నాను. అవాస్తవాలు మాట్లాడి కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయకండి. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత........

మిస్టర్ స్పీకర్ : దయాకరరావుగారూ, ప్రభుత్వాలలోకి వెళ్లకుండా ఉంటే మంచిది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి తీసుకోవలసిన చర్యల గురించి చెప్పండి.

శ్రీ ఇ. దయాకరరావు : అధ్యక్షా, నేను ఆ విషయాల జోలిక వెళ్లదలచుకోలేదు. మంత్రిగారు ఎదురుదాడిచేసి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీనివాసరెడ్డిగారు వెళ్లి అక్కడ పనులు జరుగుతున్న విషయాన్ని చూసి ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చారు. అప్పటివరకు ఈ ప్రభుత్వానికి తెలియదు. మేం తీసుకొచ్చిన ఫోటోలను మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి అందచేసిన తరువాత అప్పుడు మీరు నోరు తెరిచారు. రెండోది, నేను గత అయిదు సంవత్సరాలనుంచి మొత్తుకుంటుంటే మీరు ఏమి చేశారండీ? బాబ్లీ ప్రాజెక్టు కాక గత రెండు, మూడు సంవత్సరాలనుంచి పన్నెండు ప్రాజెక్టులను మహారాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. వాటిలో కొన్ని ప్రాజెక్టులకు గేట్లు కూడా అమర్చారు. ఇప్పుడు మరలా రెండు ప్రాజెక్టుల పనులు కూడా మొదలుపెట్టారు. నాలుగు ప్రాజెక్టులకు గేట్లు అమర్చి ప్రారంభోత్సవాలు కూడా చేశారు. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణ విషయం సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది. తతిమా ప్రాజెక్టులపై వివాదాలు ఏ కోర్టులోనూ పెండింగ్‌లో లేవు. బాబ్లీ కేసు విషయంలో విచారణ సమయంలో మేం సుప్రీంకోర్టుకు వెళ్లినపుడు పార్లమెంటు సభ్యులు మధుయాష్కి, వినోద్‌కుమార్‌లు కూడా ఉన్నారు. సుప్రీంకోర్టు జడ్జిగారు మేం ఏమి చేస్తాం, ప్రధానమంత్రిగారు జోక్యంచేసుకొని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను సమావేశపరిచి మాట్లాడి నిర్ణయించాలి. మా దగ్గరకు వస్తే తెగుతుందా అని జడ్జిగారు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రధానమంత్రిగారు జోక్యం చేసుకోవాలని మా పార్టీనుంచి ఇప్పటికి 28 సార్లు వినతిపత్రాలు ఇచ్చాం. వివిధ స్థాయిల్లో మేం పోరాటాలు చేస్తున్న విషయం మీకు తెలుసు. నేను పార్లమెంటు సభ్యునిగా పార్లమెంటు భవనం ముందు ధర్నా చేస్తుంటే

రోజా ప్రధానమంత్రిగారు నన్ను చూసుకుంటూ వెళ్లారు, శ్రీమతి సోనియా గాంధీ గారూ చూసుకుంటూ వెళ్లారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు చూసుకుంటూ వెళ్లారు. నేను కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులందరి చుట్టూ తిరిగాం. ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకొచ్చాం . మీరు ఒక్క సమాచారమైనా తీసుకొచ్చారా?

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ ఇ. దయాకరరావు : నాలుగు సంవత్సరాల కిందట కేంద్ర జల వనరుల శాఖ మంత్రిగారు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా పెట్లవద్దని ఆదేశించడం జరిగింది. ఒక్క ఇటుకే కాదు, ఎన్నో ఇటుకలు పెట్టారు. ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తి చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించినందుకు 356వ అధికరణను ఉపయోగించి ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేసే హక్కు కూడా ఉంది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి. మరలా లఘు చర్చ ఉంది.

శ్రీ ఇ. దయాకరరావు : నేను మంత్రిగారికి చేతులెత్తి మొక్కుతున్నాను. శ్రీరాంసాగర్ ఎడమ వరద కాల్వద్వారా జనగాం ప్రాంతానికి కూడా నీరు పారే అవకాశముంది. కావున అవాస్తవాలు చెప్పవద్దని నేను మంత్రిగారిని కోరుతున్నాను. మీరు అయిదు సంవత్సరాలు అశ్రద్ధ చేసిన విషయం గురించి నేను మాట్లాడదలచుకోలేదు. ప్రతిపక్ష పార్టీగా జరుగుతున్న అన్యాయం గురించి వివిధ స్థాయిల్లో మేం మీ దృష్టికి తీసుకొచ్చాం. ఫోటోలు, వీడియోలు కూడా తీసుకొచ్చి అందజేశాం . కానీ ఆ ఆధారాలను మీరు సుప్రీం కోర్టులో కూడా సబ్మిట్ చేయలేదు. నేను సుప్రీంకోర్టును ఆశ్రయించకపోతే ధిక్కరణ కింద ఆ రాష్ట్రానికి సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చే అవకాశం కూడా లేదు. మీకు వాస్తవాలు తెలుసు. సుప్రీంకోర్టుకు హాజరైనపుడు మధు యాష్కీ కూడా ఉన్నారు. పత్రికా విలేకరులు కూడా ఉన్నారు. నేను బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న ఫోటోలను జడ్జిగారికి సమర్పించాను. వాటిని చూసి పద్నాలుగు గేట్లు పెట్టారన్న విషయాన్ని తెలుసుకుని మహారాష్ట్ర ప్రభుత్వానికి వార్నింగ్ సుప్రీంకోర్టు ఇచ్చింది. మీరు దయచేసి మా మీద ఎదురు దాడి చేసే ప్రయత్నం చేయకండి. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణలోని ఆరు జిల్లాలు ఎడారిగా మారిపోతున్నాయి. మీ అందరికీ చేతులెత్తి మొక్కుతున్నాను. దయచేసి శాసనసభలో తీర్మానం ఆమోదించాలని మరోసారి కోరుతున్నాను. ఈ విషయాన్ని మనమందరం పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షిద్దాం. గతంలో స్పీకర్గా ఉన్న సురేష్రెడ్డిగారు బాబ్లీ ప్రాజెక్టు విషయమై నన్ను సభనుంచి సస్పెండ్ చేశారు. అందుకు వారు చిత్తు చిత్తుగా ఓడిపోయారు. ఈ విషయాన్ని సీరియస్గా పరిగణించి జాగ్రత్తగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందాం . రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోతే పుట్టగతులుండవు. తెలంగాణ ఎడారి కాబోతున్నది. మేం ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : దయాకరరావుగారూ, కంక్లూడ్ చేయండి. షార్ట్ డిస్కషన్లో డిస్కస్ చేద్దురు.

శ్రీ ఇ. దయాకరరావు : అన్ని పార్టీలవారం మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడకు వస్తాం. మీరు ఏమి చేయమంటే అది చేస్తాం. మీ అందరినీ ఢిల్లీకి తీసుకవెళతామని ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో చెప్పారు కానీ ఇంతవరకు తీసుకవెళ్లలేదు. బాబ్లీపై ఆందోళన చేస్తుంటే నన్ను, మా పార్టీ శాసనసభ్యులను మహరాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసి నాగ్‌పూర్ జైలులో నిర్బంధించి చీకటి గదిలో పెట్టారు, భోజనం కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేశారు. అయినా మేం పోరాటాలు చేశాం. ముఖ్యమంత్రిగారికి, రోశయ్యగారికి, మిగిలిన మంత్రులందరికీ, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయాన్ని మీరందరూ సీరియస్‌గా తీసుకోండి. ఆరు జిల్లాలు ఎడారి కాబోతున్నాయి. ఇపుడు మనం రక్షించుకోకపోతే ఎప్పుడు కూడా రక్షించుకోలేం. దయచేసి మాపై ఎదురుదాడి చేయకుండా చిత్తశుద్ధితో పని చేయమని మీ అందరికీ చేతులెత్తి మొక్కుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఈ విషయంలో ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం కాదు. రాష్ట్రంలో ప్రత్యేకంగా తెలంగాణ జిల్లాల్లో ఏకైక అతి పెద్ద గ్రావిటీ ప్రాజెక్టు. ఆరు జిల్లాలలోని పద్దెనిమిది లక్షల ఎకరాలకు సాగునీరందించే అతి పెద్ద ప్రాజెక్టు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ లిఫ్ట్ ప్రాజెక్టు కాదు, గ్రావిటీ ప్రాజెక్టు. ఈ విషయంలో బాధ్యతగల ప్రభుత్వం తన బాధ్యతలనుంచి తప్పించుకొనే ప్రయత్నం చేస్తే ఇపుడు జరిగిన నష్టంకన్నా ఇంకా ఎక్కువ నష్టం జరుగుతుంది. అప్పుడు ఏం చేశారని మమ్మల్ని అంటున్నారు. మీ ప్రభుత్వం 2004వ సంవత్సరం మే నెలలో అధికారంలోకి వచ్చింది. బాబ్లీ ప్రాజెక్టు భూమి పూజ 9.4.2004లో జరిగింది. పనులు 2005వ సంవత్సరం జనవరి 6వ తేదీనుంచి జరుగుతున్నాయి. మే నాల్గవ తేదీన ఆ విషయం మా దృష్టికి వచ్చినది. అక్కడ ప్రాజెక్టు పనులు ప్రారంభించారని తెలిసిన తరువాత పత్రికలవారిని తీసుకవెళితే అక్కడ పనులు ప్రారంభ దశలో ఉన్న విషయం గమనించాం. వెంటనే మేము ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి మా పార్టీ నాయకులు ఎన్.చంద్రబాబు నాయుడుగారి ఉత్తరంతో వెళ్లి ముఖ్యమంత్రిగారిని కలిసి మే 12వ తేదీన ఇచ్చాం. మేం లేఖ అందించి ఇప్పటికి అయిదు సంవత్సరాలు దాటిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించవలసిన పద్ధతిలో స్పందించలేదు. దాని మూలంగా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయింది. బాబ్లీ ప్రాజెక్టుకు ఎగువన మరో పదకొండు ప్రాజెక్టుల పనులు పూర్తి అవుతున్నాయి. మరో రెండు ప్రాజెక్టులను మహరాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది. ఆ ప్రాజెక్టులన్ని పూర్తి అయితే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎండిపోతుంది. వర్షాకాలంలో రోజుకు రెండు వేలు, మూడు వేల క్యూసెక్కులు ప్రవహించే గోదావరి నదిలో ప్రస్తుతం కేవలం 170 క్యూసెక్యులు మాత్రమే ప్రవహిస్తున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రస్తుత నిల్వ కేవలం మూడు టీఎంసీలు మాత్రమే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో భూగర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో తాగునీరు, పంటలకు సాగునీరు లేని పరిస్థితి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాలి. సుప్రీంకోర్టులో కేసు ప్రస్తుత వాదనల దశలో ఉంది. కేంద్రంలో కూడా మీ పార్టీ ప్రభుత్వమే ఉంది. ప్రధానమంత్రిగారిని, సోనియాగాంధీగారిని కూడా ఇన్‌వాల్వ్ చేసి బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఆపాలని కోరుతున్నాను. బాబ్లీ ప్రాజెక్టుతోబాటు మిగిలిన పదకొండు ప్రాజెక్టులలో కూడా గేట్లు పెడుతున్నారు. ఫ్యాబ్రికేషన్ వర్క్ జరుగుతున్నది. దయచేసి ఇప్పటికైనా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని పకడ్బందీగా స్పందించకపోతే తీరని అన్యాయం జరుగుతుంది.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. ఇది మా బతుకు సమస్యని చెబుతున్నాను. కామెంట్ చేయాల్సిన అవసరంలేదు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఎగువన గైక్వాడ్ ప్రాజెక్టు

కూడా ఉంది. ఆ రెండింటి మధ్యలో మహరాష్ట్ర అరవై టీఎంసీల నీరు వాడుకోవడానికి మాత్రమే బచావత్ ట్రిబ్యునల్ అంగీకరించిన మాట వాస్తవమా, కాదా? అరవై టీఎంసీల నీటిని కేవలం అయిదు ప్రాజెక్టులద్వారా వాడుకుంటున్న విషయం వాస్తవమా, కాదా? మంత్రిగారు ఒక గొప్ప మాట చెప్పారు. బాబ్లీ ప్రాజెక్ట్ వల్ల కేవలం 2.7 టీఎంసీలు వాడుకుంటున్నారని చెప్పడం అవాస్తవమన్నారు. వారి అంతరాత్మకు కూడా ఒక భావన ఉంది. ఎస్సారెస్పీ ప్రాజెక్టు గర్భంలో బాబ్లీ ప్రాజెక్టు కట్టబడింది. ప్రపంచలో ఏ దేశం కూడా ఇటువంటి దుర్మార్గానికి ఒడిగట్టదు. కానీ మహరాష్ట్ర ప్రభుత్వం ఒడిగట్టింది. 15.7 అడుగుల నీరు నిల్వ ఉండే ప్రాంతంలో వారు ఆనకట్ట కట్టారు. రివర్సిబుల్ గేట్లు పెట్టారు. ఒకవేళ వారు లిఫ్ట్ పెట్టి నీరు ఎత్తిపోస్తే ఆ ప్రాజెక్ట్‌లో నీరు అడుగంటితే ఎస్సారెస్పీలో నిల్వ ఉన్న నీరు అక్కడికి రివర్స్ పోతాయి. బాబ్లీతో సహా పన్నెండు ప్రాజెక్టులు కాక మరో రెండు ప్రాజెక్టులను మహరాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నది. వాటి మూలంగా ఒక్కొక్క ప్రాజెక్టు కింద యాభై కిలోమీటర్ల దూరం నీరు నిలిచే ఆస్కారం ఉంది. అది వాస్తవమా, కాదా? ఆ ప్రాజెక్టులు మీద లిఫ్ట్‌లే కాకుండా రైతులు ప్రైవేట్‌గా లిఫ్ట్‌లు పెట్టుకొనడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క ఎకరానికి యాభై వేల రూపాయలు ఇస్తున్న విషయం వాస్తవం కాదా? గౌరవ మంత్రిగారు నోరు పెంచుకోవడం కాదు. మీకందరికీ తెలుసు. 46 సంవత్సరాల చరిత్రగల ఎస్సారెస్పీ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే దుఃఖం వస్తుంది. ఉన్నత విద్యాశాఖమంత్రగారిని కూడా అడుగుతున్నాను.
ఉ..9.30

మంథనికి ఇప్పటి వరకు ఎస్ఆర్ఎస్పీ కింద ఆయకట్టుకు నీళ్లు వస్తున్నాయా అని అడుగుతున్నాను. సెకండ్ ఫేజు కాదు, మొదటి ఫేజు క్రింద ఈ మంత్రి గారు గతంలో మాకు రిపోర్టు ఇచ్చిన ప్రకారంగా 9 లక్షల 64 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని చెప్పారు. చెప్పారు. సెకండ్ ఫేజు కింద జలయజ్ఞం తరువాత 4 లక్షల 40 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని చెప్పారు. ఇవాళ నేను ఒక్కటే అడుగుతున్నాను, ఖమ్మం జిల్లాకు ఏ ఒక్క రోజైనా నీటి చుక్క పోయిందా? నల్గొండ జిల్లాకు ఏ ఒక్క రోజైనా నీటి చుక్క పోయిందా? నేను స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను, 284 కిలోమీటర్ల నుంచి 340 కిలోమీటర్ల వరకు ఏ ఒక్క రోజైనా..... గౌరవ ముఖ్యమంత్రి గారు వెళ్లి తుంగతుర్తి నియోజక వర్గంలో నీళ్లు వదిలి పెట్టి వచ్చారు. నేను అడుగుతున్నాను, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్ కాలువ సామర్థ్యం ఎంత?

మిస్టర్ స్పీకర్ : కంప్లీట్ చేయండి. ఈ అంశం మీద ఇంకా షార్ట్ డిస్కషన్ ఉంది. Reserve something for short discussion.

శ్రీ ఈటెల రాజేందర్ : చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు ఉంది. నేను ఒక్కటే అడుగుతున్నాను, తెలంగాణా మొత్తం ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రాజెక్టు కాబట్టి ఎడారిగా మారిపోయి పల్లేర్లు మొలుస్తున్నాయి కాబట్టి మొత్తం బోర్లు వేసి, వేసి బోర్లపడ్డాం కాబట్టి.....మంత్రి గారిని ఈ ఆరు ప్రశ్నలకు స్ట్రెయిట్‌గా సమాధానం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైక్ లేకుండా) : ఎస్ఆర్ఎస్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎవరిదనే నా ప్రశ్నకు మంత్రి గారు సమాధానం చెప్పలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ దయాకరరావు గారు, శాసన సభ్యులు విష్ణుపురి గురించి డిటెయిల్స్ అడిగారు. విష్ణుపురిలో 7.3 టిఎంసీల నీటిని రెండవ దశకు వాడుకునే విధంగా మహారాష్ట్ర గతంలో ప్రతిపాదిస్తే వాటికి భిన్నంగా అది వాడుకోవట్లేదనే సాకుతో కొత్తగా ప్రాజెక్టులు దాని మీద 7.3 టిఎంసీకి ఈ 14 + 2 =16 ప్రాజెక్టుల్లో భాగంగా ఇది తీసుకొని వచ్చారు. ప్రత్యేకంగా దీని గురించి ఇది వరకే చెప్పాం. కావాలంటే రాత పూర్వకంగా డీటెయిల్స్ అన్నీ పంపిస్తాం. మాకు అభ్యంతరం ఏమీ లేదు.

(ఆ సందర్భంలో శ్రీ ఇ.దయాకరరావు లేచి మాట్లాడటానికి అవకాశమివ్వాలని కోరారు)

ఒక్క నిమిషం.

MR. SPEAKER : Please sit down. Please take your seat. Let him finish.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : విష్ణుపురి గురించి ప్రభుత్వానికి తెలుసా అంటే తెలుసు అని చెబుతున్నాను. డీటెయిల్స్ ఇస్తాను. విష్ణుపురి తెలియకుండా ఇంత రాద్ధాంతం మేము చెయ్యము. తరువాత మీ ప్రశ్న ఇంకొకటేమంటే సుప్రీంకోర్టులో ఫెయిల్ అయినారు, ఇది ఒక ప్రశ్న, ఇది ఒక అబ్‌జర్వేషన్. సుప్రీంకోర్టులో ఫెయిల్ అయ్యేది ఉంటే ఈ దేశ చరిత్రలో ఒక ప్రాజెక్టులో మధ్యంతర ఉత్తర్వులు ఎక్కడైనా వచ్చాయా చెప్పండి. సుప్రీంకోర్టులో ఫెయిల్ అయితే contempt కేసు స్వీకరించి, నోటీసులు జారీ చేసే స్థాయికి సుప్రీం కోర్టు వస్తుందా? అందుకోసం ఎందుకండీ అనవసరంగా? సుప్రీంకోర్టులో ఫెయిల్ అయినారు, లాయర్లు సరిగ్గా లేరు. మేమే ఫొటో చూపించాం, మరి నలుగురు కోర్టులో కేసు వేసారు కదా?

(ఆ సందర్భంలో వాస్తవం కాదా అని టిడిపి సభ్యులు అన్నారు)

చూడండి. కోర్టులో చెప్పే విషయాలు గానీ ట్రిబ్యునల్ ముందుండే విషయాలు గానీ అనేక రకాలుగా విని వచ్చి బయట మాట్లాడితే నన్ను ఏమి చేయమంటారు? ఈ ప్రభుత్వం, ఈ న్యాయవాదులతోటి సక్రమంగా సరియైన వాదనను వినిపిస్తే తప్ప సుప్రీంకోర్టు లాంటి ఉన్నత న్యాయస్థానం ఎవరో ఒకరు అన్నారని, ఎవరో ఒకరు చూపించారని దాన్ని పట్టుకొని తీర్పులిస్తాయని ఇక్కడ చెబితే నన్నేం చేయమంటారు. మరో ప్రశ్న ఇది ఎట్లా ఉందంటే, ఆ రాష్ట్రంలో 1995 నుంచి 2004 వరకు అంతా సీక్రెట్ అట. ఆ సీక్రెట్ తెలియలేదట. అంటే ప్రస్తావన వచ్చింది. ప్రజలకు చెప్పాలి. అది సీక్రెటే అయితే ఇప్పుడు ఉండే విషయాలన్నీ కూడా సీక్రెట్‌గానే ఉంటాయని ఎందుకనుకోకూడదు? అప్పుడు తర్కం లేదు, న్యాయం లేదు, చట్టం లేదు. మరి ఈరకంగా మాట్లాడితే సమాధానాలు ఎట్లా చెప్పమంటారు? ఎదురుదాడి అంటారు, దాడి చేస్తున్నారు కాబట్టి సమాధానం చెబుతున్నాను గానీ నేను ఎదురుదాడి చేసే ప్రసక్తి లేదు.

గౌరవ శాసన సభ్యులు శ్రీనివాసరెడ్డి గారు ఈ 9వ ఆగష్టు, 2004, 6వ జనవరి..... భూమిపూజ ఈ కార్యక్రమాలు అయ్యాయని వారు చెబుతున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని 2005 మే నుంచి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని..... ఇవన్నీ ఉన్నాయి (కొన్ని పత్రాలు చూపిస్తూ) అధ్యక్షా, కనీసం యాభై ఉంటాయి.

(అంతరాయం)

అవునయ్యా, మీరు ముందర పోయారు మీకే క్రెడిట్ ఇస్తాం (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వాళ్లకే క్రెడిట్ ఇస్తాం, పాపం చాలా కష్టపడిపోయారు. అంతకు ముందు 9 సంవత్సరాలలో ఒక్క ఆక్షేపణ కూడా ప్రభుత్వపరంగా

పెట్టని పెద్ద మనుషులు ప్రతిపక్షంలోకి వచ్చాక ఒకసారి వెళ్లారట, చూసారట మేము ఏమీ కాదనం. ఆ క్రెడిట్ మీరే తీసుకోండి. ఆ క్రెడిట్ వాళ్లనే తీసుకోమనండి, నాకేమీ అభ్యంతరం లేదు. ఇది వాస్తవంగా గోదావరిలో ఒకటేమో ప్రభావం తగ్గిపోవటం, రెండవదేమో బాబ్లీ వల్ల రివర్స్‌లో ఉండటం ఇవన్నీ వాస్తవాలని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకు వెళ్లాం. ఇది ప్రాజెక్టులో, ప్రాజెక్టులో అంతర్భాగమే కాకుండా దీని వల్ల ఈ తెలంగాణా జిల్లాలన్నీ ఈ ఆయకట్టుకు ఏ మేరకు నష్టం కలుగుతుందనేది మంచి గణాంకాలతోటి ఇటు సెంట్రల్ వాటర్ కమీషన్‌లోనే కాకుండా, నిపుణుల కమిటీలోనే కాకుండా రాష్ట్రాల మంత్రుల, రాష్ట్రాల నిపుణుల సమావేశాల్లోనే కాకుండా కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖతోనే కాకుండా సుప్రీంకోర్టులో కూడా ఈ వాదన వినిపించామనే విషయాన్ని వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

రాజేందర్ గారు 60 టిఎంసీల బచావత్ ట్రిబ్యునల్‌లో ఉన్న మాట వాస్తవమేనా అంటే వాస్తవమే ఇది ఉన్నది. దీన్ని వాళ్లు వాడుకొంటున్నామని తక్కువగా చూపెడుతున్నారు. దీన్ని తక్కువగా చూపెడుతూ క్రొత్తగా ప్రాజెక్టులు కట్టే విషయంలో ఈ 60 టిఎంసీల్లో భాగంగానే మేము కట్టుకుంటున్నామనే సాకుతోటి ముందుకు వెళుతున్న నేపథ్యంలో, వివరాలు ఇవ్వలేని సందర్భంలో Water Disputes Act, 1956 కింద కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సెక్షన్ ఏదైతో ఉందో కేంద్రప్రభుత్వమే స్వయంగా ఎవర్నీ సంప్రదించాల్సిన అవసరం లేకుండా పూర్తి సమాచారం తీసుకొని జల వివాదాల సృష్టి జరుగకుండా, జలవివాదాల సృష్టిని ప్రక్కకు పెట్టేసి వాస్తవానికి ఒప్పందాలకు విరుద్ధంగా కడుతున్నారనే అంశాన్ని ధృవీకరించి తప్పును, తప్పుగా చూపెట్టే ప్రయత్నం చేయడంలో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా రెండు సార్లు అభ్యర్థించాం. ప్రధాన మంత్రి గారి దృష్టికి తీసుకొని వచ్చాం. అఖిల పక్ష సమావేశాలు కేంద్ర మంత్రుల దగ్గర, ప్రధానమంత్రి గారి దగ్గర రెండు సార్లు గతంలో జరిగాయి. ఇప్పుడు కూడా అఖిల పక్షాన్ని తీసుకొని వెడతాం. అపాయింట్‌మెంట్ రాగానే తప్పనిసరిగా ఈ విషయం మీద మీ అందరి సహకారం తీసుకొని వెళతాం.

MR. SPEAKER : We will go to next question. I think we had enough discussion.

(ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి నిలబడ్డారు – శ్రీ ఇ.దయాకర రావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

దాదాపు 45, 50 నిమిషాలు డిస్కస్ చేశాం. We had enough. ఇప్పుడు షార్ట్ డిస్కషన్ ఉంది. మరలా మీరు డిస్కస్ చేసుకోండి కావాలంటే. We will go to the next question. Please take your seats. All of you take your seats then I will consider.

శ్రీ ఇ.దయాకరరావు : నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు.

MR.SPEAKER : Please take your seat. If you don't take your seat I will not consider at all. Please take your seat. దాదాపు 50 నిమిషాలు ఒక్క ప్రశ్నకు......

(శ్రీ ఇ.దయాకరరావుచే అంతరాయం)

ఒక్క నిమిషం. నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. Listen to me then you can talk. That is my request. దాదాపు 45, 50 నిమిషాల సమయం స్పెండ్ చేశాం. షార్ట్ డిస్కషన్‌కు లిస్టై ఉంది. వాస్తవానికి డ్రౌట్ మీద చర్చ బదులు అది ఉండాల్సింది. మీరు డ్రౌట్ మీద చర్చకు ప్రయారిటీ కావాలని అడిగారు కాబట్టి దాన్ని ముందుగా తీసుకొన్నాం. దాని తరువాత ఇదే సబ్జెక్ట్ ఉంది. We will go in detail into that. We had enough of this.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఇది ఒక ప్రధానమైన ప్రశ్నే. కాబట్టి తమరు కూడా చాలా సమయం ఇచ్చారు. అనేక మందికి ఆదుర్దా ఉన్నది. దీంట్లో రాజకీయ పార్టీల మధ్య ...మన రాష్ట్రంలో మనకు ఎన్నికల ముందు ఉండే విభేదాలు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునే సందర్భంలో ఉండకూడదు. అది మా విశ్వాసం. మీ అందరికి కూడా అప్పీల్ చేస్తున్నాను. అందరం కూడా కలిసి యునైటెడ్‌గా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునే దానికి ఫైట్ చేయాలి. ఎవరో మిత్రులు ఏదో డేట్స్ అని వారే మరలా ఇది పాత కాలంలోనే జరిగిందని అన్నారు. అట్లా కాదు.

(అంతరాయం)

ఇప్పుడు మీరు ఒక్కసారే 15 మంది లేచి మాట్లాడుతున్నారు. మీలో ఒక్కరు లేచి మాట్లాడవచ్చు కదా! నా మనవి ఏమిటంటే ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించింది.

ఉ. 9.40

శ్రీ కె. రోశయ్య : తెలంగాణా ప్రాంతమే కాదు, రాను రాను రాష్ట్రం మొత్తానికి కూడా.. అదృష్టమో, దురదృష్టమో నాకు తెలియదు గాని, కృష్ణాలో గాని, గోదావరిలో గాని మనం చివర్లో వున్నాం. అప్‌స్ట్రీమ్‌లో వున్న వాళ్లకి కొన్ని అడ్వాంటేజెస్ వుంటాయి. అప్‌స్ట్రీమ్‌లో వున్నటువంటి వాళ్లు కళ్లు మూసుకుని, కొంచెం నిద్రాణంలో వుంటే, డౌన్‌స్ట్రీమ్‌లో వున్న మనకి మేలు జరుగుతుంది, కానీ అలా లేదు. వాళ్లు కూడా.. మహారాష్ట్ర కానివ్వండి, కర్నాటక కానివ్వండి, number of projects కడుతూవున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేది ఒక్కటే సార్. ఆ ఇయర్‌లో కానివ్వండి, ఈ ఇయర్‌లో కానివ్వండి, అందరూ కూడా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించవలసిందే. దాంట్లో మీకూ, మాకూ తేడా లేదు. ఎన్నికలొస్తే, పోటీ చేసుకుంటాం అది వేరే విషయం. మనం మహారాష్ట్రతో కానీ, లేదా కర్నాటకతో కానీ వివాదమని నేను అనను. అభ్యంతరకరమైన రీతిలో వ్యవహరించవలసి వస్తే, మనమందరం కూడా ఒకటిగా వుండాలే తప్ప, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది కాబట్టి, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది కాబట్టి, ఇక్కడ కాంగ్రెస్ వాళ్లు లాలూచీ పడ్డారనే భ్రమ దయచేసి ఇవ్వకూడదు, అది సరైంది కాదు. అలాగే సార్.. కర్ణాటకలో వేరే పార్టీ వుంది. ఆ పార్టీ మీద కోపంతో వ్యవహారం చేస్తున్నామనేది కాదు. కర్నాటకలో ఏ పార్టీ వున్నా, మహారాష్ట్రలో ఏ పార్టీ వున్నా, కేంద్రంలో వున్నటువంటి పార్టీ ఇక్కడ వున్న కాంగ్రెస్సే అక్కడ కూడా వున్నప్పటికీ కూడా.. సార్, అనేకమైనటువంటివి వుంటాయి. ప్రధానమంత్రి గారి దగ్గరకి నేరుగా వెళ్లి, మనం పది మంది కూడా వెళ్లి ఇదొకటి చేసి పెట్టండి అని అడిగితే, ఆయనా వెంటనే చేయగలిగేది వుండదు.. పరిశీలించి..

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులచే అంతరాయం)

సార్, వారు కూడా పరిశీలన చేయించాలి. నా మనవేమంటే ఒకవైపు సుప్రీంకోర్టులో లీగల్‌గా మన రాష్ట్రం నుంచి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందుకు ఫైట్ జరుగుతోంది. రెండవది లక్ష్మయ్య గారు క్లియర్‌గా చెప్పారు. "ఇందుకు అపాయింట్‌మెంట్ అడుగుతున్నాను. అపాయింట్‌మెంట్ తీసుకున్న తరువాత అందరం

కూడా వెళ్లి in one tone, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి వాదన వినిపిద్దాం, మనకు విభేదాలు అక్కర్లేదు" అనేటువంటి మాట కూడా చెప్పారు. నేను మనవి చేసేదేమంటే, దీన్ని ఇంకా మనం చర్చించి.. సార్, ఇప్పుడు మిత్రులు దయాకర్‌రావు గారు ఏదో టెండర్స్ రహస్యం అన్నారు. టెండర్స్ పిలిచినప్పుడు, రహస్యమనేటువంటి ప్రశ్నే లేదు, వుండదు. ఏ రాష్ట్రంలోనైనా ఒక పద్ధతి వుంటుంది. టెండర్లు పిలిచారు. అది వూరికే కరెక్షన్ కోసం చెబుతున్నాను గాని, మిమ్మల్ని తప్పు పట్టడానికి, ఇది పొరపాటు చేసారనేది కూడా కాదు. టెండర్లు పిలిచే విధానం మనకి కానీ, వాళ్లకు కానీ ఒక సిస్టం వుంటుంది. అందులో ఇన్ని వేల కోట్లతో కూడినటువంటి దానికి..

(ఈ దశలో "టెండర్లు పిలిచినప్పుడు కంపెనీలు చేస్తాయి సార్" అని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి గారు అన్నారు.)

సార్, నేను మరీ, మరీ రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇంత సీరియస్ ఇష్యూ డిస్కస్ చేసుకుంటున్నప్పుడు కూడా.. మీరు (ప్రధానప్రతిపక్షం) మాట్లాడుతూ వుంటే మేము కూర్చోవడం నేర్చుకుంటున్నాము. మేము ఏదన్నా రెండు మాటలు చెప్పేటప్పుడు, ముగించిన తరువాత మీరేమన్నా కామెంట్ చేయండి. సార్.. నా రిక్వెస్ట్ ఒక్కటే.. దీన్ని ఇంతటితో ఆపి, let us all put our effort unitedly… దీన్లో..

(ఈ సందర్భంలోతెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు గారిచే అంతరాయం)

MR. SPEAKER : Please take you seat..

శ్రీ కె. రోశయ్య : సార్, ఒక్కమాట. నేను ఒక్కమాట చెప్పిన తరువాత చెబుదురు. గతంలో పొరపాటు జరిగింది కాబట్టి మీ మీద నిందవేసి తప్పించుకోవాలనే ప్రయత్నం చేయడం లేదు, చెయ్యం. అదేవిధంగా మీకు కూడా నేను మనవిచేసేదేమంటే, మనం ఇవాళ బయటున్నాం కాబట్టి, ప్రభుత్వంలో లేము కాబట్టి ఇదంతా ప్రభుత్వ వైఫల్యం, ప్రభుత్వ తప్పిదం అని ఆరోపణలు చేయడానికి ప్రయత్నించబాకండి. నేను అందరికీ ఇటూ, అటూ వున్నవారికి శాసనసభ మొత్తానికి కూడా మేము తమ ద్వారా చేసే విజ్ఞాపన ఒక్కటే. కలిసి ఫైట్ చేద్దాం, మన హక్కులను మనం రక్షించుకుందాం, మన రాష్ట్రానికి అన్యాయం జరగకుండా కలిసి ఎఫర్ట్‌పెడదాం. దానికి సంబంధించినటువంటి మంత్రి గారు అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నారు. మీరు కూడా ఏదన్నా ప్రయత్నానికి దోహదం కలిపే మాట ఎవరితోనైనా చెబితే చెప్పండి. తప్పనిసరిగా, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం తప్ప, అక్కడ కాంగ్రెస్ వుంది కాబట్టి మౌనంగా వుండటం గాని, ఇక్కడ కాంగ్రెస్ వుంది కాబట్టి మౌనంగా వుండటం గాని, కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అనుసరించేటువంటి పద్ధతి కాదు అని వినయపూర్వకంగా మనవి చేసుకుంటున్నాను.

MR. SPEAKER : Right, I think we will conclude.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ ఇ. దయాకరరావు గారు తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని అభ్యర్థిస్తూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

MR. SPEAKER : Leader of the Opposition.

(" సార్, నాకు జవాబు రాలేదు.. అది ఇంపార్టెంట్ పాయింట్ సార్" అంటూ గౌ. సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు గారు తనకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి గౌరవ సభపతి గారికి విజ్ఞప్తి చేయసాగారు)

MR.SPEAKER : Leader of the Opposition. Let's conclude the question here. మళ్లా షార్ట్ డిస్కషన్ వుంది.

శ్రీ ఇ. దయాకర్ రావు : సార్, ఇంపార్టెంట్ పాయింట్. జవాబు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇంకా జవాబు వదిలేయండి. ఇప్పటికే యాభై నిమిషాలయ్యింది.

(ఈ దశలో గౌ. సభ్యులు శ్రీ ఇ.దయాకర్‌రావు గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, ఇప్పుడూ.. నేను మినిస్టర్ గారిని స్పెసిఫిక్‌గా అడిగాను. విష్ణుపురి గాని, ముజరా గాని, ధర్నా గాని, దూర్నా గాని, మంజీరా గాని, విష్ణుపురిలో ఎన్ని టిఎంసీలకు పర్మిషన్ తీసుకున్నారు? ఎన్ని టిఎంసీలు వాడుకుంటున్నారు అంటే అది మీరు చెప్పలేదు. వాళ్లు 12 ప్రాజెక్టులు కడుతూ వున్నారు. 12 ప్రాజెక్టుల్లో వాళ్లు 9 టిఎంసీలకు పర్మిషన్ కోసం పెట్టుకున్నారు. 9 టిఎంసీలకు పర్మిషన్ కోసం పెట్టుకుని, ఎన్ని టిఎంసీలు వాడుకునే హక్కుంది? ఎంతవరకు వాడుకునే అవకాశం వున్నదనేది దయచేసి మీరు క్లియర్‌గా చెప్పాలి.

MR. SPEAKER : Yes, that's right. Minister garu.. That's all. You had enough Dayakar Rao garu..

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్ నేనొక్కటే అడుగుతున్నాను. మంత్రి గారు పెద్దలు రోశయ్య గారు చాలా చక్కగా చెప్పారు. దయచేసి నేను రోశయ్యగారిని కోరేదేమంటే, ఆ డేట్లు మంత్రి గారు చెప్పడం వల్ల ఈ వివాదం వచ్చింది...

MR. SPEAKER : Right.. Right.. We will not go into it..

శ్రీ ఇ. దయాకర్‌రావు : మీరు కూడా ఆ వివాదంలోకి దయచేసి.. మీరు ఒక్కటి గుర్తు పెట్టుకోండి. ఆ రోజు 2004 లో, 2005 లో ఎన్ని డేట్లు నేను.. ఆ రోజు మంత్రులు ఎం.పి. బిలాల్ ఎమ్మెల్యే గోర్టేకర్, నాందేడ్ ఎం.పి. బి.డి.పటేల్, బిజెపి, సిద్దార్థ మైత్రాజ్ అనే మంత్రి కాంగ్రెస్.. మీడియా వాళ్లు, ప్రెస్ వాళ్లు అడిగారు. 1995 లో మంజూరైతే, 1995 నుంచి ఇప్పటిదాకా దాన్ని మీరు ఎందుకు మొదలుపెట్టలేదు? అంటే ఆ కాంగ్రెస్ మంత్రి చెప్పాడు – అక్కడ చంద్రబాబు గారు వున్నారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వున్నది, మేము దబుక్కున ప్రాజెక్టు లేపుదామని అనుకుంటే ఆపుతారని చెప్పినాడు.

(ఈ దశలో శ్రీ ఇ. దయాకర్‌రావు గారికి మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER : See, again you are getting into controversy. ఈ హౌస్ సజావుగా జరగాలంటే కాంట్రవర్సీలోకి పోకూడదు.

శ్రీ ఇ. దయాకర్ రావు : సార్, నేను దాని జోలికి పోను.

MR. SPEAKER : How are we going to get the answer? Yes, Dayakar Rao garu…

(ఈ దశలో తిరిగి గౌ. సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ ఇ. దయాకర్‌రావు : వాటి మీద మీరు సపరేట్ చర్చ పెట్టండి. లేకపోతే మనం అన్ని పార్టీలు ఇక్కడ కూర్చుని మాట్లాడుకుందాం, దానికి వేరే మాట్లాడుకుందాం. దాని జోలికి మీరు పోవద్దూ, మేమూ పోవద్దు. దయచేసి నేను ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి పదేపదే చెప్పాను. ఏం చెప్పానంటే, మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడ అన్ని పార్టీలతో ఒక కమిటీ వేసారు. బాబ్లీ బచావత్ కమిటీ అది. ప్రతి ప్రాజెక్టుకి ఒక కమిటీ వేసి, వాళ్లు పోలీసులు జోక్యం చేసుకోకుండా, ఎవరైనాపోతే జనాలతో ఎగబడి, దాని మీద కొట్టించే ఏర్పాటు చేస్తున్నారు. మీరు ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలతో ఒకటి శ్రీరాంసాగర్ బచావత్ కమిటీ వేసి.. నేను చాలా సందర్భాల్లో మంత్రి గారికి చెప్పాను, ముఖ్యమంత్రి గారికి చెప్పాను. దానికి మీరు సలహాలు తీసుకోండి అంటే, 5 సంవత్సరాల నుంచి మా సలహాలు తీసుకోలేదు. మీరు ప్రధానమంత్రి గారి దగ్గరకి పోవాలంటున్నారు. మంచిదే, మనం ప్రధానమంత్రి గారికి ఇప్పటికే ఏడెనిమిది సార్లు రిప్రజెంట్ చేసాం. మీరు దయచేసి ఇంకా రిప్రజెంటేషన్ చేయడం కంటే, ఆ రాష్ట్రానికి సంబంధించిన వాళ్లనూ, మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వాళ్లను, అక్కడ టెక్నికల్ పీపుల్‌ను కూర్చోబెట్టి డిస్కషన్ చేస్తే ప్రధానమంత్రి గారికి అర్థమయ్యేందుకు అవకాశం వుంటుంది. దయచేసి అట్లా చేయండి. మళ్లా రిప్రజెంటేషన్ ఇచ్చి, వాళ్లకు ఫోటోలు ఇచ్చి, ఎందుకు ఇచ్చాము అనేకంటే, ఏదన్నా పరిష్కారం వచ్చే ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

MR. SPEAKER : Dayakar Rao garu.. Please take your seat.. Minister garu..

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారి నుంచి సభకు అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు శ్రీ దయాకర్‌రావు గారు.. రాజకీయం చేయొద్దంటూనే రాజకీయం చేసి, మమ్మల్ని మాట్లాడొద్దు అనే మాట చెప్పి, మళ్లా చర్చంటున్నారు..

(ఈ దశలో గౌ. సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు తమ స్థానం వద్ద నుండి ముందుకు వస్తూ, తమ చేతిలోని కొన్ని పత్రికా ప్రతుల కాపీలను గౌ. సభాపతి గారికి చూపిస్తూ పోడియం వద్దకు రాసాగారు)

MR. SPEAKER : Please take your seat Uma Maheswar Rao garu.. ఇది స్టేట్ ఇంట్రెస్ట్‌కు సంబంధించింది. It is a serious subject. Let's not go into controversy.. Please go and take your seat. Last answer.

డా. పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నకు .. అందూరా బండారా .32 టిఎంసీ, విగార్స్ బండారా 1.73, మూది బండారా .33 టిఎంసి, మొడిగల్ బండారా .36, దహెల్గాం బండారా .42, లోది సాపంగి బండారా 1 టిఎంసి, రాజా తక్లీ బండారా .83 టిఎంసి, మంగ్రూల్ బండారా .83, జోగల్దేవ్ బండారా

.33. ఈ రకంగా మొత్తం 16 ప్రాజెక్టులలో ఈ K.T. **weir across the river** నీటి మీద కూడా మొత్తం 14.036 టిఎంసిలు వాడుకునే విధంగా వాళ్లు ప్లాన్ చేస్తున్నారు. దీంట్లో, ఈ విష్ణుపురి రెండవ దశను మేము చేపట్టడం లేదని చెప్పి, ఈ 7.3 టిఎంసిలకు, 14 టిఎంసిలలో ఇది మా వాటానే అనే విధంగా వాళ్లు ప్రాజెక్టు చేస్తున్నారు. కానీ మిగతా విషయాలు డేటా సమర్పించడం లేదు. డేటా సమర్పించని నేపథ్యంలోపల, పలుసార్లు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ హయాంలో చర్చలు జరిగినప్పటికీ కూడా మరి చేయలేదు కాబట్టి, చివరికి ఈ అంతరాష్ట్ర జల వివాదాల చట్టం 9 (A) సెక్షన్ క్రింద, కేంద్ర ప్రభుత్వమే సమాచారం తీసుకోవాలని మనం డిమాండు చేస్తున్నాం. ఇది జలవివాదాల జోలికి రాకుండా వుండే విధంగా, బాబ్లీ తీర్పు వచ్చే వరకు, ఇది వివాదాల కారణం కాకూడదనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి మాత్రమే కానీ, సుప్రీంకోర్టులో వేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి అబ్జెక్షన్ లేదూ అనే విషయాన్ని కూడా స్పష్టం చేస్తున్నాను.

ఉ.9.50

MR.SPEAKER: I think we had enough discussion. Let us go to the next Question.

(At that juncture S/Sri D. Umamaheswara Rao and D. Narendra Kumar were moving towards the Podium)

You please go back to your seats. Otherwise, I will have to name you, I will have to name you.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుః రోశయ్య గారు.. మేం అడిగిందేమిటీ వాళ్లు (గౌరవ మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని ఉద్దేశించి) చెబుతుంది ఏమిటీ?

(The said S/Sri D. Umamaheswara Rao and D. Narendra Kumar were still moving towards the Podium)

MR.SPEAKER: Please go back to your seats. I will not allow anyone to come into the Well. Please go back to your seats.

(గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుడి అంతరాయం)

MR.SPEAKER: Leader of the Opposition, Question hour is over. More than one hour is spent on this question. Let us stop it here. Do you want to add anything more? Anyhow Short Discussion is there on the same issue. షార్ట్ డిస్కషన్ ఉంది, దాంట్లో ఇంకా ఎలాబరేట్‌గా డిస్కషన్ చేసుకోవచ్చు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, రోశయ్యగారు కొన్ని విషయాలు చెప్పారు, మంత్రిగారు కూడా మాట్లాడుతున్నారు. 5 సంవత్సరాల నుంచి బాబ్లి ఇష్యూకు సంబంధించి అనేక విధాలుగా మేమైతే ఇక్కడి నుంచి ఢిల్లీ వరకు ప్రొటేస్ట్ చేస్తూనే వస్తున్నాం. మీరు ఎప్పుడు కూడా ప్రొటెస్ట్‌లోగాని, ఫైట్ చేయడానికిగాని ముందుకు రావడంలేదు రోశయ్యగారు.. అందుకనే ఈరోజు వాళ్లు 12 + 2 + 2 మొత్తం 16 ప్రాజెక్టులు కట్టే పరిస్థితిలోకి వచ్చారు, మీ మంత్రిగారు ఇచ్చిన డేటా ప్రకారం. ఇప్పటికి కూడా మంత్రిగారు చెప్పినదాని పైన ఎన్ని నీళ్లు తీసుకుంటారో స్పష్టమైన ఇన్ఫర్మేషన్ మన దగ్గర లేదు. దానికి కారణం సీడబ్ల్యూసీ ఇవ్వాలి. Sharing of information కి వాళ్లు ఒప్పుకోవడం లేదు. కాకపోతే మాదగ్గర ఆ ఇన్ఫర్మేషన్ కూడా లేదని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. ఇప్పుడు మనందరం గనుక గట్టిగా అడిగితే అవసరమైతే కోర్టుకు

కూడా వేస్తాం అంటున్నారు. ఈ సంవత్సరం మీరు చూస్తే, బాబ్లీ పైన కట్టిన ప్రాజెక్టుల వల్ల బాబ్లీకి ఇంతవరకు ఒక్క చుక్క నీళ్లు రాలేదు. ఎస్ఆర్ఎస్పీకి ఎక్కడ నీళ్లు వచ్చే పరిస్థితి లేదు, చాలా భయకరంగా ఉంది. మొత్తం ప్రాజెక్టులో ఒక టిఎంసీ నీళ్లు లేవు, ఇటీవల ఫోటోలు, గొడవలు కూడా మీరు చూసుంటారు. మంత్రిగా.. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఆ నీళ్లు వరంగల్‌కు తీసుకుపోయారు, కరీంనగర్ వాళ్లు, వ్యవసాయానికి కాదు త్రాగేదానికి నీళ్లు లేవని చెప్పి, పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతావుంది. ఇంకోప్రక్కన మీరు చూస్తే, ఏదైతే కృష్ణ మీద అధ్యక్షా, మంత్రిగారే ఇచ్చారు, చాలా ప్రాజెక్టులిచ్చారు సుమారు 24, 25 ప్రాజెక్టులిచ్చారు. అటు మహారాష్ట్రగాని, ఇటు కర్నాటక గాని, ఎన్ని టిఎంసీ నీళ్లను ఉపయోగించుకోవడానికి ఆయకట్టలు కట్టారు? రిజర్వాయర్స్ కావచ్చు, లిఫ్ట్ ఇరిగేషన్ కాని, ఆనకట్టలు గాని ఎన్ని కట్టారు? దీని వల్ల ఎంతవరకు నష్టం వస్తుంది? ఈ సంవత్సరం గోదావరి, తుంగభద్ర రెండు నదుల నుండి మనకు ఒక్క చుక్క నీళ్లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. తుంగభద్రైతే ఒకటి రెండ్రోజులు వచ్చింది తప్ప, అదేమాదిరిగా మన ఆల్‌మట్టి నుంచి ఒకటి రెండు రోజులు సర్‌ప్లస్ వాటర్ వచ్చింది తప్ప, వాళ్ల రిజర్వాయర్లయితే ఫుల్‌గా ఉన్నాయి, మనకు నీళ్లొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈరోజు మీరు ఏమి యాక్షన్ తీసుకుంటారని అడిగితే, మీరు సెక్షన్ 9-ఎ Inter-State River water Dispute Act 1956 పైన యాక్షన్ తీసుకుంటామన్నారు. ఈ చట్టాలు అమలు చేయవలసినది కేంద్రంలోని న్యాయశాఖ మంత్రి.. న్యాయశాఖ మంత్రి ఒక మాట మాట్లాడారు. ఆయన ఏమంటారంటే.. ప్రక్కన కర్నాటకలో ఇల్లీగల్‌గా ప్రాజెక్టులు కట్టారని ఎవరన్నారు? అది ఇల్లీగల్ కాదు, కేంద్రం ఇంటర్‌ఫియర్ కాదు, అవసరమైతే రాష్ట్రాలు – రాష్ట్రాలు తేల్చుకోవాలని చెప్పి చాలా స్పష్టంగా ఆయన మాట్లాడటం జరిగింది. అంటే దీనిని బట్టి చూస్తే, కేంద్రం చేతులెత్తేసినట్లు లెక్క వస్తుంది. మనం ఆలోచించుకోవాలి అధ్యక్షా, ఆ పరిస్థితులలో మీరు సుప్రీంకోర్టుకు వెళ్లామన్నారు, సుప్రీంకోర్టుకెళ్లింది ఒక ప్రాజెక్ట్, ఆ విషయాలను ఎప్పటికప్పుడు మనం మాట్లాడుతున్నాం.

ఈరోజు మనం ఆలోచించాల్సింది, ఈ రెండు ప్రాజెక్టుల వల్ల సుమారు 12 జిల్లాలు ఎడారిగా మారిపోయే పరిస్థితి వస్తుంది. నారుమళ్లు ఎండిపోయాయి, నీళ్లు రావడంలేదు, త్రాగడానికి నీళ్లు లేవు, రైతులు చాలా కష్టాల్లో ఉన్నారు. నేను అడుగుతున్నాను అధ్యక్షా, రోశయ్యగారు చెప్పారు.. మీరు మాటల్లో మమ్మల్ని సహకరించమంటున్నారు, మేం సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం, ఇక్కడ ఉండే చాలా పార్టీలవారము కర్నాటకతోగాని, మహారాష్ట్రతోగాని పోరాటానికి సిద్ధంగా ఉన్నాం, మేమందరం కూడా ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడటానికి మన రాష్ట్ర ప్రజల యొక్క హక్కులను కాపాడటానికి చాలా డిటర్మినేషన్‌గా ఉన్నాం. మీకు ఒక మొహమాటం ఉంది. వాస్తవాలను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముంది. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఉంది.. సారీ మహారాష్ట్రలో, కర్నాటక కాదు, కర్నాటకలో బీజేపీ ఉంది, సెంట్రల్లో కాంగ్రెస్ పార్టీ ఉంది. మీరు వత్తిడి తేలేకపోతే మీరు మావెనకాల రండి, మేం వత్తిడి తీసుకువస్తాం మాకేం మొహమాటాలు లేవు, మీకు మొహమాటాలున్నాయి, మీరు ఒక్క విషయం ఆలోచించండి రోశయ్యగారూ... కేంద్రంలో ఎవరైతే న్యాయశాఖ మంత్రిగా ఉన్నారో.. ఆయనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్, అలాంటి వ్యక్తి వచ్చి ఆ మాట మాట్లాడిన తరువాత, ఎలాంటి మెస్సెజ్ ప్రజలలోకి వెళ్లుతుందో మీరు ఆలోచించాల్సిన అవసరముంది. ఈరోజు కూడా మేం ఆలోచించేదేమంటే, మీరు చాలా వరకు భయపడుతున్నారు, మీరు పోరాటం చేయడం లేదు. ఒక్క విషయం మనం గుర్తుపెట్టుకోవాలి, మొన్నటివరకు మేం అధికారంలో ఉన్నాం, ఈరోజు మీరున్నారు, మళ్లా మేం వస్తాం, ఇంకొకరు వస్తారు, అది కాదు ఇష్యూ ఇక్కడ. మన రాష్ట్ర ప్రజల హక్కులు కాపాడుకున్నామా లేదా అనేది ముఖ్యం. దానికి ఏవిధంగా పోరాడుతున్నాం అనేది ముఖ్యం, చట్టపరంగా

మాట్లాడటమని కాదు. అవసరమైతే ఇక్కడ ఉండే ఎమ్మెల్యేలందరం ఢిల్లీకి వెళ్లదాం, దానికంటే ఇంకొక పని లేదు, అవసరమైతే రెండు రోజులు అక్కడ ధర్నా చేద్దాం, ఈ హౌస్‌లో యూనానిమస్‌గా ఒక తీర్మానం పాస్ చేద్దాం, కేంద్రం పైన వత్తిడితీసుకొద్దాం, వత్తిడితీసుకురాకపోతే, కేంద్రం కూడా వినే పరిస్థితిలేదు, మహారాష్ట్ర కూడా ఏమాత్రం భయపడే సమస్యలేదు. మీరు తీరిగ్గా అన్ని ప్రాజెక్టులు కట్టేసిన తరువాత, మొన్నే మంత్రిగారు మాట్లాడుతున్నారు, గొప్పగా మాట్లాడుతున్నారు నాకేం బాధలేదు. వారు వస్తానంటే రావద్దన్నారు ఆ మంత్రిని, ఎందుకు పోలేకపోయారు అని అడుగుతున్నాను, మీకు ఇవన్నీ సమస్యలున్నాయి. కాబట్టి, దయచేసి ఒక తీర్మానం పాస్ చేసి, కేంద్రపైన వత్తిడి తీసుకురావడానికి అవసరమైతే 294 మంది ఎమ్మెల్యేలు, 42 మంది ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరం పోదాం, ఢిల్లీలో కూర్చుందాం, మన హక్కులు కాపాడే వరకు కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకువచ్చి, మన హక్కుల్ని కాపాడుకుందాం. ఒక వేళ అది గనుక చేయకపోతే రోశయ్యగారు.. చాలా ప్రమాదం వస్తుంది, చరిత్ర మనందరినీ క్షమించదు. ఈ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి, కాబట్టి, దయచేసి, దీనిని ఏవిధంగా చేయాల్నో మీరు ఆలోచించండి, మాటల్లో కాదు, మళ్లీ ఒకవేళ అవసరమైతే రోశయ్యగారు మీకు పోయేది, మీ ఉద్యోగాలు ఒకరిద్దరికి పోతాయేమోగాని, ఈ రాష్ట్ర చరిత్రలో ఒక మంచి పని చేసిన కీర్తి మీకు వస్తుంది, దయచేసి ఆ విషయం గుర్తుపెట్టుకొని, ఏవిధంగా స్పందించాలో, అలా స్పందించాల్సిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మళ్లా షార్ట్ డిస్కషన్ ఉందండీ, we can discuss elaborately again.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇప్పుడు దీనిపైన ప్రతిపక్షనాయకులు కూడా బాగానే స్పందించి చెప్పారు. కాని ఒక్క విషయం మనవిచేస్తున్నాను. ఒక రాష్ట్రం కొన్ని రాష్ట్రాల మధ్య ఇది ఫెడరల్ సెటప్ వారికి బాగాతెలుసు. కేంద్ర ప్రభుత్వంతో మనం మాట్లాడటం గాని, మరొకరు మాట్లాడటంగాని. అధ్యక్షా, కావేరి జలాల మీద తమిళనాడుకి కర్నాటకకి ఎన్నేళ్లనుంచి పోరాటం సాగుతుందో ఆలోచించండి.. నేనేమంటున్నానంటే, మనం వీధులలో పోరాటం ద్వారా మన హక్కుల్ని సాధించుకోగలుగుతాం.. కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాగలుగుతాం.. అని మీ (గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) భావన ఉంటే నేను తప్పుపట్టడం లేదు. దానిపైన ఆలోచించాలి, ఎందుకంటే, వాటన్నింటికీ పోతే కష్టం, ఆన్సర్ కూడా రాదు. అందువల్ల నేననేది, ఆ జోలికి వెళ్లడం లేదు. మనం ఏ రకమైన ఒత్తిడి తీసుకురావాలనేది, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత కూర్చొని మాట్లాడి, మన వ్యూహాన్ని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు మన అప్రోచ్ ఎలా ఉండాలి, ఇది వీధులలో మనం నిరాహార దీక్షో లేకపోతే, ఢిల్లీలో నిరాహారదీక్ష చేస్తే, పరిష్కారమవుతుందా? లేక మరొక మార్గమా? వీరప్ప మొయిలి గారు కర్నాటక వారే, వారు కూడా మాజీ ముఖ్యమంత్రి, వారేమి మాట్లాడారు అనేదాని మీద రకరకాల రిపోర్ట్స్ వచ్చాయి. బట్ స్టిల్ వారు అక్కడ ఢిల్లీలో న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు మనం ఎక్స్‌పెక్ట్ చేసేది.. న్యాయశాఖ మంత్రిగా ఉండాలి, న్యాయం చేయాలి అని.. వారు రాష్ట్ర ఇన్-ఛార్జ్‌గా ఉన్నారు కాబట్టి, మాకు మేలు చేయమని గాని, లేదు మీరు since you are hailing from Karnataka వాళ్లకు మేలు చేయమని గాని మనం అడగం. వారిని కూడా, ధర్మబద్ధంగా కేసుని పరిష్కారం చేయడంలో వారి సహకారం కూడా కావాలి అనే మాట అడుగుదాం, ఆ బాధ్యత నిర్వాహణలో పక్షపాతం అక్కరలేదు, మా పట్ల చూపక్కర్లా వాళ్ల పట్ల చూపక్కర్లలేదు. కనుక వ్యూహం ఎలా ఉండాలి, మన అప్రోచ్ ఎలా ఉండాలి అనేది ఆలోచించుకొని తయారు చేసుకోవాలి గాని, నేను అనుకోవడం వీధులలో మనం రెండు రోజులో, మూడు రోజులో హర్తాళు చేసైనా, మరొకటి చేసైనా, సమస్య పరిష్కారమవుతుందని నేను అనుకోవడం లేదు.

అలా అయివుంటే, ఇదివరకే చాలా సమస్యలు పరిష్కారమయ్యేవి, అలా కావడం లేదు. బట్ కన్‌స్ట్రక్టివ్‌గా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునే దాని కోసం దయచేసి అందరం కూడా ఏకమనస్సుతో, ఒకరివెనుక ఒకరు మరలా ఏదో గిల్లే రకంగా కాకుండా, కలిసికట్టుగా అందరం కూడా వెళ్లీ ఈ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడం మన బాధ్యత కాబట్టి, ఆ బాధ్యత నిర్వాహణ ప్రశాంతంగా ఆలోచించుకొని, వ్యూహం తయారు చేసుకొని వెళ్లదామని మనవిచేస్తున్నాను.
ఉ. 10.00

(టి.ఆర్.యస్ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ, ఈ అంశం పైన మళ్లీ లఘు చర్చ ఉన్నది. You can again discuss it at length. స్టేట్ ఇంట్రస్ట్‌ను కాపాడే దానికి అందరూ సూచనలు ఇవ్వండి. Again we will go into it.

(టి.ఆర్.యస్ సభ్యుల నుండి అంతరాయం)

Rajender Garu, let us go into the next question. Next question మీ క్వశ్చనే ఉంది. Again in Short Discussion on the same subject, you can elaborate the discussion. మీరిచ్చిన సహాలన్నింటినీ ప్రభుత్వం స్వీకరిస్తుంది. Let us not waste any more time.

శ్రీ ఈటెల రాజేందర్:- అధ్యక్షా, ఈ సభకు గాని, మాకు గాని ఇంతకంటే గొప్ప సమస్య ఇంకొకటి లేదనుకుంటున్నాను. సభలో ముఖ్యమంత్రి గారు లేరన్న సంగతి కూడా మాకు అర్థమవుతోంది. ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. మా బాధంతా ఒక్కటే కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లుగా , జలయజ్ఞం దేవుడెరుగు గాని తెలంగాణా జిల్లాలకు ................

MR.SPEAKER:- Do you want to register your protest?

శ్రీ ఈటెల రాజేందర్:- అధ్యక్షా, దాని గురించే చెబుతున్నాను..............

MR.SPEAKER:- No, No, చెప్పేదానికి ఏముంది, We had enough, the discussion is over. Minister had replied. The Leader of the Opposition had reacted. చాలా కాంక్రీట్‌గా మనం డిస్కషన్ చేసుకున్నాం. మళ్లీ దీనికి సంబంధించి లఘు చర్చ ఉన్నది. Let us close the subject and let us go into the next subject.

శ్రీ ఈటెల రాజేందర్:-అధ్యక్షా, మమ్మల్ని మాట్లాడనివ్వండి. ఎందుకంటే ఇది మా బ్రతుకుకు సంబంధించిన విషయం.

MR.SPEAKER:- In Question Hour one hour ten minutes we have allowed because it is an important issue. రాష్ట్ర ప్రయోజనాల కోసం డిస్కషన్ అవసరమని మాట్లాడటానికి అలోచన చేశాను. So, we have to put full stop somewhere.

శ్రీ ఈటెల రాజేందర్:-అధ్యక్షా, తమరికి ఒక విషయం తెలియాలి. ఇవ్వాళ నాలుగు జిల్లాల హెడ్ క్వార్టర్స్‌కు సంబంధించిన త్రాగు నీటి సమస్య విషయమై మేము మాట్లాడుతాము అంటున్నాం.

MR.SPEAKER: - Again we are going to have a discussion on this subject. It is an important subject. We will discuss it later. Please take your seat.

(అంతరాయం )

MR.SPEAKER: - Leader of the Opposition చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః - అధ్యక్షా, రోశయ్య గారు, ముఖ్యమంత్రి గారు వచ్చిన తర్వాత చర్చిద్దామన్నారు. నేను మిమ్మల్ని కోరేదేమంటే కరవుపై చర్చ తర్వాత లఘు చర్చ .......

MR.SPEAKER: - It is already listed.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః - కాదండీ, లిస్ట్ అవుట్ చేసిన దాంట్లో అసెంబ్లీ ప్రొసీజర్ పైన ముందుందండీ.

మిస్టర్ స్పీకర్ః - మీ కోరిక ప్రకారం ముందు కరవుపై చర్చిద్దామని నిర్ణయించాం. డ్రౌట్ తర్వాత we will take it.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః -ఇమ్మీడియట్‌గా టేకప్ చేసి దీనిపై ప్రభుత్వం ముందుకొస్తే ఏం చేయాలో మేం కూడా సలహాలు ఇస్తాము.

MR.SPEAKER:- Rajender Garu again we will have elaborate discussion.

శ్రీ ఈటెల రాజేందర్ః-అధ్యక్షా, మీరొకటి గుర్తించాలి. మేము అడుగుతున్నది అతి ముఖ్యమైన త్రాగునీటి సమస్య గురించి. మహరాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి రెండు మూడు టి.యం.సి ల నీటినైనా తెస్తారా అని అడిగితే దానికి ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. నిర్లక్ష్య ధోరణివల్ల మా ప్రాంత ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైంది. కనీసం మా జిల్లాలకు త్రాగే నీరు తెచ్చే విషయంలో కూడా విఫలమైంది. మేం అడిగిన ఏ విషయంపై కూడా ప్రభుత్వం సమాధానం చెప్పే ప్రయత్నం చేయలేదు. కేవలం దాటవేసే ధోరణి తప్ప ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న విషయం మాకు అర్థమైంది. ఇవ్వాళ కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాలలో అనేక మంది రైతాంగం, పశువులకు నీళ్లు లేక అల్లాడుతుంటే, మంత్రిగారు మహరాష్ట్ర ప్రభుంత్వంతో మాట్లాడి కనీసం అయిదు లేక పది టి.యం.సిల నీటిని తెస్తారని మేం ఆశించాము. కాని మంత్రిగారు , ఎలాంటి స్పష్టమైన సమాధానం చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ నిరక్ష్య వైఖరికి వ్యతిరేకంగా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నందుకు వ్యతిరేకంగా మా తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన మేం మా ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

MR.SPEAKER:- See, there is a technical problem also here. రాజేందర్ గారు ఒక సబ్జెక్ట్‌పైన మీరు ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేస్తే, మళ్లీ డిస్కషన్ వస్తే you cannot participate again on the subject.

(అంతరాయం)

O.K. We will leave it here please. We have a discussion again. Whatever your feelings, you tell them. Rajender Garu you just protest and sit down. మీరు ప్రొటెస్ట్ చేసి కూర్చోండి.

శ్రీ ఈటెల రాజేందర్:- అధ్యక్షా, ఇది క్వశ్చన్ అవర్ కదా. దీనికి షార్ట్ డిస్కషన్ వేరుగా ఉన్నది. మేం ప్రొటెస్ట్ తెలియజేసి already walk-out చేసినట్లుగా తెలిపారు.

MR.SPEAKER:- O.K. We will leave it here. We will leave it here.

(టిఆర్.యస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

డా. కె. రోశయ్య: - అధ్యక్షా, ప్రభుత్వ పక్షాన మా లక్ష్మయ్య గారు వివరణ ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. నేను ఏదో ఒక పరిష్కారం కనుక్కొని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందాం, కలిసి పని చేద్దాం. మనకు ఇక్కడ రాజకీయ విభేదాలుండొచ్చేమో గాని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునే సందర్భంలో ఉండనవసరం లేదు. మనమందరం అన్ని రాజకీయ పార్టీల వాళ్లం కలిసి ప్రయత్నం చేద్దామని చెప్పాం. కాని మిత్రులు రాజేందర్ గారు ఆ ఆలోచనకు భిన్నంగా, వారు అందరితో కలిసి రావడానికి వీలు లేకుండా , మళ్లీ వారి సహజమైన రాజకీయ ధోరణిలోనే వాకౌట్ చేశారు. ఇప్పటికైనా కూడా వారు సభ వెలుపల ఉన్నా కూడా, వారిని కూడా అడిగేదేమంటే , వారిని కూడా అందరం కలిసి చేసే ప్రయత్నంలో భాగస్వాములు కావలసిందిగా .

## మల్కాజిగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రశ్న నెం.144 (288)

శ్రీ ఏ. రాజేందర్(మల్కాజగిరి) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) మల్కాజిగిరి శాసనసభ నియోజక వర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేనందున చాలా మంది విద్యార్థులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా ?

ఆ ) మల్కాజిగిరి వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఇ ) అయితే, అది ఎప్పటిలోగా ప్రారంభంలోకి వస్తుంది ?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి సమాధానం (శ్రీ డి. శ్రీధర్ బాబు ):**

అ ) లేదండీ

ఆ ) లేదండీ

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి గార్లచే అంతరాయం )

శ్రీ ఏ రాజేందర్‌: - అధ్యక్షా, శాసన సభలో మొట్టమొదటి సారిగా మాట్లాడటానికి అవకాశమిచ్చిన సభాపతి గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా శాసన సభ్యుని స్థాయికి ఎదగడానికి ప్రోత్సహించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు మా మల్కాజిగిరి ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఉన్నత విద్యా రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. దీంట్లో భాగంగానే అనేక క్రొత్త యూనివర్శిటీలను ప్రారంభించింది. దానికి తోడుగా గత విద్యా సంవత్సరంలో దాదాపు 60 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసింది. మరి నేటికీ కొన్ని నియోజక వర్గాల పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు లేవు.
ఉ.10.10

నేటికి కొన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేవు. వాటిలో నా నియోజకవర్గ పరిధిలోని మల్కాజ్‌గిరి ఒకటి. జంట నగరాలలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల హవా మీకు తెలియంది కాదు. విద్యను అందించే వ్యాపార కేంద్రంగా అవి మారాయి. దీని వలన సామాన్య, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య పెనుభారమవుతుంది. రాష్ట్రంలోని అనేక పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి ఈవిధంగానే వుంది. నా నియోజకవర్గమైన మల్కాజ్‌గిరిలో దాదాపు నాలుగు లక్షలకు పైగా జనాభా వున్నారు. వీరిలో ఎక్కువ మంది సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే ఎక్కువగా వున్నారు. పైగా రాష్ట్రం నలుమూలల నుండే గాక, ఇతర రాష్ట్రాల నుండి వచ్చి స్థిరపడినటువంటి వారు కూడ నియోజకవర్గంలో ఎక్కువగానే వున్నారు. కావున, ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల దందా నుండి సామాన్య, మధ్య తరగతి కుటుంబాల ముంగిటకు ఉన్నత విద్యావకాశాలను తీసుకురావల్సిన అవసరం ఎంతైనా వుంది.

అధ్యక్షా, ప్రైవేట్ కళాశాలల యొక్క దోపిడికి గురికాకుండా వుండేందుకు మల్కాజ్‌గిరి ప్రాంతంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజురు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి వుంది. నాకు మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినా మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల యొక్క కోరిక మేరకు, మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే, వచ్చే సంవత్సర ఆరంభానికైనా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యార్థులకందుభాటులోకి తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, రాజేందర్ గారి వారి నియోజకవర్గం క్రొత్తగా ఏర్పడ్డది. అక్కడ ఒక డిగ్రీ కళాశాల కావాలని కోరుతున్నారు. 2008-09, 2009-10 అకాడమిక్ ఇయర్‌లో దాదాపు 64 డిగ్రీ కళాశాలలను క్రొత్తగా మంజూరు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పుడు లేని విధంగా, ఒక ఆశ్చర్యకరమైనటుంటి విషయమేమిటంటే, రంగారెడ్డి జిల్లాలో గతంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా లేకుండా వుండేడిది. 2008-09, 2009-10 సంవత్సరాలలో ఐదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను మంజూరు చేయడం జరిగింది. ఒకటి చేవెళ్లలో, మరొకటి తాండూరు నందు, మరొకటి ఇబ్రహీంపట్నం, ఒకటి హయత్‌నగర్ నందు, చివరగా ఇంకొకటి కూకట్‌పల్లిలో మొత్తం ఐదు క్రొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను మంజూరు చేయడంతో, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఉన్నత విద్యకు సంబంధించి ఏ విధమైన ప్రణాళికబద్ధమైన కార్యక్రమాన్ని తీసుకుపోతుందో దీనిపట్ల స్పష్టంగా కనబడుతోంది. మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గం విషయానికొస్తే, అక్కడి పరిసర ప్రాంతాల్లో ఒకటి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, బేగంపేటలో, వివేకానంద గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, విద్యానగర్, హైదరాబాద్‌లో అదే విధంగా ఎనిమిది ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు, అందులో ఒకటి, కస్తూరిబాయ్ డిగ్రీ కాలేజ్, ఈస్ట్ మారెడ్‌పల్లిలో, రెండవది సాంఘీ కాలేజ్ ఆఫ్ కామర్స్, తార్నాకలో, మూడవది డి.బి.పి.యమ్. డిగ్రీ కాలేజ్, సికింద్రాబాద్‌లో, లయోల అకాడమి, అల్వాల్‌లో, సెంట్ ఫ్రాన్సిస్ డిగ్రీ కాలేజ్ ఫర్

ఉమెన్, బేగంపేటలో, యస్.పి.డిగ్రీ కాలేజ్, పద్మారావునగర్‌లో, ఆంధ్రా మహిళాసభ డిగ్రీ కాలేజ్, విద్యానగర్‌లో, శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజ్, అడిక్‌మెట్‌లో వున్నాయి. మల్కాజ్‌గిరికి చుట్టుప్రక్కల గల చాలా పరిసర ప్రాంతాల్లోనే ఎనిమిది ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలతోపాటు, రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు వున్న తరుణంలో, మరి నాలుగు లక్షల పైచిలుకు జనాభా వున్నటువంటి మల్కాజ్‌గిరికి చెందిన విద్యార్థినీవిద్యార్థులకు ఉపయోగపడే విధంగా, అంటే విద్యపరంగా ఇబ్బందులేకుండా వుండే కార్యక్రమాన్ని, విద్యాసంస్థలు వున్నటువంటి నేపథ్యంలోనే అక్కడ అవసరమైతే క్రొత్తగా మరికొన్ని డిగ్రీ కళాశాలకు అనుమతించడానికి ఇంకా కూడా ప్రణాళికలను, ఇంతవరకు అంటే ఈరోజే గౌరవ శాసన సభ్యులు ప్రభుత్వం దృష్టికి సభ ద్వారా అభ్యర్థించడం జరిగింది. రాబోయే కాలంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎక్కడైనా ఇబ్బందులుంటే, వాటిపై ప్రభుత్వం తప్పకుండా పరిశీలన చేయడం జరుగు తుందని మీద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: నెక్స్ట్ క్వశ్చన్ నెం. 598 (145) మినిస్టర్ ఫర్ మైన్స్ అండ్ జియాలజి.

## విజయనగరంలో నది ఇసుక త్రవ్వకం

ప్రశ్న నెం.145(598)

సర్వశ్రీ/శ్రీమతి పి.అశోక్ గజపతి రాజు(విజయనగరం), కె.లలితా కుమారి(శృంగవరపుకోట) – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విజయనగరం మునిసిపాలిటి త్రాగు నీటి బావుల దగ్గర నది ఇసుకను త్రవ్వడానికి విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం వాస్తవమేనా;

ఆ) విశాఖపట్నం స్టీల్ ప్లాంటు త్రవ్విన ఇసుక నాణ్యత ఏమిటి? త్రవ్వడానికి నిర్ణయించిన పరిమితి ఎంత?

ఇ) అట్టి త్రవ్వక కార్యకలాపాలు త్రాగునీటి పరిరక్షణ చట్టాలకు, నిబంధనలకు విరుద్ధం కాదా?

ఈ) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి):**

అ) అవునండి. ఇసుక త్రవ్వకం కోసం చంపావతి నదీ గ్రామాలైన నెల్లిమర్ల, సారిపల్లిలలో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రెండు గనుల త్రవ్వకం లీజులను గ్రాంటు చేయడమయినది. ఈ రెండు లీజులకు గాను ఒక లీజును స్టీల్ ప్లాంటు 2005 సంవత్సరంలో వదులుకున్నది.

ఆ) ఇప్పటి వరకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వడమయింది. తదుపరి, ప్రస్తుతం నిర్ణీత కాలపరిమితితో 22-4-2023 తేదీ వరకు ఒక లీజు మాత్రమే అమలులో వుంది.

ఇ) లేదండి. భద్రతా దూరాన్ని తగు విధంగా పాటిస్తూ, త్రాగు నీటి పరిరక్షణ చట్టాలు, నియమావళికి అనుగుణంగా గనుల త్రవ్వకాన్ని నిర్వహించడమయింది.

ఈ)    ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR.SPEAKER: Only one person, Sri R.Chandrasekhar Reddy garu on behalf of Sri P. Ashok Gajapathi Raju.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి: సార్, ఈ ప్రశ్నకు సంబంధించి, శ్రీ అశోక్ గజపతి రాజు గారి సూచన మేరకు, మీ ఆమోదంతో నేను అడుగుతున్నాను. అయితే, ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల్లో మొదటిసారిగా మాట్లాడే అవకాశం నాకు వచ్చింది. ప్రశ్న నాకు సంబంధించికాకపోయినప్పటికి, శ్రీ అశోక్ గజపతిరాజు గారి సూచన మేరకు ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

సార్, ఈ ప్రశ్న విజయనగరం టౌన్‌కు సంబంధించినది. విజయనగరం జిల్లా కేంద్రానికి, 1911వ సంవత్సరం నుండి విజయనగరం మునిసిపాలిటీ ద్వారా చంపావతి నది నుండి నీటిని తీసుకుని ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుంది. అయితే, అక్కడ ఇసుక త్రవ్వకం వల్ల, అంటే, విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు క్రొత్తగా రెండు కాంట్రాక్టులు ప్రభుత్వం ఇచ్చింది. అందులో ఒకదానిని స్టీల్ ప్లాంట్ వారే 2005వ సంవత్సరంలో వదులుకున్నారు. రెండవది కొనసాగుతోంది. ఆ కాంట్రాక్టు 2023వ సంవత్సరం వరకు వుంటుంది. అంటే ఇసుకను కంటిన్యూస్‌గా తీయడం వల్ల చంపావతి నదిలో వాటర్ టేబుల్ పడిపోయి, విజయ నగరం టౌన్‌కు భవిష్యత్తులో మంచినీటియెద్దడి వచ్చే అవకాశం వుందని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఫ్లోటింగ్ పాపులేషన్ పెరుగుతోంది. అందునా మునిసిపాలిటి, జిల్లా కేంద్రం కూడా. తరువాత విజయనగరం జిల్లా కేంద్రా నికి మంచినీటి అవసరాన్ని తీర్చేందుకు ఒక్క చంపావతి నది ద్వారా మాత్రమే అవకాశం వున్నది. వేరే ఇతరత్రా అవకాశాలు, మార్గాలు కూడా లేనటువంటి పరిస్థితి అక్కడ వుంది. ఇసుక తీసివేత మూలాన చంపావతి నదిలో నీటి లభ్యత తగ్గిపోయే అవకాశం వుంది కనుక, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇచ్చినటువంటి ఇసుక లీజ్‌ను ఆపివేయడా నికి, ఒకవేళ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇసుక అవసరం వుంటే, వేరే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసే ఆలోచన ప్రభు త్వానికేమైనా వుందా అనేది మొదటిది. రెండవది ఇందుకు సంబంధించిన చట్టాలు ప్రత్యేకంగా స్పష్టంగా వున్నా యి. ఏమిటంటే, త్రాగునీటి వనరుల నుండి ఇసుకను తీయరాదనేటటువంటి నిబంధన చట్టంలో స్పష్టంగా వుంది. దానికి సంబంధించి డిస్టెన్స్ గానీ, కొన్ని సెట్ ఇన్ క్రైటీరియాస్ వున్నాయి. వాటిని ఉల్లంఘిస్తున్నట్టుగా ఇక్కడ చాలా స్పష్టంగా వుంది. అయితే, మంత్రిగారు భద్రతా చర్యలన్ని తీసుకుంటున్నారు, చట్ట ఉల్లంఘన లేదని అంటున్నారు. అందు నిమిత్తం మేము అడిగేదేమిటంటే, ప్రభుత్వం ఒకసారి పున:పరిశీలన చేయాల్సి వున్నది. ఎందుకంటే, విజయనగరం టౌన్‌లో బాగ ఫ్లోటింగ్ పాపులేషన్ వున్నది, జిల్లా కేంద్రం, గ్రో అవుతున్నటు వంటి టౌన్. రాబోయే వున్న వనరులను మనం డిస్‌బ్యాండ్ అయేటట్టుగా, వాటర్ టేబుల్ పడిపోయేరీతిగా మనమే దోహదం చేసి, మళ్లీ మంచినీటి కోసం ఆ ప్రాంతవాసులు త్రాగునీటికోసం ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలనేటటువంటి అవసరమున్నదని నా సూచన.

(సభలో ప్రతిపక్షపార్టీ సభ్యుడైన శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు నిలబడి అవకాశం ఇవ్వాలని కోరగా)

MR.SPEAKER: Srinivasa Reddy garu, you are a senior Member. After 9.30 A.M., we are going for single person supplementary.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, దీనికి సంబంధించి గత ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థ అయినటు వంటి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌వారు స్టీల్ ఉత్పత్తి కొరకు క్వాజ్ ఖనిజాన్ని స్టీల్ మౌల్డింగ్‌లో రెడ్యూజింగ్ ఏజెంట్‌గా వాడతారు. ఇటీవలి కాలంలో క్వాజ్‌కు బదులుగా ఇసుకను కూడా వాడుతున్నారు. లీజ్‌కు సంబంధించి గత ప్రభుత్వం అధికారంలో వున్న కాలంలోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు లీజ్‌కు ఇవ్వడం జరిగింది. రెండు లీజ్‌లకు సంబంధించి, అందులో మొదటిది, విజయనగరం జిల్లా నెల్లిమర్లలోని గ్రామ సర్వే నెంబర్ ప్రకారం అప్పటి ప్రభుత్వం జి.ఓ.యం.యస్. నెంబర్ 417, తేది. 30.12.1999న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఇసుక లీజ్‌ను మంజూరు చేయడం జరిగింది. కాల పరిమితి 2020 సంవత్సరం వరకు వుంది. ఈ లీజ్‌ను విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వారు ఈ మధ్య కాలంలో అంటే, 2005వ సంవత్సరంలో ప్రభుత్వానికి సరెండర్ చేయడం జరిగింది. రెండవది, సారిపల్లిగ్రామంలోని సర్వే నెంబర్ నందు వున్నది. ఈలీజ్‌ను ప్రభుత్వం 22.02.2003 తేదిన మంజూరు చేయడం జరిగింది. ఆ లీజ్ యొక్క కాలపరిమితి 2023 సంవత్సరం వరకు వుంది. గత ప్రభుత్వమే ఈలీజ్‌ను విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు మంజూరు చేయడం జరిగింది.

పైన తెలిపిన రెండు మైనింగ్ లీజ్‌లతో గత ఏడు సంవత్సరాల కాలంలో స్టీల్ ప్లాంట్ వారు సుమారు రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను చంపావతి నది నుండి రవాణా చేసినారు. పై రెండు లీజ్‌లలో ఒక దాన్ని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వారు నెల్లిమర్ల గ్రామంలోని లీజ్‌ను సరెండర్ కొరకు ధరఖాస్తు చేసివున్నారు. కాబట్టి 2005 సంవత్సరం నుండి నెల్లిమర్లకు సంబంధించి లీజ్‌దారు పనిచేయడం లేదు. ఎ.పి.వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్, 2002 ప్రకారం ఈ ప్రాంతంలో ఇసుక ఫిల్టర్ పాయింట్స్‌ను 500 మీటర్ల దూరాన తీయవలననే నిబంధన వున్నది. ఈ నిబంధన మేరకే, ఈ రెండు లీజ్‌లను ప్రభుత్వం అనుమతించడమైనది. స్థానిక ఆరోపణలను దృష్టిలో పెట్టుకుని, విజయనగరం జిల్లా కలెక్టర్ గారు, స్థానిక ప్రజల యొక్క సూచనలు, సలహాలను తీసుకునే లీజ్‌లను మంజూరు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: సభ్యులు ఇప్పుడు పున:పరిశీలించమని అంటున్నారు.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి: అలాగే సార్.

ఉ.10.20

శ్రీ ఎస్.సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవనీయులు అశోకగజపతిరాజుగారు, లలితకుమారి గారు మా జిల్లాకు సంబంధించిన పెద్దలు, చంపానదిలో ఇసుక గురించి ఎప్పుడు ఇచ్చారు? ఎందుకు ఇవ్వవలసివచ్చింది? దానిని తొలగించడానికి ఏమైనా చర్య తీసుకుంటారా అని అడగడం జరిగింది. చంద్రశేఖరరెడ్డిగారు వచ్చి దానిని తొలగించమని చెప్పి ఆ విషయాన్ని తెలియచేశారు. నేను విజయనగరం ఊరులో నివశిస్తున్నాను. నీటి కొరత గురించి నాకు తెలుసిన విషయం కాబట్టి మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. 1999 సంవత్సరంలో ఒకసారి 2003 సంవత్సరంలో ఒకసారి లీజ్ ఇవ్వడం జరిగింది. అప్పుడు అశోకగజపతిరాజుగారు ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగావున్నారు. విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం ఇవ్వడం జరిగింది. విజయనగరంలో వున్న 2 లక్షల ప్రజానీకానికి త్రాగునీటి సమస్య తీర్చడం అనేది అనాదిగా జరుగుతూవస్తుంది. ఇప్పుడు చంద్రశేఖరరెడ్డిగారు కూడా చెప్పడం జరిగింది. ఆ రోజు ఏ టెక్నికల్ కమిటి రికమెండ్ చేసిందో నాకు అయితే తెలియదు కాని వారు అయితే లీజ్ ఇవ్వడం జరిగింది. తదుపరి 2004 తరువాత రాజశేఖరరెడ్డిగారి

నాయకత్వంలో మాప్రభుత్వం వచ్చిన తరువాత దాని మీద పునఃపరిశీలన చేశాము. ఇసుక తీయడంవల్ల విజయనగర ప్రాంత వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. నీటి ఊటలు తగ్గిపోతున్నాయని కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్శిటి నుంచి జియాలిజిస్టుని, స్థానిక భూగర్భజలాధికారులతో ఒక కమిటి ఏర్పాటు చేశాము. ఇసుక తొలగించకూడదని ఇసుక తీస్తే ఇబ్బందికరమైన పరిస్థితి వసుంధని వారు రికమెండు చేశారు. ఆ రోజు నుంచి ఇప్పటివరకు ఇసుక తొలగించుకుండా దానిని కట్టడి చేస్తూవస్తున్నాము. చంపావతి నదిపైన రామతీర్థసాగర్ ప్రాజెక్టు కట్టి విజయనగరం ప్రజల నీటి అవసరాలు తీర్చడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రాజెక్టువల్ల విజయనగరంకు .5 టిఎంసిలు నీటిని తీసుకొచ్చి ప్రజల అవసరాలు తీర్చాలనుకొంటే అశోకగజపతిరాజు అ రోజు అక్కడ నీరు లేదు ఈ ప్రాజెక్టువల్ల అని చెప్పి రాయడం కూడా జరిగింది. అయినప్పటికి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రామతీర్థంసాగర్ ప్రాజెక్టు ద్వారా .5 టిఎంసిలు నీరు విజయనగరం ప్రాంతానికి త్రాగు నీటి కోసం కావాలనిచెప్పి కేంద్ర ప్రభుత్వం 68 కోట్ల రూపాయలు కూడా శాంక్షన్ చేసి నీరు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇంత ప్రధానమైన ప్రశ్న ఏమి ఇబ్బంది వచ్చిందో వారు రాలేదు. వారు కాని వుండి వుంటే సరైన వివరణ కూడా వచ్చేది. వారి ఉద్దేశ్యం మరి ఈ ఉద్దేశ్యం లేదో ఇంకో ఉద్దేశ్యం వు
న్నదో అది కూడా తెలియదు. ఈ ప్రభుత్వానికి మాత్రం విజయనగరం ప్రజల తాలుకు త్రాగు నీటి అవసరాల తీర్చడం అనేది ప్రధాన ధ్యేయంగా ఆలోచనచేస్తూ ఈ కార్యక్రమాన్ని మేము నిర్వర్తించామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి: అధ్యక్షా, ఒక ప్రశ్నకు ఇద్దరు మంత్రులు జవాబు ఇచ్చారు. ఏ జిల్లా ప్రశ్న వస్తే ఆ మంత్రి కూడా జవాబు ఇవ్వడం మంచి సాంప్రదాయం, నాకు అభ్యంతరం లేదు.

మిష్టర్ స్పీకర్: చంద్రశేఖరరెడ్డిగారు, మీరు అడిగింది వాటర్ ప్రాబ్లమ్ వస్తుంది లీజ్ పునఃపరిశీలించమన్నారు. వాటర్ కోసం 68 కోట్ల రూపాయలు శాంక్షన్ అయినాయని మంత్రిగారు చెప్పారు.

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రశ్న చాలా స్పష్టంగా వుందిదాని పరిమితులు, ఎప్పుడిచ్చింది మంత్రిగారు ఆయనమటుకు ఆయన ఒక ప్రశ్న అన్వయించుకొని డైవర్టు చేయడం అలవాటు అయిపోయింది, ఇది మంచిది కాదు. నాణ్యత ఒకటి, ఇసుకకు సంబంధించి రెండవది పరిమితి వుంది, మూడవది ఇప్పుడు పెరిగిన జనాభా ఫ్లోటింగ్ పాపులేషన్ తదితర ప్రత్యామ్నాయ అవసరాలు పునఃపరిశీలన చేసి, సింపుల్ క్వొశ్చన్ దానిని ఇంత కాంప్లికేట్ చేయవలసిన అవసరం లేదు.

## కేంద్ర కారాగారాలలో వున్న ఖైదీలకు సౌకర్యాలు

ప్రశ్న నెం .576(146)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు-రూరల్), ఎమ్. మహీధర్‌రెడ్డి(కందుకూరు), జి.రవికుమార్(అద్దంకి), ఎమ్. చంద్రశేఖర్‌రెడ్డి (ఉదయగిరి)- గౌరవనీయులైన హోం, జైళ్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గల సెంట్రల్ జైళ్లలోని ఖైదీలకు కనీస వసతులు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) ప్రభుత్వం ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి;

ఇ) శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలులో కనీస సౌకర్యాలను కల్పించేందుకు తీసుకున్న చర్యలు

ఏమిటి?

**హోం, జైళ్ల శాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత):**

అ) అవునండి

ఆ) కేంద్ర ప్రభుత్వం ''జైళ్ల సంస్కరణలపై దీర్ఘకాలిక ప్రణాళిక'' క్రింద 2002-2003 నుండి 2006-2007

వరకు గల 5 సంవత్సరాల కాలానికి రూ. 106.31 కోట్ల ను కేటాయించింది కొత్త జైళ్ల నిర్మాణం, మరమ్మతులు, పునరుద్ధరణ, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం వంటి వసతులను మెరుగుపర్చడానికి ఈ మొత్తాన్ని వినియోగించడమయింది.

ఇ) శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, కాకుటూరు గ్రామంలో ఒక క్రొత్త ఆధునిక

సెంట్రల్ జైలు నిర్మాణాన్ని జైలు సంస్కరణలపై దీర్ఘకాలిక ప్రణాళిక అనే పథకం క్రింద రూ.9.12 కోట్ల వ్యయంతో చేపట్టడమయింది ఈ నిర్మాణంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల,సిబ్బంది క్వార్టరుల్ల వంటి అన్ని వసతులు చేరివుంటాయి ఈ పని అమలు జరుగుతున్నది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ఖైదీల క్రమశిక్షణ, వసతులు, ముఖ్యంగా నెల్లూరు సెంట్రల్ జైల్లో వాళ్ల యొక్క భోజన వసతులను చాలా బాగా ఇంప్రూవ్ చేశారు. ఖైదీలను చూస్తున్నాను. నేను మొన్న కూడా పోయినప్పుడు చూస్తే వంటకాలు అవి కూడా చాలా పరిశుద్ధగా వుండేటటువంటి పరిస్థితి. ఖైదీల క్రమశిక్షణ పెంచేదాని కోసం ఈ మధ్య కాలంలో యోగా ప్రారంభమైనది, వ్యాయామము, క్రమశిక్షణ అలవర్చుకొనే దానికి ఇవి అన్నీ ఏర్పాటు చేయడం అయినది. చేతిపనులు చేసే వాళ్ల వృత్తి నైపుణ్యాన్ని పెంచే దాని కోసం స్కూలు బల్లలు, ఫర్నీచర్ విషయంలో టీచరును పెట్టి నేర్పించే కార్యక్రమం చేస్తున్నారు. 1901లో స్పెషల్ జైల్‌గా వుండేటటువంటిది 2002కి సెంట్రల్ జైల్‌గా మారింది . కాకుటూరు దగ్గర 75 ఎకరాల్లో సువిశాలమైన ఓపెన్ ఎయిర్ జైల్ వస్తుంది అంటే అది ఇంకా నిర్మాణ దశలో వున్నది. ఈ రాష్ట్రంలో మరెక్కడైనా కూడా ఇటువంటి ఓపెన్ ఎయిర్ జైల్ నిర్మాణంలోకి వచ్చే అవకాశం వుందా? వస్తే మాత్రం ఖైదీలలో మంచి మార్పు తీసుకురాగల్లుతాము అనేటటువంటిది సభా ముఖంగా తెలియచేస్తున్నాను. కాకుటూరు జైల్ నిర్మాణం పూర్తి అయ్యే దానికి 4 సంవత్సరాలు సమయం పట్టే అవకాశం వుంది. నెల్లూరు సెంట్రల్ జైల్లో శ్లాబులు అవి కొద్దిగా డ్యామేజి కండిషన్సు వచ్చాయి. 2,3 లక్షల రూపాయలు ఇస్తే భద్రత సరిగా వుండదు. 48 సంవత్సరాల బిల్డింగ్ ఇది కాబట్టి మరమత్తుల కోసం 30,40 లక్షల రూపాయలు ఇచ్చే అవకాశాం వుందా? అదే విధాంగా నెల్లూరు సెంట్రల్ జైల్‌కు 120 మంది కానిస్టేబుల్సు కావలసి వుంది. అదర్ సెంట్రల్ జైళ్లతో కంపేర్ చేసుకుంటే నెల్లూరులో 49 మంది కానిస్టేబుల్సు మాత్రమే వున్నారు.

ఉ.10.30

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, ఖైదీలు మాత్రము కాస్త ఎక్కువ అయ్యారు. బాగా భోజనం పెట్టేందుకు, వసతులు చూపించడానికి ఇక్కడికి 138 మంది అదనంగా వచ్చారు. వారిని తగ్గించి ఇక్కడ ఒక డ్రైవర్ పోస్ట్, ఒక సివిల్ అసిస్టెంట్ పోస్ట్, కార్పొరేటర్, టైలర్ పోస్ట్‌లను భర్తీ చేయాలి. మామూలు జైళ్లు నెల్లూరు జిల్లాలో అదనంగా ఇంకా ఏమైనా వస్తున్నాయా? ఆత్మకూరు, సూళ్లూర్ పేట, వెంకటగిరిలలో జైళ్లు నిర్మాణం చేయడానికి అవకాశం వుందా?

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, జైళ్ల సంస్కరణలపై ఇంతకు ముందు చెప్పినట్లు భవిష్యత్తు ప్రణాళికలో భాగంగానే రు.106 కోట్లతో జైళ్ల మరమ్మత్తులు గాని, కర్మాగారాలు గాని వాటికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించి రాష్ట్రంలో ఇప్పటికే 4 జైళ్లు కొత్తవి నిర్మించడానికి మొదలు పెట్టడం జరిగింది. ఒకటి నిజామాబాద్, ఖమ్మం, నెల్లూరు మరియు సంగా రెడ్డి జిల్లాలలో దాదాపు రు.36 కోట్ల ఖర్చు చేయడం జరిగింది. అదేకాకుండా జైళ్ల రిపేర్స్ అనేవి జైళ్లకు కావాల్సినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెంట్రల్ జైళ్లో జిల్లా జైళ్లో ఒంగోల్, శ్రీకాకుళం, గుంటూరు, అనంతపురం, హైదరాబాద్ మహిళా జైలు ఒకటి, సెంట్రల్ జైలు హైదరాబాద్, కడప, వరంగల్, రాజమండ్రీ, చర్లపల్లి వద్ద మరమ్మత్తుల కోసం, పునర్నిర్మాణం కోసం రు.33 కోట్ల 49 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అదేకాకుండా గౌరవ సభ్యుడు చెప్పినట్లు అన్ని జైళ్లకు సంబంధించి క్వార్టర్స్‌కు సంబంధించి అక్కడ క్వార్టర్స్‌ను కూడా నిర్మించడం జరిగింది. రు.34 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. దాదాపుగా 605 క్వార్టర్స్‌ను నిర్మించడం జరుగుతుంది. అదేకాకుండా సానిటేషన్, డ్రింకింగ్ వాటర్ గురించి దాదాపు 2 కోట్ల 79 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. గౌరవ శాసన సభ్యుడు చెప్పినట్లు నెల్లూరుకు సంబంధించిన సెంట్రల్ జైలులో 9 కోట్ల 12 లక్షల రూపాయలతో నిర్మించడం జరుగుతుంది. దీనిలో అన్ని సౌకర్యాలతో మోడరన్ జైలుగా నిర్మించడానికి ఇప్పుడే మొదలు పెట్టాం, త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుంది. గౌరవ శాసన సభ్యుడు చెప్పినట్లు జైలులో వున్న ఖైదీలకు మానసిక పరివర్తన తీసుకొని రావడానికి ఎన్నో కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుంది. దానిలో భాగంగానే యోగా గాని, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలతో పాటు వారికి నైపుణ్యం వున్న దాంట్లో, వారు చేసుకునే పనిలో శిక్షణ ఇవ్వడం అంటే పంపింగ్ గాని, ఎలక్ట్రికల్ వర్క్ విషయంలో గాని, మహిళా ఖైదీలు అయితే కుట్టు, నేత ఇలాంటి వాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. చదువు రాని వారికి అయితే చదువు చెప్పించడం గాని, చదువుకున్న వారికి అయితే ఫర్దర్ ఎడ్యుకేషన్ కొరకు పి.జి., మరియు లా గ్రాడ్యుయేషన్ కొరకు అవకాశం కల్పించడం జరుగుతుంది. ఇవన్నియూ జైలులో వున్న ఖైదీలలో పరివర్తన తీసుకొని రావడం జరుగుతుంది. ఎందుకంటే, మౌలిక వసతులు కల్పించడమే కాదు. అక్కడ వున్న ఖైదీలలో పరివర్తన తీసుకొని రావడం, నైతిక విలువలు పెంచడం కోసం ఈ జైళ్లు ఒక శిక్షణాలయాలుగా వుండాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అయితే కొన్ని ఖాళీలు అక్కడక్కడ వున్నాయనేది వాస్తవం. ప్రభుత్వం కూడా గుర్తించడం జరిగింది. జైళ్ల శాఖలో ఇప్పటి వరకు దాదాపుగా 700 ఖాళీలు వున్నాయని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఇవి ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అనుసంధాన రోడ్లకు మరమత్తు పనులు

ప్రశ్న నెం.147 (42)

శ్రీ వై.వెంకటేశ్వర్ రెడ్డి (సత్తెనపల్లి)– గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రామాలలో సిమెంటు కాంక్రీటు (సి.సి) రోడ్లు వేయడానికి ఆర్.ఆర్.ఎం. గ్రాంట్‌ను వినియోగిస్తున్న విషయం వాస్తవమేన?

ఆ) మరమ్మత్తులు చేయనందున అనుసంధాన రోడ్లు అధ్వాన్న స్థితిలో వున్న విషయం వాస్తవమేనా?

ఇ) మరమ్మత్తులు చేయడానికి నిధులు లేకపోవడం వల్ల నాబార్డు, పిఎం.జిఎస్‌పై గ్రాంటుతో వేసిన తారు అనుసంధాన రోడ్లు కూడా అధ్వాన్న స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ):**

అ) లేదండీ.

2007 -08, 2008-09 సంవత్సరంలో సైట్ పరిస్థితుల ప్రకారంగా అవశ్యకత, అవసరాల వల్ల ప్రభుత్వం మంజూరు చేసిన సిమెంటు కాంక్రీటు (సి.సి ) రోడ్లు పనులు 5 కేసులలో మినహా నిర్వహణ కోసం గ్రాంటును వినియోగించడమవుతున్నది.

ఆ) లేదండీ.

అనుసంధాన రోడ్లతో పాటుగా అన్ని రోడ్లు నిర్వహణ కోసం ఆర్.ఆర్.ఎం. గ్రాంటును వినియోగించడమవుతున్నది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వై.వెంకటేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు ఆర్.ఆర్.ఎం. గ్రాంట్‌ను సి.సి. రోడ్లకు ఉపయోగించడం లేదని చెప్పడం జరిగింది. నేను అడిగేది ఆర్.ఆర్.ఎం. గ్రాంట్‌ను ప్రభుత్వం కొంత, జడ్.పి., ద్వారా కొంత ఇవ్వడం జరుగుతుంది. జడ్.పి., ద్వారా ఇచ్చే గ్రాంట్‌ను రోలర్ రోడ్డు మెజర్స్ కు చేయకుండా గ్రామాలలోని ఎంట్రెన్స్ వున్న రోడ్స్‌కు గాని గ్రావెల్ రోడ్‌కుగాని వాడడం జరుగుతుంది. ప్రధానంగా ప్రతి నియోజక వర్గంలో కూడా దాదాపుగా బసు ప్లయింగ్ రోడ్లు మొత్తం కూడా 20 రోడ్ల నుంచి 30 రోడ్లు వున్నా కూడా సంవత్సరానికి సుమారు కోటి రుపాయల నుంచి రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. కాని ఈ 20 రోడ్లను కూడా కంప్లీట్ చేయాలంటే అయిదు సంవత్సరాల పీరియడ్ అయిపోయినా కూడా, పాత రోడ్లు మళ్లీ నాబార్డ్ ద్వారా ఇస్తున్న రోడ్లు మొత్తం కూడా 2 సంవత్సరాలకు మెయిన్‌టెనెన్స్ ఇచ్చి అలాగే, పిఎం.జిఎస్‌పై అయిదు సంవత్సరాలకు మెయిన్‌టెనెన్స్ పీరియడ్ ఇస్తున్నారు. మళ్లీ ఈ అయిదు సంవత్సరాలు అయిపోయిన తర్వాత ఈ మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ మొత్తం కూడా ఆర్ అండ్ బి లో ప్యాచ్ వర్క్స్ చేయడం జరుగుతున్నది. కాని పంచాయితీ రాజ్‌లో ప్యాచ్ వర్క్స్ చేయకపోవుట వలన మళ్లీ కొత్త రోడ్స్ వేయడం వరుసగా వస్తుంటే 20 సంవత్సరాలు వేసినా కూడా నియోజక వర్గాలలో రోడ్లు కంప్లీట్ అవడం లేదు. కాబట్టి ఆర్.ఆర్.ఎం. గ్రాంట్‌ను ఆర్ అండ్ బి ఏ విధంగా ప్యాచ్ వర్క్స్ చేస్తూ వస్తారో ఆ విధంగా ఈ ఆర్.ఆర్.ఎం. గ్రాంట్‌ను మొత్తాన్ని కూడా ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ద్వారా గాని లేదా స్థానిక సంస్థలలోని జడ్.పి.టి.సి. ల ద్వారా గాని కేవలం ఈ ప్యాచ్

వర్క్స్ కోసం మాత్రం పెడితే ఆ రోడ్లు మొత్తం కూడా మెయిన్‌టెయిన్ అయితే మనకు కొత్తగా రోడ్లు ఎందుకంటే మనకు సడక్‌లో గాని నాబార్డులో ఇస్తున్న రోడ్లు మొత్తం కూడా నియోజక వర్గాలలో ఇస్తున్న రోడ్లు మొత్తం కూడా ఒకేసారి చేయలేకపోతున్నాము. కాబట్టి ఆ విధంగా ప్యాచ్ వర్క్స్ మొత్తం కూడా తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. మీరు ప్రభుత్వ పరంగా ఇస్తున్న గ్రాంట్‌ల మట్టుకు ఈ విధంగా సిమెంట్ రోడ్ల మెయిన్‌టెనెన్స్ రోడ్డుకు వాడుతున్నారు. లోకల్ బాడీస్‌కు ఇస్తున్న రోడ్లు ఆర్ అండ్ బి గ్రాంట్స్‌కు ఇవ్వరు. మరి ఆ విధంగా వాడుతేనే మనకు నియోజక వర్గాలలో ఎంఎల్‌ఏ లు మిగిలిన రోడ్లకు కొత్తగా ఇవ్వలేకపోయినా ఆ విధంగా ప్యాక్స్‌లు వేస్తేనే బస్సులు సక్రమంగా తిరగడానికి అవకాశం వుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి గారు చెప్పింది కొంతవరకు వారి సూచన,సలహా కూడా సక్రమమైనదే. ఎందుకంటే ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ రోడ్డు మెయిన్‌టెనెన్స్ కోసం ఏదైతే ప్యాచ్ వర్క్స్ చేయడానికే దానిని ప్రభుత్వం కేటాయిస్తుంది. రెండు విధాలుగా ఆర్.ఆర్.ఎం. గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. రోడ్డు మెయిన్‌టెనెన్స్ కోసం ఒకటి, 12 th finance నుంచి వచ్చిన గ్రాంట్ ఒకటి. ఆ రెండు కలిపి ఇస్తున్నాము. గత సంవత్సరంలో రు.240 కోట్లు వీటి గురించి కేటాయింపులు చేస్తే ఈ సంవత్సరం రు.144 కోట్లు దీనికి కేటాయింపులు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో గత సంవత్సరంలో అయిదు రోడ్లు మాత్రమే ఎందుకంటే అక్కడ రోడ్డు కనెక్టివిటీ అక్కడ మెయిన్‌టెనెన్స్‌కు వచ్చినప్పుడు అక్కడ సిసి రోడ్డు మధ్యలో కలుపడానికి వేయకపోతే కొద్దిగా లో లెవెలేజ్ రావడం గాని, లేకపోతే క్రింద నుంచి లోతట్టు వుండి హై లెవల్ లో నీరు వచ్చే ప్రమాదాలు వున్నప్పుడు అవి చేయడం జరుగుతుంది. దాని గురించి అయిదు వర్క్స్‌కు సుమారు రు. 80 లక్షలు మాత్రమే దానికి కేటాయించి మిగతా అంతా కూడా వారు చెప్పిన ప్రకారమే దీనిని కేటాయింపులు చేయడం జరిగిందనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక ముందు జరిగే కార్యక్రమాలకు మొన్ననే డిపార్టుమెంట్‌లో జరిగిన రివ్యూలో కూడా నిర్ణయం తీసుకున్నాము.

రాబోయే కాలంలో కూడా ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ రెండు ఆర్.ఆర్.ఎం. గ్రాంట్‌కు కేటాయించిన గ్రాంట్‌ను ప్రత్యక్షంగా దీనికే ఖర్చు చేయాలి. కొత్తగా సిసి రోడ్లకు గాని ఇంకా ఏవిధమైనా కొత్తగా వచ్చే రోడ్లకు ఇవ్వడానికి వీలు లేదు. దీనికే ఖర్చు చేయాలనే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్ & బి రోడ్డు పనులు

ప్రశ్న నెం. 148 (606)

సర్వశ్రీ ఎం. చంద్రశేఖర్, జి. జయపాల్ యాదవ్, శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి (దేవరకాద్రా)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఆ) మహబూబ్ నగర్ జిల్లాలో ఆర్ అండ్ బి పనులు మందకొడిగా నిర్వహిస్తున్న విషయం వాస్తవమేన? అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

ఆ) ఇది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యపూరిత వైఖరితోనా లేదా బిల్లులు చెల్లించకపోవడం వల్ల జరుగుతున్నదా?

ఇ) పనులను నాసిరకంగా నిర్వహిస్తూ ఉండడానికి గల కారణాలు ఏమిటి?

~~ఈ)~~ ~~ఈ~~ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణకుమారి):**

అ ) లేదండీ.

ఆ ) లేదండీ.

ఇ ) లేదండీ, నాశిరకం పనులను చేయడం లేదు.

~~ఈ~~ ) ~~ఈ~~ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి.జయపాల్ యాదవ్‌: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు నాలుగు ప్రశ్నలకు కూడా లేదండీ, లేదండీ అని సమాధానం ఇవ్వడం జరిగింది. అసలు ఏమి వుందో ఒకసారి చెప్పమనండీ అధ్యక్షా, ముఖ్యంగా మా దగ్గర రికార్డు కూడా తీసుకొని రావడం జరిగింది. ఈ మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్.ఆర్. గ్రాంట్స్ క్రింద ప్లాన్ వర్క్స్, నాబార్డు వర్క్స్, సిఆర్ వర్క్స్, అడ్‌కో వర్క్స్, ఏయంసి యస్సీ, యస్టీ స్కీమ్స్ క్రింద అనేక రోడ్లు చేపట్టడం జరిగింది. ఒకొక్క టెండర్ ఏడు, ఏడు సార్లు రికాల్ చేయడం జరిగింది.

ఉ.10.40

రోడ్ల నిర్మాణానికై ఒక్కొక్క టెండర్‌ను ఏడు సార్లు రీకాల్ చేయడం జరిగింది. వర్క్స్ మొదలుపెట్టి ఐదు, ఆరు సంవత్సరాలు అయినప్పటికీ, అక్కడి కాంట్రాక్టర్లు అధికార బలంతో మరియు రికమెండేషన్స్‌తో మొదలు పెట్టిన పనులను పూర్తి చేయడం లేదు. అందువల్ల రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయి. తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, ఆమనగల్ నుండి, వయా తలకొండపల్లి, షాద్‌నగర్ వరకు రోడ్డు నిర్మాణానికి టెండర్ అగ్రిమెంట్ పూర్తయినప్పటికీ, రోడ్ల నిర్మాణ పనులు ఇప్పటివరకూ చేపట్టలేదు. రోడ్లపై మోకాళ్ల లోతు గుంటలు ఏర్పడడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

ఆమనగల్ నుండి నాగార్జున సాగర్ రోడ్డు, కల్వకుర్తి, రఘుపతిపేట్ వయా గుండూరు రోడ్డు కూడా బాగోలేదు. ఆమనగల్ నుండి శ్రీశైలానికి వెళ్లే రోడ్డు సుమారు 20 కి.మీ. మేరకు పూర్తిగా దెబ్బ తిన్నది. మిడ్జిల్ నుండి దేవరకొండ రోడ్డు నిర్మాణానికై, సి.ఆర్.ఎఫ్ ఫండ్స్ 2003 సంవత్సరంలో శాంక్షన్ అయినప్పటికీ, ఇప్పటివరకూ పనులు ప్రారంభించ లేదు. అక్కడ రోడ్లు బాగోలేని కారణంగా, రోడ్డు ప్రమాదంలో 30 మంది ప్రాణాలు కోల్పోగా, 100 మందికి కాళ్లు, చేతులు విరిగాయి. అక్కడి రోడ్ల పరిస్థితి గురించి ప్రభుత్వ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చినా, వారు ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. హైదరాబాదు నుండి శ్రీశైలం, మహబూబ్‌నగర్ నుండి మన్ననూర్, మహబూబ్‌నగర్ నుండి నల్గొండ రోడ్డుకు ప్రభుత్వం 40 కోట్ల రూపాయల ప్యాకేజి ఇచ్చింది. సదరు ప్యాకేజిని ఎస్.ఆర్.కె కన్‌స్ట్రక్షన్స్ అనే సంస్థ తీసుకొని, నాలుగు

సంవత్సరాలు గడిచినా, ఇప్పటివరకూ 40 కోట్ల రూపాయల వర్క్‌లోడ్‌ను కూడా చేపట్టలేదు. నాసిరకం పనులు చేయడంలేదని, క్వాలిటీ మెయింటెయిన్ చేస్తున్నారని అధికారులు చెప్పారు. సభలో తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, మంత్రి గారికి తీరిక ఉంటే, మా నియోజకవర్గం ఒకసారి పర్యటిస్తే, నాసిరకం పనులు జరుగుతున్న ప్రదేశాలను వారి దృష్టికి తీసుకువస్తాను. నేను చెప్పిన అంశాలు అబద్ధమనిపిస్తే, వారు చెప్పిన సమాధానానికి నేను కట్టుబడి ఉంటాను.

ఊరుకొండ, రాచూరు రోడ్లను పరిశీలిస్తే, రోడ్ల నిర్మాణం పూర్తయి రెండు నెలలు పూర్తికాకముందే రోడ్లు పాడయ్యాయి. కోనాపూరు, మాడూరు, అమరచింత నియోజకవర్గంలో అమరచింత నుండి జెట్లేరు, మక్తల్ యోజకవర్గంలో రావికోడేరు, చాడగొండ గ్రామం, అచ్చంపేట, కల్వకుర్తిలలో కూడా రోడ్లు దెబ్బతిన్నాయి. అక్కడి కాంట్రాక్టర్లు ఎవరి బలం చూసో, ఇతర కాంట్రాక్టర్లను రానీయకుండా, కొత్త కాంట్రాక్టర్లు వచ్చినా వారిని భయపెట్టి, వారు వేసిన టెండర్లను విత్‌డ్రా చేసుకొనే విధంగా చేస్తున్నారు. అక్కడ కేవలం ఇద్దరు, ముగ్గురు కాంట్రాక్టర్లే గుత్తకు తీసుకొని రోడ్ల నిర్మాణం చేస్తున్నారు. మా మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్లు దెబ్బతినడం వల్ల, ఆ ప్రాంతం అభివృద్ధి చెందడం లేదు. మంత్రిగారు ఈ అంశంపై సమగ్రమైన విచారణ జరిపించాలి. అందుకు సంబంధించిన రికార్డ్ మొత్తం నా వద్ద ఉంది. తమరికి రికార్డును పంపుతాను. రికార్డును పరిశీలించవలసిందిగా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలన్నింటినీ నేను విన్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో, గత ఐదు సంవత్సరాలలో 392 కోట్ల రూపాయలతో 525 పనులు చేపట్టారు. అందుకు గాను, 179 కోట్ల రూపాయలతో 408 పనులను, అంటే 77 శాతం పనులను పూర్తి చేశాం. 78.75 కోట్ల రూపాయల విలువ గల 91 పనులు పురోగతిలో ఉన్నాయి. 133.66 కోట్ల రూపాయల విలువగల 26 పనులు టెండర్ దశలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో హాట్‌మిక్స్ ప్లాంట్ల కొరత ఉంది. జిల్లాలో అందుబాటులో ఉన్న కాంట్రాక్టర్లకు కేటాయించిన పనులలో కొన్నిసార్లు అనుకున్న మేరకు పనులు పూర్తి కావడంలో జాప్యం జరుగుతున్నది. పనుల పురోగతికి అనుగుణంగా, క్రమం తప్పకుండా బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నాం. అగ్రిమెంట్స్‌లో ఉన్న స్టాండర్డ్ స్పెసిఫికేషన్స్ రేట్ల ప్రకారం పనులు చేపడుతున్నారు. చేస్తున్న పనులలో నాణ్యత లోపించే అవకాశమే లేదు. క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీరు, క్వాలిటీ కంట్రోల్ అడ్వయిజర్, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారుల తనిఖీ నివేదికల మేరకు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం శాఖాధికారులు కాంట్రాక్టర్ల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు, ముందుగా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఇఎన్‌సి లను వారి జిల్లాకు పంపించి, రోడ్ల నిర్మాణం గురించి సమగ్ర విచారణ జరిపించడం జరుగుతుంది. వీలయితే నేను కూడా అక్కడకు వెళ్ళి, తప్పనిసరిగా రోడ్ల నిర్మాణం తనిఖీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ః సభ్యులు పంపిన రిప్రజెంటేషన్ మీకు పంపుతాను. మీరు దానిని తనిఖీ చేయించండి.

## తెలుగును ప్రాచీన భాషగా గుర్తింపు

ప్రశ్న నెం . 149 (284)

శ్రీ కె. వెంకట నాగేశ్వర రావు(తణుకు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. కేంద్ర ప్రభుత్వం తెలుగును ప్రాచీన భాషగా గుర్తించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఏవేని చర్యలు చేపట్టనుందా?

ఆ. తెలుగు ప్రాచీన భాషగా హోదా పొందిన తర్వాత తెలుగు భాషాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఏవేని ప్రత్యేక నిధులను విడుదల చేసిందా?

ఇ. అయితే, ఆ వివరాలేమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరపున)(శ్రీ డి. శ్రీధర్ బాబు) ః**

అ. కేంద్ర ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ, సదరు ఉత్తర్వులు మద్రాసు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్ తుది ఉత్తర్వులకు లోబడి ఉన్నవి. సదరు రిట్ పిటీషన్ ఇంకనూ మద్రాసు హైకోర్టు విచారణలో ఉన్నది. ఇప్పటివరకూ తెలుగు భాష, ప్రాచీన విశిష్ట భాష కేంద్రీయ అధ్యయన సంస్థ ద్వారా, ఒక ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. తొందరలోనే కేంద్ర ప్రభుత్వానికి ముసాయిదా ప్రణాళికతోబాటు, రాష్ట్రప్రభుత్వం తరపున నిధులను సమకూర్చడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

ఆ. లేదండి.

ఇ. ఉత్పన్నము కాదు.

శ్రీ కె.వెంకట నాగేశ్వర రావు ః అధ్యక్షా, దేశ భాషలందు తెలుగు లెస్స అన్నారు. తెలుగు భాషను, తేనెలూరు తెలుగు అని కూడా అన్నారు. ప్రాచీన భాషగా తెలుగు భాషను ప్రకటించడంలో చొరవ చూపిన ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రాచీన భాషగా ప్రకటించడంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఎంతో శ్రమించారు. అందుకు, అన్ని పక్షాల వారు ఆయనకు సహకరించారు. తెలుగును ప్రాచీన భాషగా ప్రకటించిన తర్వాత, తదుపరి చర్యలు తీసుకోవడంలో మన అధికార యంత్రాంగం తగు శ్రద్ధ చూపించడం లేదని నాకు అనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తెలుగు బాష తోబాటు, కన్నడ భాషను కూడా పురాతన భాషగా ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. పురాతన భాషలను ప్రకటించడాన్ని సవాలు చేస్తూ మద్రాసు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయడం వాస్తవమేనా? అది వాస్తవమయితే, మన రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను గురించి వివరించగలరా? మద్రాసు హైకోర్టుకు సంబంధించి, ప్రముఖ సీనియర్ పత్రికా సంపాదకులు అధికార భాషా మాజీ సంఘం అధ్యక్షులు ఎ.బి.కె.ప్రసాదు గారు కౌంటర్ వేసిన విషయం వాస్తవమేనా? అది వాస్తవమయితే, మద్దతుగా మన ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు చేయడమే కాకుండా, వీలయితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించయినా సరే, ప్రాచీన హోదా ద్వారా ప్రయోజనాలు పొందాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, అధ్యక్షా, తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కడం వల్ల మంజూరు అయ్యే ప్రత్యేక నిధుల కేటాయింపులతో చేపడుతున్న కార్యక్రమాల వివరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి. భాషా వికాసానికి తీసుకోవలసిన చర్యలపై ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారా? రూపొందించినట్లయితే, వాటి వివరాలను తెలుపగలరా? ఏ ఏ విశ్వవిద్యాలయాల్లో తెలుగు పీఠాలను ఏర్పాటు చేయవచ్చు? ఆయా కార్యక్రమాల ద్వారా ప్రాచీన భాషలను పరిరక్షించవచ్చు అన్న విషయాలను వివరించగలరా? ప్రాచీన భాషను గురించిన విషయాలను సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా వివరించే కార్యక్రమాలను చేపట్టడానికి, ఒక ప్రణాళికను రూపొందించవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను. అన్ని రాష్ట్రాలలో జి.ఓ లను వారి వారి భాషలలో ఇస్తున్నారు. మన రాష్ట్రంలో జీ.ఓ లను ఇంగ్లీషులో ఇస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా జీ.ఓలను ఇంగ్లీషులో ఇస్తూ, తెలుగులో కూడా ఇస్తే బాగుంటుదని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కూడా కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ వెంకట నాగేశ్వర రావు గారు చాలా ముఖ్యమైన ప్రశ్న వేయడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవనీయులు రాజశేఖర రెడ్డి గారి చొరవ వల్ల తెలుగు భాషకు ఈనాడు ప్రాచీన హోదా కల్పించడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడం జరిగిందని ముఖ్యమంత్రి గారికి వారు కృతజ్ఞతలు తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ రోజు వారడిగిన మొదటి ప్రశ్న – తదుపరి ఏమీ చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.

కాని ఈ రోజు మనం తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలని కోరుతూ వ్యవస్థను ఇంకా మెరుగుప రచే కార్యక్రమంలో ఇంతకు ముందు నేను మనవి చేసినట్లు ఒక ముసాయిదా ప్రణాళికకు సంబంధించి అధికా రులు పూర్తి స్థాయిలో ఒక నివేదికను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఈ రోజు చెబుతున్నాను. రాబోయే కాలంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల స్థాయిలో సంచాలకులను నియామకం చేయడం, అదే విధంగా 4 కేంద్రా లను ఏర్పాటు చేసుకుని, ఒకటి – ఉప సంచాలకులుగా ప్రొఫెసర్ స్థాయిలో ఈ 4 కేంద్రాలను విశ్వవిద్యాలయాల పరంగా ఉన్న తెలుగు భాషాపరంగా ఉన్నవారిని నియామకం చేయాలని, పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయా లని, ఆ సంస్థ పరిశీలనతో బాటు ఆర్థిక వ్యవహారాలను చూసుకునే మరొక కేంద్రం, గ్రంథాలయ ప్రదర్శన శాల ఆడియో వీడియో డాక్యుమెంటేషన్ – ఈ 4 కేంద్రాల పరంగా నలుగురు ఉపసంచాలకులను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ఒక ప్రక్కన రీసెర్చిని ఎన్‌హేన్సు చేసే కార్యక్రమం, మరొక ప్రక్క తెలుగు భాషకు సంబంధించి అభివృద్ధికి, తెలుగు భాషకు సంబంధించి ఇంకేదైనా కార్యక్రమాలు చేపట్టడానికి, పురస్కారాలు ఇవ్వడానికి ఆర్థిక సహకారం, ఫెలోషిప్‌లు ఇవ్వడానికి, ప్రజా సంబంధాల అధికారిని నియామకం చేయడంతో బాటు తెలుగు భాషా సాహిత్యం, జానపదం, నిఘంటు నిర్మాణం, విజ్ఞాన సర్వస్వాలు, చరిత్ర, పురావస్తు విభాగం, వివిధ కళలు, తత్వశాస్త్రం, మతం, శాసనాలు, వాస్తు శాస్త్రం, అనువాద విభాగం, ప్రచురణలు, తెలుగు బోధన, అదే విధంగా రాష్ట్రేతర ప్రాంతాలలోను, విదేశాలలోను పాఠశాల స్థాయి, విశ్వవిద్యాలయ స్థాయి పీఠాలను ఏర్పాటు చేయడం, వీటన్నిటి విషయంలోనూ కూడా ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నాము. ఈ రోజు వరకూ ఈ ప్రణాళికా ముసాయిదాపై పూర్తి స్థాయిలో చర్చించి, ఇంకా ఏమైనా సూచనలు వస్తాయేమోనని ఆలోచన చేస్తు న్నాము అధ్యక్షా.

ఇక్కడ ఏ విధమైన ఆలస్యమూ జరగడం లేదని మనవి చేస్తున్నాను. మనకు వచ్చిన రోజునే కర్ణాటక వారికి కూడా ప్రాచీన భాష హోదా వచ్చింది. వారు ఇప్పటి వరకూ కూడా ముసాయిదా ప్రణాళిక కూడా తయారు చేయలేదు అధ్యక్షా. తర్వాత వారు అడిగేరు, మద్రాసు హై కోర్టు విషయానికి వస్తే, ఆ రోజు మన తెలుగుకు ప్రాచీన హోదా కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల మీద మద్రాసు ప్రభుత్వం వారు హైకోర్టులో ఒక రిట్ పిటిష న్‌ను వేశారు. ఆ రిట్ పిటిషన్‌కు సంబంధించి, సీనియర్ జర్నలిస్టు శ్రీ ఎ.బి.కె. ప్రసాద్ ఒక పిటిషను వేయడం జరిగింది అధ్యక్షా. హైకోర్టులో వేసిన 6 నెలలకు కూడా దాని పరంగా ఏ విధంగానూ జడ్జిమెంటు రావడం లేదని వేచి చూసి, మరొకమారు సుప్రీం కోర్టులో కూడా ఒక స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దరఖాస్తు చేసుకున్నాము. పూర్తి స్థాయిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ, ఈ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను త్వరగా బెంచిపైకి తీసుకువచ్చే విధంగా, మనకు ఉన్న న్యాయవాదులతో మాట్లాడుతున్నాము.

గౌరవ సభ్యులు అడిగేరు, ఎక్కడైనా విశ్వవిద్యాలయాలలో తెలుగు భాషకు సంబంధించి పీఠాలు ఏర్పాటు చేస్తున్నారా అని అడగటం జరిగింది. నేను ఇంతకు ముందు చెప్పినట్లు, ఈ పెట్టబోయే 4 సెంటర్సును రాబోయే కాలంలో సెంటర్స్ ఆఫ్ ఎక్సెలెన్స్‌గా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో తెలుగు భాషకు సంబంధించి ఎక్కడైనా విశ్వవిద్యాలయాలలో పీఠాలు ఏర్పాటు చేస్తే, తెలుగు భాషను ఇంకా ముందుకు వెళ్లే ప్రయత్నం ఏ విధంగా జరుగుతుందనేది రాబోయే కాలంలో పరిశోధన చేసే కార్యక్రమం తీసుకోవడం జరుగు తుందని మనవి చేస్తున్నాను.

అలాగే అన్ని రాష్ట్రాలలో జరుగుతున్న విధంగానే మన రాష్ట్రంలో కూడా జరగాలని, తెలుగు భాషలోనే ప్రతి జీవో రాష్ట్ర ప్రభుత్వం వెలువరించాలని వారు కోరుతున్నారు. తప్పకుండా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, గవర్నమెంటు ఆర్డర్సు తెలుగు భాషలో ఇవ్వడానికి పూర్తి స్థాయిలో రాబోయే కాలంలో చర్య తీసుకో వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

## టోల్ గేట్ల నిర్వహణలో అవకతవకలు

ప్రశ్న నెం.150(13)

సర్వశ్రీ పి. శంకర్ రావు(సికింద్రాబాద్-కంటోన్‌మెంట్), జి. మల్లేష్, వి. యాదగిరి రావు, కుమారి బి. చంద్రావతి (వైరా)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలి యజేస్తారా:

అ. రాష్ట్రంలో నిర్వహణలో ఉన్న టోలు గేట్లు ఎన్ని వున్నాయి; వాటి కాంట్రాక్టు కాల పరిమితి ఎంత;

ఆ. కొంతమంది టోల్‌గేట్ల యాజమాన్యాలు వాటి కాంట్రాక్టు కాల పరిమితి ముగిసిన తరువాత కూడా లక్షల రూపాయలను ఆర్జిస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ. వివిధ టోల్ గేట్ల యాజమాన్యాలు వారి ఉద్యోగులకు వేతనాలను చెల్లించే విషయంలో వారిని మోసం చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఈ. సిబిఐ క్రైం బ్రాంచి అధికారులు వివిధ టోల్ గేట్లపై దాడులు జరిపి, అనేక మోసాలు జరిగాయని దృష్టికి తీసుకువచ్చి, ఈ టోల్‌గేట్లన్నింటినీ బినామీ పేర్లతో ఒకే ఒక సాయిరాజ్ అనే వ్యక్తి నిర్వహిస్తు న్నట్లు కనుగొన్న విషయం కూడా వాస్తవమేనా;

ఉ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి) :**

అ) బిఓటి / పిపిపి లపై చేపట్టిన పనుల కోసం ఈ రోజు వరకూ రాష్ట్ర రహదారులపై ఎనిమిది టోల్ గేట్లు నిర్వహణలో వున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిడబ్ల్యుడి జాతీయ రహదారుల విభాగం నియంత్రణ క్రింద వున్న రెండు టోల్ గేట్లు నిర్వహణలో వున్నాయి. తదుపరి, కేంద్ర ప్రభుత్వ ఎన్‌హెచ్ఎఐ నియంత్రణ క్రింద రాష్ట్రంలో 20 టోల్‌గేట్లు నిర్వహణలో వున్నాయి.

ఆ) లేదండీ. రాష్ట్రం నిర్వహించే టోల్‌గేట్ల కోసం రాయితీ ఒప్పందాలలో నిబంధించినట్లుగా నిర్దిష్ట రాయితీ కాలపరిమితికి టోల్ రుసుంను వసూలు చేయడమవుతున్నది.

ఇ) లేదండీ. రాష్ట్ర రోడ్ల మీద టోల్ గేట్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి అటువంటి విజ్ఞాపనలు ఏవీ అందలేదు. అయితే, ఉద్యోగులతో పరస్పర చర్చల సమయంలో అట్టి అవకతవకల సంఘట నలు దృష్టికి వచ్చాయని కేంద్ర ప్రభుత్వ ఎన్‌హెచ్ఎఐ నివేదించింది. ఈ సమస్యను అరికట్ట డానికి డిజిఆర్ ఏజెన్సీల కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలను వారి బ్యాంక్ అకౌంట్ల ద్వారా చెల్లించడమవుతున్నది. అవకతవకలు జరిగాయనే ఫిర్యాదులు వచ్చినపుడు చట్టంలోని నిబంధనల ప్రకారం అవినీతికి పాల్పడిన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం ప్రారంభించడమవు తున్నది.

ఈ) లేదండీ. రాష్ట్ర రోడ్లపై నిర్వహణలో వున్న టోల్‌గేట్లకు సంబంధించి సిబిఐ క్రైం బ్రాంచి అధికా రులు టోల్ గేట్లపై చేసిన దాడుల విషయమై ఈ రోజు వరకూ ఎటువంటి సమాచారం అంద లేదు. అయితే, కేంద్ర ప్రభుత్వ ఎన్‌హెచ్ఎఐ, విశాఖపట్నంలోని సిబిఐ, ఎసిబిలు ఒక టోల్ ప్లాజా అంటే విశాఖపట్నంలో పిఐయు (జిక్యూ) క్రింద వున్న నత్తవలస టోల్‌ప్లాజాపై ఆకస్మిక తని ఖీలు జరిపాయని సిబిఐ నివేదికను తదుపరి అవసరమైన చర్య నిమిత్తం ఎన్‌హెచ్ఎఐ విజిలెన్స్ డివి జ నుకు పంపడమయిందని నివేదించింది. అంతేకాకుండా, శ్రీ సాయి రాజ్ నిర్వహిస్తున్న ప్లాజా లకు సంబంధించి ఎటువంటి నిర్ధారణలు లేవని నివేదించింది.

ఉ) ఏజెన్సీ సర్వీసులను రద్దు చేయడానికి కాంట్రాక్టు షరతుల ఉల్లంఘనలు సబబని భావించిన ట్లుగా అట్టి చర్యను విధించడానికి అవసరమైనచర్య అమలు జరుగుతున్నది.

DR. P SHANAKAR RAO : Sir, here, I am referring to the Toll Gate located in Contonment Board. Sir, the Government is extending financial

help to Contonment Board. I am raising this issue in the larger interest of the people of Hyderabd and Secunderabad.

Sir, the Karnataka Government is allotting funds to Belgam Contonment Board and the Madhya Pradesh State Government is allotting funds to Sagar Contonment Board and Punjab State Government is extending funds to Jalandar and Amritsar Contonment Boards. For the larger interest of the people, through you, I would like to request the State Government to remove the Toll Gate at Secunderabad Contonment Board. Sir, one more thing. It is a fact that toll gate rates are being fixed depending on the traffic flow on the national highways. Such fixed rates are very low and be further reduced if the traffic flow increases by 10 times. Through you, I would like to request the Minister to kindly look into the matter.

ఉ.11.00

ఈ నేషనల్ హై వే పై ఉన్న టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్‌ని, లారీలు పట్టుకొని హర్రాస్ చేస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ జామ్స్ అవడమే కాకుండా యాక్సిడెంట్స్ కూడా ఔతున్నాయి. ఈ విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. చాలా కాలం క్రితం ఈ టోల్ గేట్స్ శాంక్షన్ చేశారు. వారు ఎక్కువగా సొమ్ముని వసూలు చేస్తున్నారు. వీరు ఎక్కువ సొమ్ము వసూలు చేయకుండా చూడాలని కోరుతున్నాను. మంత్రి గారు వీటి విషయమై ఏ సమాధానాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, కంటోన్మెంట్ బోర్డు ఆర్ అండ్ బి. శాఖ పరిధిలోకి రాదు. రాష్ట్ర హై వేలపై టోల్ గేట్ వివరాలు: బి.ఓ.టి., టి.బి.టి. పద్ధతిలో చేపట్టిన పనుల్లో రాష్ట్ర హై వేల్లో ఎనిమిది టోల్ గేట్లు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ యొక్క జాతీయ రహదారుల విభాగం క్రింద రెండు టోల్ గేట్లు పనిచేస్తున్నాయి. బి.ఓ.టి. పద్ధతిలో నిర్మించిన టోల్‌గేట్స్‌లో, టోల్ పిరియడ్ ముగిసిన వెంటనే వాటిని మూసివేయడం జరుగుతుంది. వీటికి అనధికారకంగా ఎటువంటి టోల్ వసూలు చేయడం లేదు. అదే విధంగా, ఒప్పందము, నిబంధనల మేరకు టోల్ గేట్ ఫీ తగ్గించడానికి వీలు కాదు. నూతన ప్రాజెక్టులకు వర్తించే టోల్ వివరాలు ఏమంటే, రెండు లైన్స్‌గా వున్న రాష్ట్ర హై వేలను, నాలుగు లైన్ల రోడ్లుగా అభివృద్ధి చేసి, ప్రాజెక్టుల్లో జూన్ 2007 నాటి ధరల ఆధారంగా విధించిన రేట్లను మించి, అధికంగా టోల్ ఫీజ్ వసూలు చేయరాదని చెప్పడం జరిగింది. కారు, జీపు, వ్యాన్ లకు 50 పైసలుగాను, లైట్ వెహికిల్స్, మినీ బస్సులకు గాను ఒక రూపాయి, బస్సు, ట్రక్కులకు రెండు రూపాయలు, మల్టీ యాక్సిల్ వెహికల్స్ మరియు హెవీ కన్‌స్ట్రక్షన్ వెహికిల్స్‌కి గాను ఐదు రూపాయల చొప్పున వసూలు చేయడం జరుగుతోంది. రాష్ట్ర హై వేలో ఉన్న, కేంద్ర ప్రభుత్వ నేషనల్ హై వే అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధీనములో ఉన్న టోల్ గేటు వివరాలు తెలియజేస్తాను. రాష్ట్రంలో జాతీయ రహదారులపై 20 టోల్‌గేట్లు ఉండగా ఇందులో 15 టోల్ గేట్లు, నేషనల్ హై వే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధీనంలో 5 టోల్ గేట్లు, బి.ఓ.టి. కన్‌సెషనరీస్ ఆధ్వర్యంలో ఉన్నాయి. ఎన్‌హెచ్‌ఏఐ టోల్ ప్లాజాలను, Director General Roads sponsored Agencies లకు ఇవ్వడం జరిగింది. వీరి కాంట్రాక్ట్ సమయం ముగిశాక, వీరికి ఎటువంటి సంబంధం ఉండదు. ఏజన్సీ నిబంధనలను అతిక్రమించి అక్రమాలకు పాల్పడితే,

చట్టాల్లో ఉన్న నిబంధనలని వినియోగించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏదైనా టోల్‌ప్లాజాపై ఎన్‌హెచ్ విజిలెన్స్ డివిజన్, సి.బి.ఐ. ఆకస్మిక తనిఖీలు చేసినప్పుడు, సంబంధిత ఎజన్సీ కాంట్రాక్టర్స్ నిబంధనలను ఉల్లంఘించినట్లు నిరూపితమైతే, వారిపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు, హర్రాస్‌మెంట్స్ ఎక్కువగాక జరిగితే అది కూడా తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్న

**MR. SPEAKER : SNQ** 150 -A (484**-I) is postponed at the request of the Member. Now, SNQ No.** 150 -B **484-L will be taken up.**

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద నిర్వాసితులైన వ్యక్తులకు నష్టపరిహారం

స్వల్పవ్యవధి ప్రశ్న **150-బి(484-L)**

**Sri A Maheshwar Reddy** (Nirmal)- Will the Minister for Major and Medium Irrigation be pleased to State:

a) Whether it is a fact that compensation was paid to the lands under immersion of Sriramsagar Project and to those who have approached the courts and that no compensation was paid to those who have not approached the courts; and
b) If so, whether there is any proposal with the Government to pay compensation directly or through Lok Adalat?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) Yes Sir, it is a fact that the land compensation has been paid to all the land loosers of Sriramsagar Project, passing Awards under Land Acquisition Act, 1984. Thereafter only those land loosers who approached the courts under Section 18 and 28-A of the Land Acquisition Act were paid as per the Court Orders.
b) Does not arise.

**MR. SPEAKER : Now, Zero Hour.**

## జీరో అవర్

శ్రీ ఎస్. రాజగోపాల్ (జగ్గయ్యపేట): అధ్యక్షా, మొట్ట మొదటి సారిగా ఈ సభలో నూతన సభ్యునిగా మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చినందుకు అదృష్టంగా భావిస్తూ, అధ్యక్షుల వారికి, సభా సభ్యులకు, మా నియోజకవర్గ ప్రజలకు అందరికి నమస్కారాలు తెలియజేస్తున్నాను.

మా జగ్గయ్య పేట నియోజకవర్గంలోని, జగ్గయ్య పేట పురపాలక సంఘానికి, కృష్ణా నదీ త్రాగునీటి జలాలను అందించాలని నేను మునిసిపల్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగింది. జగ్గయ్య పేట పురపాలక సంఘానికి త్రాగు నీటిని అక్కడే ఉన్న పాలేటిలో ఉన్న ఇన్‌ఫిల్టరేషన్ సెంటర్ ద్వారా సప్లై చేయడం జరిగేది. ఇప్పుడు ఆ పాలేరు మొత్తం ఎండిపోవడం వల్ల, డ్రింకింగ్ వాటర్ సప్లై చాలా కష్టంగా ఉంది. బోర్ వెల్స్ ద్వారా త్రాగు నీటిని సప్లై చేయడం జరుగుతోంది. ప్రభుత్వానికి మేము ఏవైతే ప్రతిపాదనలను పంపించామో, వాటిని EIDISS ద్వారా కృష్ణా నదీ డ్రింకింగ్ వాటర్, జగ్గయ్య పేట పురపాలక సంఘానికి వచ్చేట్లు కేటాయించాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గార్ని, రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి గార్ని కోరుతున్నాను. ఈ విషయమై ముఖ్యమంత్రి గార్కి, రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి గార్కి కూడా రిప్రజంటేషన్ ఇచ్చాము. దయచేసి, జగ్గయ్య పేట పురపాలక సంఘానికి కృష్ణా జాలలు కేటాయించే విధంగా చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సమాధానాన్ని వారికి పంపిస్తాను.

శ్రీ సిహెచ్. విజయరమణారావు (పెద్దపల్లె): అధ్యక్షా, ఈ శాసనసభకు నూతనంగా ఎన్నికైన తరువాత, తొలి సారిగా ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, మా నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

పెద్దపల్లి నియోజకవర్గం లోని పెద్దపెల్లి టౌన్‌లో 50 ఆర్.సి.బుక్, సి.పి.డబ్ల్యు స్కీమ్‌లో రెండు సంవత్సరాల క్రితం రూ.5 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అది ఖర్చు చేసిన తరువాత, ఈ ప్రాజెక్టుకి రూ.15 కోట్లు ఖర్చౌతాయని అధికారులు అంచనావేయడం జరిగింది. మా నియోజకవర్గంలో తీవ్రమైన కరువు ఉంది. పెద్దపల్లి టౌన్‌లో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఉంది. దీన్ని నివారించాలి. సొమ్ము ఖర్చు చేసిన ఇంతవరకు పనులు పూర్తి కాలేదు. పెద్ద పల్లి టౌన్‌కి నీరు తీసుకురావాలంటే ఆరు కోట్ల రూపాయలు ఖర్చౌతాయని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. కానీ ఇప్పటి వరకు సాంక్షన్ ఇవ్వలేదు. మొత్తం ఈ స్కీమ్ పూర్తి కావడానికి రూ.15 కోట్లు ఖర్చౌతుందని అంచనా వేయడం జరిగింది. మా పెద్ద పల్లి టౌన్‌లో దాదాపు 60 వేల జనాభా ఉంటుంది. మా నియోజకవర్గంలో ఇంత పెద్ద కరువు ఎన్నడూ రాలేదు. ఎస్.ఆర్.ఎస్.పి. ఆయకట్టు ద్వారా నీరు లభిస్తుండేది. నేడు ఎస్.ఆర్.ఎస్.పి. టి.83 ప్రధాన కాలువ ఉందో, ఆ కాలువ ద్వారా అప్పనపేట చెరువును రిజర్వాయర్‌గా చేసి, ఈ గ్రామాలన్నిటికీ నీరివ్వాలని ప్రభుత్వం ప్రతిపాదనలను తయారు చేయడం జరిగింది. దీనికి తక్షణమే మంజూరు ఇచ్చి తప్పకుండా పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గార్ని, సంబంధిత శాఖ మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సమాధానాన్ని వారికి పంపిస్తాను.

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే బాగుండేది. గౌరవ రోశయ్య గారైనా ఈ విషయంపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను. రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా, ముదిరాజ్, ముత్రాసి, బంటు కులాల వారనేక మంది బి.సి. 'డి' క్యాటగిరి నుండి బి.సి. 'ఎ' క్యాటగిరిగా మార్చాలని కోరుకొంటున్నారు. వారి బ్రతుకులు దుర్భరంగా ఉన్నాయని వారు చెపుతున్నారు. చేపలు పట్టుకొని బ్రతికే వారిలో రెండు రకాల డివిజన్ ఉండడం సమంజసం కాదు. ఇప్పటికే మత్స్యకారులను బి.సి. 'ఎ' గ్రూప్‌గా గుర్తించిన తరువాత, వీరిని బి.సి.'డి' నుండి 'ఎ' గా మార్చాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నారు. మొన్న జరిగిన ఎన్నికల కంటే ముందు, వీరిని బి.సి. 'ఎ' క్యాటగిరిగా మార్చడం జరిగింది. కొంత మంది ఈ విషయమై కోర్టుకి వెళ్లడం జరిగింది. కోర్టు స్టే మంజూరు చేసింది. ఈ అకడమిక్ ఇయర్‌లో మెడిసిన్, ఇంజనీరింగ్ లాంటి ఉన్నత చదువులకు కౌన్సిలింగ్ జరుగుతోంది. కాబట్టి, ఈ సంవత్సరం వీరికి అవకాశం రాకుండా పోయే ప్రమాదం ఉంది. ఎన్నాళ్లుగానో ఈ బడుగు, బలహీన వర్గాల వారి పిల్లలు ఈ సంవత్సరమైనా చదువుకోడానికి అస్కారం ఏర్పడుతుందని ఆశపడ్డారు. కానీ, వారికి ఆశాభంగం కలిగే ఆస్కారం ఉంది. వారు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు. కాబట్టి, నేను ప్రభుత్వానికి విన్నవించుకొనేదేమంటే, ఈ అకాడెమిక్ ఇయర్‌లో వీరికి ఖచ్చితంగా బి.సి. 'ఎ' గ్రూప్‌లో అడ్మిషన్స్‌వచ్చేట్లు, హాస్టల్ సౌకర్యాలు కల్పించబడేట్లు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలని తమరిద్వారా విన్నవించుకొంటున్నాను.

ఉ.11.10

శ్రీ ఎమ్. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారం రోజులలో వారికి సమాధానం పంపిస్తాను.

శ్రీమతి భూమా శోభా నాగి రెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఇది ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించిన అంశమండీ. నంద్యాల పార్లమెంటు నియోజక వర్గంలో పోతిరెడ్డి పాడు నుంచి నీటిని విడుదల చేయక పోవడం వల్ల కె.సి. కెనాల్ కానివ్వండి, తెలుగు గంగ కానివ్వండి, ఎస్ఆర్ బిసి కింద వున్నటువంటి భూములలో వరి నారు వేసుకున్నటువంటి చోట్ల నీరు లేక పంట ఎండి పోతున్నది. ఈ విషయమై మేము మా జిల్లాలో ఐడిబిఐ మీటింగు పెట్టు కున్నప్పుడు 854 లెవెల్ వస్తూనే శ్రీశైలం రిజర్వాయర్ నుంచి పోతిరెడ్డి పాడుకు నీటిని విడుదల చేయాల్సిందిగా ఒక రెజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. ఇప్పుడు 858 లెవెల్ వచ్చినా కూడా పోతిరెడ్డిపాడు గేట్సు ఓపెన్ చేయక పోవడం వల్ల ఈ రోజు దాని కింద వున్న భూములలో వేసుకున్న వరినాట్లు అన్నీ ఎండిపోతున్నాయి.

తుంగభద్ర డ్యాం వద్ద ఈ రోజు దాదాపు 10 గేట్లు ఎత్తడం జరిగిందని, లక్ష క్యూసెక్సు వాటర్ ఇన్ ఫ్లో వుందని వారు చెబుతున్నారు. ఈ ఇన్‌ఫ్లో 854 లెవెల్ పడిపోతే మళ్లీ పోతిరెడ్డి పాడు నుంచి నీటిని విడుదల చేసే అవకాశం లేదు కాబట్టి , వెలిగోడు రిజర్వాయరును నింపి, వెంటనే పోతిరెడ్డి పాడు గేట్సు ఓపెన్ చేసి, మాకు నీటిని విడుదల చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అది కాకుండా యిది జీరో అవర్ కాబట్టి, మళ్లీ 10 రోజులకు సమాధానం పంపిస్తామనేటువంటి సమస్య కాదు యిది. కాబట్టి, ఒకటి రెండు రోజులు లేటు అయినా, నీరు

లేకపోవడంతో  వరినాట్లు ఎండిపోయి, రైతులు పూర్తిగా యిబ్బందులు పడేటువంటి పరిస్థితి యిది. ఈ విషయాన్ని మేము ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకు పోవడం జరిగింది.

గతంలో పోతిరెడ్డిపాడుకు 833 లెవెల్ నుంచి, 854 కు తీసుకు పోయే విధంగా జీవోను వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు చేయడం జరిగింది. మరి  ఈ రోజు తుంగభద్ర నుంచి నీటిని తీసుకోవడానికి గాను అనంతపురానికి 10 టిఎమ్‌సి నీటిని డైవర్ట్ చేశారు. ఆ విధంగా చేయడం తప్పని నేను చెప్పడం లేదు.  ప్రత్యామ్నాయంగా మాకు నీటిని పోతిరెడ్డిపాడు నుంచి యిస్తామన్నారు.  కాబట్టి , మీ ద్వారా మంత్రి గారిని వెంటనే పోతిరెడ్డిపాడు నుంచి  మాకు నీటిని విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :  అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన  అంశం ప్రభుత్వ పరిశీలనలో వుంది. త్వరలోనే వారికి సమాధానంతోబాటు  నిర్ణయాన్ని కూడా తెలియజేయడం జరుగుతుంది.

جناب محمد مقتدا خاں:  جناب اسپیکر صاحب!  حیدرآباد میں تقریباً 19 جونیر کالجس تھے۔  گذشتہ سال تین جونیر کالجس کا اضافہ ہوا۔ 19 جونیر کالجس کے لئے منظورہ لکچررس کے پوسٹس 224 ہیں۔ اس میں سے صرف 130 جونیر لکچررس کام کررہے ہیں، یعنی افسوس کی بات ہے کہ صرف تیس فیصد لکچررس کام کررہے ہیں۔  294 پوسٹس میں سے صرف 130 جونیر لکچررس کام کررہے ہیں،اور ستر فیصد لکچررس کے پوسٹس خالی ہیں،یعنی 294 جونیر لکچررس کے پوسٹس خالی ہیں،جس میں گولکنڈہ جونیر کالج بھی ہے۔ میرا آپ کے ذریعہ حکومت سے مطالبہ ہے کہ جو 294 جونیر لکچررس کے پوسٹس خالی ہیں، ان کو فوری پر کیا جائے ،اور جن تین جونیر کالجس کا اضافہ ہوا ہے ، ان کے منظورہ پوسٹس کو بھی منظور کرواتے ہوئے ان عہدوں پر بھی تقررات کئے جائیں۔  میں یہ بتانا چاہ رہا ہوں کہ صرف آندھراپردیش میں اس کی اجازت ہے، جبکہ شہر حیدرآباد کیلئے اس کی اجازت نہیں ہے۔  میں پوچھنا چاہتا ہوں کہ حیدرآباد کے سلسلہ میں کیوں دوہرا معیار اختیار کیا جا رہا ہے؟  تو میں آپ کے ذریعہ حکومت سے پوچھنا چاہتا ہوں کہ کیوں حیدرآباد میں جونیر کالجس میں جائیدادیں خالی ہیں؟  جیسے گولکنڈہ میں جونیر کالج ہے،لیکن وہاں لکچررس نہیں ہیں۔  گورنمنٹ جب تعلیم کی طرف توجہ دے رہی ہے، اورشہر حیدرآباد ہی میں جونیر لکچررس کے پوسٹس خالی ہوں،تو پھر تعلیم کو کیسے فروغ دیا جاسکتا ہے؟ تو میرا آپ کے ذریعہ پھر ایک بار مطالبہ ہے کہ جونیر کالجس کی طرف توجہ دیکر جملہ خالی جائیدادوں کوجلد پر کیا جائے۔

శ్రీ పి. విశ్వరూప్ :  అధ్యక్షా,  గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.   వారికి తగిన ఆన్సర్ వారం రోజులలోగా పంపిస్తాను.

శ్రీ జి.మల్లేష్ : అధ్యక్షా, చట్ట సభలలో వుండేటువంటి శాసన సభ్యులుగా మనమూ, ప్రభుత్వమూ, అదే విధంగా మన మహిళా హోం మంత్రి గారూ, భద్రకాళిగా మారవలసిన అవసరం ఈ రోజు వుంది. ఎందుకంటే ఈ రోజు మాతృ దేవతగా ఆరాధించవలసిన మహిళలను ఘోరాతిఘోరంగా అవమానిస్తున్నారు. ఏ పత్రికలో, ఏ సినిమాలో చూసినా, ఎక్కడ చూసినా ఈ రోజు అశ్లీల చిత్రాలు,వ్యాపార ప్రకటనలు చాలా వుంటున్నాయి. ఈ అన్నిటిలో కూడా స్త్రీలను వినియోగించుకుంటున్నారు. అందులోనూ స్త్రీలను అర్ధనగ్నంగానో, నగ్నంగానో చూపుతూ, ఈ రోజు వ్యాపార ప్రకటనలు చేస్తున్నారు, తమ ప్రకటనలకు చూపుతున్నారు. ఈ విధంగా పరిస్థితులు చాలా విషమించి పోయాయి. ఈ రోజు యిటువంటి నీచ దుస్థితి కొనసాగుతోంది. ' అడవి ' లాంటి సినిమాలో మనం ఎవరమూ చూడలేనటువంటి సంఘటనలు,సీన్సు చూపడం జరిగింది. మనం ఎవరం కూడా కుటుంబపరంగా సినిమాలు చూసేటువంటి స్థితిలేని పరిస్థితులు ఈ రోజు వున్నాయి.ఇలాంటి వాటిని రాకుండా చూడాల్సిన సెన్సార్ బోర్డు వారు ఏమి చేస్తున్నారు? అసలు ఆ సెన్సారు బోర్డు అనేది ఎక్కడ వున్నది? దాని అడ్రెసు ఎక్కడ అనే పరిస్థితి ఈ రోజు వుంది.

ఈ విధంగా ఈ అశ్లీలతను చూడటం మూలంగా కాలేజీలలో చదువుకునే విద్యార్థులు, యూత్ చెడిపోయే అవకాశం చాలా వుంది. అందుకే ఈ రోజు ప్రేమోన్మాదం పేరుతో యువతులపై దాడులు జరుగుతున్నాయి. వందల మంది యువతుల ప్రాణాలు పోయినటువంటి పరిస్థితులను కూడా మనం చూస్తున్నాము. యువతులు అనేక యిబ్బందులు పడుతున్నారు. యాసిడ్ దాడులు జరిగాయి. మరి యిలాంటి వాటి మీద పకడ్బందీగా చట్టం రావలసిన అవసరం వుంది. ఇటువంటి పరిస్థితులు రాకుండా ఉక్కుపాదంతో అణచవలసిన బాధ్యత మన మీద వుంది.

వేలాది మంది మహిళలు ఈ రోజు రాష్ట్ర రాజధానికి, గాంధీ పార్కుకు కదలి వచ్చారు. అక్కడ ధర్నాలు నిర్వహిస్తున్నారు. మన హోం శాఖా మంత్రి గారు కూడా ఈ విషయంలో ఒక బిల్లు పెట్టాలనే ఆలోచన చేస్తున్నారు. ఆ ప్రతిపాదనలను చూసి, మహిళలను రక్షించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎన్. సబిత ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తీసుకుంటున్నటువంటి చర్యలు వారికి సమాధానం ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఈ రోజు మనం రోడ్డు మీద వెళుతూ వుంటే కనపడేటువంటి కొన్ని దృశ్యాలు, సంఘటనలు సభ్య సమాజం,మానవతా వాదానికి సవాలుగా ఎదురవుతున్నాయి. చెత్తకుప్పలపై పారవేయబడిన వ్యర్థ పదార్థాలను ఏరుకుని తింటున్నటువంటి

వికలాంగులు మనకు కనిపిస్తున్నారు. ఆవిధంగా చెత్త కుప్పలపై పారవేయబడిన పదార్థాలను మానసిక వికలాంగులు భోజనం చేస్తున్నారు. అంతేకాదు, అలాంటి వారు హైవేలపై వాహనాలకు ఎదురై ,ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులను కూడా ఈ రోజు మనం చూస్తున్నాము. అలాంటి వారిని ఆ పరిస్థితులలో చూసినప్పుడు మనమందరం బాధపడుతున్నాము. మరి అలాంటి వారిని గురించిన బాధ్యత, వారికి పునరావాసం కల్పించవలసిన బాధ్యత మన ప్రభుత్వానిది కాదా? ప్రభుత్వానికి బాధ్యత లేదా? తప్పనిసరిగా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నది? కాబట్టి అలాంటి వారిని చూసిన ప్పుడు మనం బాధపడే పరిస్థితి మాత్రమే కాకుండా అలాంటి పరిస్థితులను నివారించి, వారికి పునరావాసం కల్పించవలసిన బాధ్యత మనమీద వుంది. మరి వారిని పునరావాస కేంద్రాలలో చేర్పించేందుకుగాను ప్రభుత్వం ఏవిధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నదో తెలియజేయవల సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్వరలోనే వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : అధ్యక్షా, మా నియోజక వర్గం నల్గొండ జిల్లాకు ' దామచర్ల కృష్ణా వాటర్ సప్లై స్కీం' అనేది యిచ్చారు. ఆ స్కీం ద్వారా 52 గ్రామాలకు రూ. 9 కోట్ల50 లక్షలను మంజూరు చేయడం జరిగింది. ఆ స్కీం పూర్తి కావలసిన కాలపరిమితి సంవత్సరం క్రితమే పూర్త యింది. అయినప్పటికీ ఇంకా ఆ స్కీం నిమిత్తం శాంక్షన్ అయిన మొత్తంలో మరో రూ. 40 లక్షలు యింకా రిలీజ్ చేయవలసి వుంది. అయితే, కరెంటు సరఫరా సరిగా లేకపోవడం మూలంగా 52 గ్రామాలలో 10 లేక15 గ్రామాలకు కూడా నీరు అందించబడ లేదు. ఈ విషయమై సంబంధిత అధికారులతోను, కలెక్టరు గారితోను మేం అనేక సార్లు చెప్పడం జరిగింది. స్కీమ్‌కు శాంక్షన్‌కాబడి రిలీజ్ కాకుండా ఆగిపోయిన రూ. 40 లక్షలను వెంటనే రిలీజ్ చేసి , ప్రత్యేకమైన ఫీడర్ లైన్ ఒక దానిని ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. లైను కూడా దగ్గరలో వుంది కాబట్టి 16 గంటల పాటు కరెంటును అక్కడ సప్లై చేయడానికి అవకాశం వుంది. గిరిజన ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. అక్కడున్న ప్రజలు ప్రతి రోజూ కూడా అక్కడ రాస్తా రోకోలూ, ధర్నాలు చేస్తున్నారు. కాబట్టి వెంటనే మంత్రి గారు జోక్యం చేసుకుని ఇ అండ్ సి గారితో మాట్లాడి బ్యాలెన్సు అమౌంటు రిలీజ్ చేసి, సెపరేట్ ఫీడర్ లైన్ ఏర్పాటు చేయవల సిందిగాను , స్కీం పూర్తి స్థాయిలో నడిచే విధంగానూ , అంటే 52 గ్రామాలకూ నీరు అందించే ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

రెండవ విషయం , మా జిల్లాలో వున్నటువంటి ప్రాజెక్టులన్నీ కూడా పూర్తయినప్పటికీ, అక్కడున్నటువంటి టెక్నికల్ ప్రాబ్లెమ్స్ మూలంగా పూర్తి స్థాయిలో అవి నడవటం లేదు. దయ చేసి మంత్రి గారి సమక్షంలో ప్రత్యేకంగా మా జిల్లా కొరకు ఒక రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి, ఏ ఏ స్కీమ్స్ పూర్తయ్యాయి, ఎందుకు నడవడం లేదనే విషయాలు తెలుసుకుని, ఆ స్కీమ్స్ అన్నీ సంపూర్తిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్వరలోనే సమా ధానం పంపిస్తాను. జిల్లా శాసన సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా వారు అడిగారు. తప్పని సరిగా ఏర్పాటు చేస్తాను.

ఉ.11.20

శ్రీ ఎన్. జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, నిన్ననే ప్రధానమంత్రిగారి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన న్యాయమూర్తుల సమావేశం జరిగింది. చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను వెంటనే విచారణచేయాలి, త్వరగా చర్యలు తీసుకోవాలి, అటు ప్రభుత్వం, ఇటు న్యాయస్థానాలు కలసి పట్టించుకోవాలని, బహుశా గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం చెబుతున్నది మరలా ఇంకొకసారి చెప్పుకోవటం జరిగింది. మన రాష్ట్రంలోనే, నాకు తెలిసి, హైకోర్ట్‌లో 11 మంది న్యాయమూర్తుల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈమధ్య కాలంలో ఏమైనా భర్తీచేశారేమో నాకు తెలియదు. జిల్లా లేక సబార్డినేట్ కోర్టులలో 92 న్యాయమూర్తుల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 926 స్థానాలు ఉండగా వాటిలో నాకు తెలిసినంతవరకు 834 మాత్రమే భర్తీ అయ్యాయి. దేశం మొత్తంలో కన్‌జ్యూమర్ కోర్టులనే ఒక చక్కటి చట్టం అమలవుతున్నది. రాష్ట్రంలో దాదాపు ప్రతి కన్‌జ్యూమర్ కోర్ట్‌లో ఖాళీలు ఉన్నాయి. సగటున లక్ష జనాభాకు ఒక కోర్ట్ కూడా రాష్ట్రంలో లేదు. కొన్ని మన చేతుల్లోనే ఉన్నాయి. కొన్ని ప్రత్యేక చట్టాలక్రింద ప్రత్యేక కోర్టులు పెట్టే అవకాశం ఉన్నది. ఉదాహరణకు అవినీతి నిరోధక కోర్టు. జిల్లాకు ఒకటి పెట్టవచ్చు లేదా నగరానికి నాలుగైదు పెట్టవచ్చు. గుజరాత్ ఈమధ్య కాలంలో ఒక పద్ధతిని ప్రవేశపెట్టారు. సాయంత్రం కోర్ట్‌లు పెట్టటం, కోర్ట్‌ల పనివేళలను ఒక గంట లేక అరగంట పెంచటం జరిగింది. హైకోర్ట్‌తో కూర్చుని నిర్ణయం చేశారు. ఈ పనులన్నీ మన రాష్ట్రంలో కూడా చేపట్టవచ్చు. మన రాష్ట్రంలో 10 లక్షలకు పైచిలుకు కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. ఇంకా కోర్టులకు రానటువంటి లక్షలాది కేసులు ఉన్నాయి. సత్వరమే ఈ పనులు చేపట్టవలసినదిగా ముఖ్యమంత్రిగారిని, న్యాయశాఖామంత్రిగారిని, కన్‌జ్యూమర్‌శాఖామంత్రిగారిని, డబ్బులు ఇవ్వవలసినది ఆర్థికశాఖామంత్రిగారు కాబట్టి వారిని కూడా కోరుతున్నాను. మొన్న క్వశ్చన్ అవర్ సందర్భంగా చర్చకు వచ్చింది. గ్రామీణ న్యాయస్థానాలు కూడా ఏర్పాటుచేస్తే మన రాష్ట్రంలో న్యాయం జరుగుతుంది. ఆ పని సత్వరమే చేపట్టాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. త్వరలోనే సమాధానం పంపిస్తాను.

శ్రీమతి ఎస్. జయమణి(పార్వతీపురం): అధ్యక్షా, ఈ సభలో మహిళా సోదరీమణులకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించి ఈ పవిత్రమైన హౌస్‌లో ప్రజల సమస్యలు మొట్టమొదటిసారిగా ప్రస్తావించే అవకాశం కల్పించిన మా నాయకుడు, పూజ్యులు, గౌరవనీయులైన ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి నమస్కారాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలంలో స్వతంత్ర్యవలస అనే గ్రామం ఉన్నది. ఆ గ్రామంలో ఒక భారీ మంచినీటి పథకం పైలెట్ ప్రాజెక్ట్‌గా టేకప్ చేయటం జరిగింది. రూ.9 కోట్ల అంచనాతో దీనిని చేపట్టటం జరిగింది. దీనిద్వారా 25 నుండి 30 గ్రామాలకు మంచినీరు అందాలి. అయితే రూ.3 కోట్లు మాత్రమే శాంక్షన్ ఇవ్వటంవలన 10 గ్రామాలకు మాత్రమే మంచినీరు అందించగలుగుతున్నారు. మిగిలిన 20 గ్రామాలకు మంచినీరు అందటంలేదు. మీద్వారా రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను. మిగిలిన రూ.6 కోట్లు శాంక్షన్‌చేసినట్లయితే 20 గ్రామాలకు మంచినీటి సరఫరా చేయవచ్చు. ఎప్పటిలోగా ఈ రూ.6 కోట్లు శాంక్షన్‌చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా పార్వతీపురం అర్బన్ మరియు రూరల్ ఏరియాలకు కూడా ఈ స్కీమ్ తక్షణమే ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, త్వరలోనే సమాధానం పంపిస్తాను.

శ్రీమతి జయసుధకపూర్(సికింద్రాబాద్): అధ్యక్షా, నా నియోజకవర్గం సికింద్రాబాద్‌లో అడ్డగుట్ట అనే స్లమ్ ఉన్నది. ఆసియాలోనే సెకండ్ లార్జెస్ట్ స్లమ్ అది. సుమారు 1 లక్షా 50 వేలమంది ఇక్కడ నివసిస్తున్నారు. ఒక డాక్టర్, ఒక నర్స్‌తో ఇక్కడ ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ఉన్నది. ఇది సరిపోవటంలేదనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ 10-01-08లో 1000 స్క్వేర్ యార్డ్స్‌లో అర్బన్ హెల్త్ సెంటర్‌ను కట్టటానికి 2 కోట్ల 22 లక్షల యు.సి.డి. ఫండ్స్ కేటాయిస్తూ జి.ఓ.ఎమ్.ఎస్. నంబర్.16ను పాస్ చేయటం జరిగింది. అయితే వర్క్ ఇప్పటివరకు స్టార్ట్ కాలేదు. ఈ అడ్డగుట్ట దగ్గరలో మరో 16 స్లమ్స్ ఉన్నాయి. ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ఇంతవరకు స్టార్ట్ కాలేదు కాబట్టి దానిని అప్‌గ్రేడ్‌చేసి 50 బెడెడ్ గవర్నమెంట్ హాస్పటల్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, సంబంధిత అధికారులతో మాట్లాడి జవాబు పంపిస్తాను.

శ్రీ పి. రామాంజనేయులు(భీమవరం): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా శాసనసభలో అడుగుపెట్టే అవకాశం ఇచ్చిన మా నియోజకవర్గ పెద్దలకు, సభ్యులకు, ప్రజలకు, అదేవిధంగా మొట్టమొదటసారి మాట్లాడే అవకాశం ఇచ్చిన తమకు, ముఖ్యమంత్రిగారికి, శాసనసభ సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. పశ్చిమ గోదావరి జిల్లాలో అందమైన పట్టణంగా పేరుపొంది 2 లక్షల జనాభాతో, 6 ఇంజనీరింగ్ కాలేజ్‌లతో, ఒక డెంటల్ కాలేజ్‌తో ఎంతో అభివృద్ధి చెందుతున్న పట్టణం, ఆక్వారంగంలో ప్రధానమైన స్థానంలో ఉన్న భీమవరం పట్టణంలో చాలా పెద్ద సమస్య ఉన్నది. మురుగునీటి పారుదల అక్కడ లేదు. ఏ డ్రెయిన్‌లోను మురుగునీటి పారుదల జరగదు. అన్నీ స్టాగ్నేటెడ్ డ్రెయిన్స్. భీమవరంనుండి 4 డ్రెయిన్స్ పాస్ అవుతున్నాయి. ఈ మురుగునీరు బయటకు వెళ్లకపోవటంవలన ఈ పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఈ పట్టణానికి చాలా మంచి చరిత్ర ఉన్నది. పంచారామాలలో ఒకటిగా భాసిల్లుతున్న శ్రీ సోమేశ్వరాలయం, శ్రీ జనార్ధనస్వామివారి గుడి ఇక్కడ ఉన్నది. రాష్ట్ర దేవాదాయశాఖకు చెందిన దేవాలయాలలో హయ్యస్ట్ రెవెన్యూ జనరేట్‌చేసే మావుళ్లమ్మ దేవాలయం ఇక్కడ ఉన్నది. ఇటువంటి పట్టణాన్ని పట్టిపీడిస్తున్న చాలా పెద్ద సమస్య ఈ మురుగునీటి సమస్య. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్. ఇది చేస్తే తప్ప వేరే మార్గంలో ఈ మురుగునీరు బయటకు వెళ్లే అవకాశమే లేదు. ఆక్వా రంగంనుండి గతంలో ఒకసారి కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి రూ.50 కోట్లు మంజూరుచేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, త్వరలోనే సమాధానం పంపిస్తాను.

శ్రీ పి. రాములు(అచ్చంపేట): అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం జున్నుకుంట గ్రామానికి సంబంధించిన 17 ఎకరాలను 2003 సంవత్సరంలో రూ.35 లక్షలతో సేకరించి అక్కడ లెదర్‌పార్క్ నిర్మాణం చేయటం జరిగింది. 150 మందిని సెలెక్ట్‌చేసి తమిళనాడులో దానికి సంబంధించిన ట్రైనింగ్ ఇప్పించటం జరిగింది. దానిద్వారా నియోజకవర్గంలోని అయిదు, ఆరు వేలమంది చర్మకారులకు ఉపాథి అవకాశాలు లభిస్తాయనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టటం జరిగింది. కాని ఈనాడు అక్కడ నెలకొని ఉన్న పరిస్థితి చూస్తే , అక్కడ యంత్రాలన్నీ పూర్తిగా చెడిపోయాయి, పట్టించుకునే నాథుడే లేడు. శిక్షణా కేంద్రం శిథిలావస్థలో ఉంది. అయిదారు వేలమందికి ఉపాథి కల్పించాలనే సదుద్దేశ్యంతోనే ఆనాడు 17 ఎకరాల భూమి సేకరించటం జరిగింది. ఈనాడు అక్కడ ధర్నాలు చేస్తున్నారు.

**ఉ. 11.30**

వాళ్లు అక్కడ ఎన్నోసార్లు ధర్నాలు కూడా చేయడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తేవడం జరిగింది. దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే మూత పడ్డ ఈ లెదర్ పార్కును వెంటనే పునరుద్ధరించి ఆ ప్రాంతంలోని దళితులైన చర్మకారులకు జీవనోపాధిని కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. దీనిని జీరో అవర్‌లో ప్రస్తావించారన్న ధోరణిలో కాకుండా దళితులైన అక్కడి చర్మకారుల జీవితాలకు వెలుగు నింపే విధంగా ఆ పేద దళితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. సుభాస్‌చంద్ర బోసుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. త్వరలో వారికి సమాధానం పంపించటం జరుగుతుంది.

MR.SPEAKER: ATea break for Ten minutes.

(The House then adjourned for tea break for 10 minutes at 11.31 A.M.)

(The House was re-assembled at 11.55 AM with the Hon'ble Deputy Speaker in the Chair)

MR. DEPUTY SPEAKER: All the Matters under Rule 344 are postponed.

(The Matters postponed are regarding "Distribution of Old Age and Widow Pensions" and also regarding "Cases against MLA, Kovvuru Constituency".

***PRESENTATION OF DEMANDS FOR GRANTSFOR EXCESS EXPENDITURE FOR THE YEARS 1997-98, 1998-99, 1999-2000, 2000-01, 2001-02, 2002-03 and 2003-04.***

DR. K. ROSHAIAH (MINISTER FOR FINANCE & LEGISLATIVE AFAIRS): Sir, I beg to present:

"The Demands for Grants for Excess Expenditure for the years 1997-98, 1998-99, 1999-2000, 2000-01, 2001-02, 2002-03 and 2003-04."

MR. DEPUTY SPEAKER: Demands presented.

Now, Short Discussion on drought situation in the State including supply of power.

## లఘు చర్చ
## రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితితో పాటు విద్యుచ్ఛక్తి సరఫరా గురించి
## (కొనసాగింపు)

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, కరవు మన రాష్ట్రంలో విలయతాండం చేస్తోంది. వెయ్యి మండలాలలో మనం కరవును చూస్తున్నాం . గత 40 సంవత్సరాల కాలంలో ఇలాంటి కరవు రాలేదని అనేకమంది పెద్దలు చెబుతున్నారు. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో వర్షాలు బాగా వచ్చాయి, పంటలు కూడా బాగానే పండాయి. రెండోసారి అధికారంలోకి రాగానే వర్షాలనేవి ఆగిపోయాయి, కరవు అన్నది మొదలైంది. మూడు మాసాలలో ఇప్పటికే సుమారుగా రాష్ట్ర వ్యాప్తంగా 114 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మా ఒక్క నల్గొండ జిల్లాలోనే 14 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. మూడు మాసాలు కావస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వం కరవుకు గురైన ప్రజలను ఆదుకోవడంలో, వీళ్లకు సహాయపడడంలో పూర్తిగా విఫలమైంది. తర్వాత శాసనసభ సమావేశాలు ప్రారంభమైన దగ్గర నుంచీ మొట్టమొదటగా మనం కరవు మీద చర్చ తీసుకుని, పార్టీలకు అతీతంగా ఈ శాసనసభలో యునానిమస్‌గా ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపించి, మన రాష్ట్రంలో ఏర్పడ్డ కరవును జాతీయ విపత్తుగా పరిగణించి, ఈ రాష్ట్రాన్ని కరవు రాష్ట్రంగా ప్రకటించి కనీసం రూ. 10వేల కోట్లను కేంద్రం నుంచి వచ్చే విధంగా మనమందరమూ పట్టుబట్టి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, ఆ రకమైన ప్రయత్నం చేద్దామంటే, వర్షాలు వస్తాయి, కరవు లేకుండా పోతుందనే భ్రమలో వీళ్లున్నారు. ఒకవేళ ఇప్పుడు వర్షాలు వచ్చినా ఇప్పటికిప్పుడు పంటలు వేసుకోవడం గానీ, పంటలు పండే పరిస్థితి గానీ లేదు. పంట వేసుకునే సీజన్ దాటిపోయింది. ఏదైనా మెట్ట పంట వేసుకోవడానికి మాత్రమే అవకాశం వుంది. రాష్ట్ర మంతటా కరవుకాటకాలతో ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వమే చొరవ తీసుకుని – మా రాష్ట్రం కరవుకు గురైంది కాబట్టి మమ్ములను ఆదుకోవాలని ప్రపంచానికి గానీ, సమాజానికి

గానీ చెప్పడానికి మీరెందుకు నామోషీ పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. మన ఆంధ్రప్రదేశ్ కరవుకు గురైందని చెప్పడానికి మనం నామోషీ పడవలసిన పని లేదు. మీరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, కాలయాపన చేస్తున్నారు. దీని వల్ల అనేక మంది ప్రాణాలు పోతున్నాయి. తాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. తాగునీరు కోసం కిలోమీటర్ల దూరం నడచి వెళ్లి తెచ్చుకోవలసిన పరిస్థితి వుంది. మీరు అనేక రకాలుగా ప్రయోగాలు చేస్తున్నారు. ఈరోజు వ్యవసాయ శాఖా మంత్రి పెద్దలు రఘువీరారెడ్డిగారు రూ. 35 కోట్లు ప్రభుత్వపరంగా ఖర్చు చేసి మేఘమథనం చేయించి, తద్వారా వర్షాలు కురిపిస్తామని చెప్పారు. ఆ మేఘమథనం ఈరోజు ఎక్కడ వుందో, ఎక్కడ జరుగుతోందో, ఎక్కడ చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి కనబడుతోంది. వరుణ దేవుడు మా పార్టీలోనే వున్నారు, మావెనకాలే వున్నారని చెప్పారు . కానీ వరుణ దేవుడు ఈరోజు మీమీద అలిగి కూర్చున్నాడు.

మ.12.00

మానవులైతే పార్టీలు మారతారు కాని దేవుళ్లను కూడా పార్టీల్లలో చేర్చుకునేంత గొప్పవారా మీరు? అందుకని వరుణదేవుడికి కోపం వచ్చింది. మేఘమథ నం ద్వారా వర్షాలు కురిపించలేకపోతున్నారు. రఘువీరారెడ్డిగారిని వరుణదేవుడి దగ్గరికి విమానంలో పంపించి క్షమాపణ చెప్పమనండి. మిమ్ములను పార్టీలో చేర్చుకున్నామని చెప్పినందుకు, దేవుడా మమ్ములను క్షమించండంటే ఆయన కరుణించి వర్షాలు కురిపించే ఏర్పాటు చేస్తాడు. ప్రభుత్వం తరపున వరుణదేవుడికి క్షమాపణ చెబితే తప్ప వర్షాలు వచ్చే పరిస్థితి లేదు. అలా చేయాలని కోరుతున్నాను.

డా.కె.రోశయ్య: మొదట సంతోషం . ఎందుకంటే రంగారెడ్డిగారు దేవుడున్నాడనే విషయం సభలో వ్యక్తం చేశారు. వరుణ దేవుడు మా వైపు ఉన్నాడు కాబట్టి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశం మొత్తం కాని ఇక్కడ కాని మమ్ములను వెళ్లి చక్కదిద్దమన్నారు. అప్పుడప్పుడు ఆగ్రహం వస్తే ఇంకొకరికి అప్పగిస్తాడు. వారు మాత్రం ఎవరి ప్రక్కనో ఉండడం తప్ప వారికి ఆ బాధ్యత అప్పగించడం జరగలేదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: రోశయ్యగారంటే నాకు చాలా గౌరవం . నేను పదకొండు రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేస్తే చావుబ్రతుకులలో ఉంటే రోశయ్యగారు వచ్చి నాకు నిమ్మరసం ఇచ్చి లేపారు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: దేవుడి దగ్గరికి వెళ్లడానికి నేను తయారుగా ఉన్నాను. నేను వెళ్లానో లేదో అని అతనికి అనుమానం కాబట్టి ఆయన కూడా నాతో వస్తే బాగుంటుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: పెద్దలు రోశయ్యగారు కమ్యూనిస్టుల గురించి అప్పుడప్పుడు మా మనస్సు గాయపడే విధంగా మాట్లాడుతున్నారు. మేము త్యాగాలు చేసి మిమ్ములను, వారిని తీసుకువచ్చాము. మేము ఆ విధంగా దెబ్బలు తినడం తప్ప మేమనుభవించిందేమీ లేదు. మాకు స్వార్థం లేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: సబ్జక్ట్ ఈజ్ మోర్ సీరియస్.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః యుపిఎ ప్రభుత్వం రావడానికి మేము త్యాగం చేశాము. మీరు ఇక్కడకు రావడానికి త్యాగాలు చేశాము. మాకు మంత్రి పదవులు, ముఖ్యమంత్రి పదవి కావాలని ఆశించలేదు. మాకు పదవులు కావాలనుకుంటే తెలివిగా డబ్బున్న వారి వైపు, వాపున్న వారి వైపుండేవాళ్లము. మేము దెబ్బలు తింటామని మీకు తెలుసు. దేశం కోసం, ప్రజల కోసం పని చేస్తున్నాము. దయచేసి మమ్ములను కించపరిచే విధంగా మాట్లాడకండి. ఆ విధంగా మాట్లాడేవారు అడ్రస్ లేకుండా పోయారు. మీరుకూడా పోకండి. కమ్యూనిస్ట్ పార్టీ అంటే ఎర్రజెండా.

సువారు 20 లేక 30 సంవత్సరాలకొకసారి సైకిల్ సిస్టమ్‌లో కరువు వస్తుంది. మనకు నలభై లేదా యాభై సంవత్సరాల వయస్సు ఉంది. నలభై, యాభై సంవత్సరాల కాలంలో కొన్ని మండలాలు మినహాయించి రాష్ట్రం మొత్తం కరువు వచ్చిన పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. మనం భయంకరమైన కరువును చూస్తున్నాము. ఐదు సంవత్సరాలుగా పండిన పంటలు ఆ ధాన్యం నిల్వలు మూలుగుతున్నాయి. వాటిని బయటకు తీసి ప్రజానీకానికి సరైన పద్ధతులలో వారికి రేటు ఎక్కువ లేకుండా అమ్మించే ప్రయత్నం చేయాలి. లక్షల టన్నుల ధాన్యం , ఇతర ఆహార ధాన్యాల నిల్వలున్నాయి. వాటన్నిటిని పందికొక్కులు తింటుంటే వాటిని బయటకు తీసి కరువుకు గురైన వారికి అందించాలి. ఆ విధంగా నిర్ణయం తీసుకోవాలి.

రాష్ట్రం మొత్తం 80 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ పంట వేయవలసి ఉంటే 40 లక్షల హెక్టార్సులో మాత్రమే పంట వేశారు. దానిలో 30 లక్షల టన్నుల పంట ఎండిపోయింది. 10 లక్షల హెక్టార్సులో పంట మాత్రమే బోర్ల క్రింద, బావుల క్రింద మిగిలి ఉంది. వరి పంట 30 లక్షల హెక్టార్సులో వేయవలసి ఉంటే 7 లక్షల హెక్టార్సులో మాత్రమే వేశారు. అది చాలా చోట్ల ఎండిపోయే పరిస్థితి చూస్తున్నాము. బత్తాయి మూడున్నర లక్షల ఎకరాలలో ఉంది. ఇప్పటికి లక్షల ఎకరాల తోట ఎండిపోయింది. ఈ రోజు బత్తాయి రైతులు ఎండిపోయిన చెట్లను అసెంబ్లీకి చూపించాలని తీసుకురావడం జరిగింది. వాటి వయస్సు 15 నుండి 20 సంవత్సరాల వయస్సుంటుంది. ఒక్కో ఎకరానికి సుమారు రు.10 లక్షల నుండి రు.15లక్షల వరకు ఆదాయం వస్తుంది. వారంతా అప్పుల పాలయ్యారు. చాలా పెద్దయెత్తున నష్టపోయారు. వారిని ఆదుకోవలసిన అవసరం ఈ ప్రభుత్వం మీద ఉంది. వారు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి. తిరిగి వారు ప్రత్యామ్నాయ పంటలు ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన విత్తనాలు, బ్యాంకు రుణాలు ఇప్పించాలి. అప్పుడే వారిని కాపాడినట్లు అవుతుంది.

రాయలసీమ ప్రాంతంలో వేరుశెనగ 70 శాతం వేయలేకపోయారు. వేసిన దానిలో 20 శాతం పూర్తిగా ఎండిపోవడం జరిగింది. రాష్ట్రం మొత్తం కరువుకాటకాలకు గురై రైతాంగం మొత్తం ఇబ్బంది పడుతుంటే ఆందోళనతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఇప్పటి వరకు మంత్రులుకాని అధికారులుకాని పంటలు ఎండిపోయిన ప్రాంతాలను పర్యటించ లేదు. వ్యవసాయాధికారులు, హార్టికల్చర్ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించే ప్రయత్నం కూడా ఇంతవరకు చేయలేదు. ముఖ్యమంత్రిగారి ప్రకటన చూశాము. రెండవ తేది నుండి జిల్లాల్లో పర్యటిస్తామని అన్నారు. మంత్రులు, అధికారులు వారి జిల్లాల్లో, గ్రామాలలో పర్యటించండి. కష్టాలలో ఉన్నప్పుడు పర్యటిస్తేనే బాగుంటుంది. అందరూ బాగున్నప్పుడు టాటా చెబితే ఎలా? తిండిలేక పంటలు ఎండిపోయి అప్పుల పాలైన ప్రజలకు ధైర్యం చెప్పాలి. నష్టాలు వచ్చినప్పుడు వెళితేనే బాగుంటుంది. వారిని ఆదుకుంటామని చెప్పాలి. యుద్ధ ప్రాతిపదిక పైన

రైతులను రక్షించడానికి వారు ఆత్మహత్యలు చేసుకోకుండా నివారించడానికి కావలసిన చర్యలను చేపట్టవలసిన అవసరం ఉంది.

పశువులు నీళ్లు లేక చనిపోతున్నాయి. వాటిని కబేళాలకు పంపుతున్నారు. పశుసంపద లేకపోతే ఎలా? పాల ఉత్పత్తి విపరీతంగా తగ్గిపోయింది. ఇంతకుముందు 5.5లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అయితే ఇప్పుడు 1.40లక్షల లీటర్లు మాత్రమే పాలు ఉత్పత్తి అవుతున్నాయి. పశు సంపద అంతరించి పోతుందని గమనించాలి. రాబోయే తరంలో మిగలని పరిస్థితి వస్తుంది. అందువల్ల ధరలు పెరుగుతున్నాయి. పశుగ్రాసం అందించండి. పశువులను కాపాడాలి. వాటిని కాపాడితేనే పాల ఉత్పత్తి పెరుగుతుంది. వ్యవసాయానికి ఉపయోగం జరుగుతుంది. పశుగ్రాసానికి సంబంధించి కొద్ది డబ్బు మాత్రమే మంజూరు చేయించారు. అది ఒక్క జిల్లాకు కూడా సరిపోదు.
మ.12.10

ఆ రకంగా కాకుండా పశుగ్రాసాన్ని అందించి పశువులను కాపాడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. నేను ప్రధానంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ఏమిటంటే, నీటి కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకుని, సమస్యలను పరిష్కరించడానికి కావలసిన చర్యలు చేపట్టాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో 23 లక్షల పంప్ సెట్ల క్రింద 40 లక్షల ఎకరాలలో వ్యవసాయం చేయడం జరుగుతుంది. కరవు వచ్చినా కూడా ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల పాటు బోర్లల్లో, బావుల్లో కొంత వాటర్ పెరగడానికి అవకాశం ఉంటుంది. నీటికి అవసరమైన స్ప్రింక్లర్స్, డ్రిప్ పరికరాలను సబ్సిడీ పైన రైతాంగానికి అందజేసినట్లయితే తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించుకోడానికి అవకాశం ఉంటుంది. కూరగాయలు, వాణిజ్య పంటలు ఈ విధంగా రకరకాల పంటలను, ఈ డ్రిప్ సిస్టమ్ ద్వారా తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించుకోడానికి అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయంలో మీరు ఆ రకమైన సహకారం, సబ్సిడీని రైతులకు అందించాలి. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో త్రాగడానికి సరిపడా నీళ్లు ఉన్నాయి. లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి, చెరువులను నింపినట్లయితే కొంతవరకూ త్రాగునీటి సమస్యను, సాగు నీటి సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది. మేము డి.ఆర్.సి మీటింగ్‌లో తీర్మానం చేశాము. ఎస్.ఎల్.బి.సి , ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి, చెరువులను నింపినట్లయితే నల్గొండ జిల్లాలో గ్రౌండ్ వాటర్ పెరగడానికి అవకాశం ఉంటుంది. ప్రకాశం, గుంటూరు, కృష్ణా వంటి జిల్లాలలో కూడా గ్రౌండ్ వాటర్ పెరగడానికి అవకాశం ఉంది. త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి కూడా అవకాశం ఉంది. ప్రాజెక్టులలో ఉన్నటువంటి నీటిని, మంచినీటి కోసం తక్షణమే విడుదల చేసి, త్రాగునీటిని అందించడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అదే విధంగా అన్ని గ్రామాలలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలి. ఇంతకు ముందు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేవాళ్లము. పెద్ద పెద్ద గ్రామాలకు తప్ప చిన్న గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించే పరిస్థితి ఈనాడు కనిపించడం లేదు. దానికి కావలసిన నిధులను కేటాయించాలి. ఇవ్వాళ ఒక బోర్ వేయాలంటే, ఒక పైప్‌లైన్ పెట్టాలంటే, మోటర్ వెయ్యాలంటే, ట్యాంకర్‌ని పెట్టమని కలెక్టర్ గారిని, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులను, స్థానిక సంస్థల అధికారులను అడిగితే డబ్బు లేదంటున్నారు. ఇది వాస్తవం.

అధ్యక్షా, ప్రతి మండలానికి కనీసం తక్షణమే రెండు కోట్ల రూపాయలు కేటాయించి, మంచినీటి సౌకర్యం కోసం కరవు నివారణా చర్యలను చేపట్టడానికి కావలసిన ప్రయత్నాన్ని చేపట్టాలని కోరుతున్నాను. చాలా భయంకరమైన పరిస్థితి ఉంది. అదే విధంగా ప్రతి రైతు కుటుంబానికి ఇరవై అయిదు కేజీల బియ్యాన్ని ఇవ్వాలి. రైతులు కూలీలుగా మారుతున్నారు. వాళ్లు కూలి పని చేయలేక సిగ్గుపడుతూ, పని లేక పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి వస్తుంది. ఈ కరవు పోయేంతవరకూ రైతు కుటుంబాలకు పని, బియ్యం అందించవలసిన అవసరం ఉంది. 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక డిపోల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజానీకానికి అందించవలసిన అవసరం ఉంది. ఆ రకమైనచర్యలు తీసుకోవాలి. గ్రామీణ ఉపాధి హామి పథకం అందరికీ ఉపయోగపడడం లేదు. కొంతమంది జాబ్ కార్డులు తీసుకోలేదు. కొత్తగా జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. ఎంత మంది అయితే, మేము పని లేకుండా వస్తులుంటున్నాము, మాకు పని కల్పించండి అని ముందుకు వస్తారో, వారికి జాబ్ కార్డులు ఇచ్చి, పని చేయించాలని కోరుతున్నాను. కార్డులున్న వాళ్లకి పని కల్పిస్తున్నారు తప్ప కొత్తగా కార్డులివ్వడానికి ముందుకు రావడం లేదు. పోస్టాఫీసులలో కూడా కొంత డిలే అవుతుంది. దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఇరవై, ముప్పై రోజులకు పేమెంట్స్ ఇస్తున్నారు. వారానికి ఒకసారి పేమెంట్స్ జరపకపోతే వారు ఏ విధంగా బ్రతకగలుగుతారు? జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్నటువంటి కూలీలకు రెగ్యులర్‌గా పేమెంట్ జరిపించేలా చూడాలి కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జె. రంగారెడ్డి: ఆ రకమైన సహాయం చేయడం వల్ల ప్రజలను ఆదుకోడానికి అవకాశం ఉంటుంది. దయచేసి గొప్పలకు పోవలసిన పని లేదు. నమోషీగా ఫీల్ కావలసిన పనిలేదు. ఈ సమావేశాలలో తీర్మానాన్ని ప్రవేశపెట్టండి. మన రాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి, కరవు రాష్ట్రంగా ప్రకటించాలని తీర్మానం చేయండి. యునానిమస్‌గా తీర్మాన్నాన్ని ఆమోదిద్దాము. ఆ రకంగా కేంద్రానికి పంపించాలి. కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి పది వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని తీసుకొచ్చి, ప్రతి మండలానికి రెండు కోట్ల రూపాయలను అందించి, కరవుకు గురైన రైతాంగాన్ని, పేద ప్రజలను, కార్మికులను, వ్యవసాయదారులను ఆదుకోవాలని, త్రాగునీటి సమస్యలను పరిష్కరించడానికి కావలసిన అవసరం ఉంది. రోశయ్య గారు, మిగతా పెద్దలు పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వాళ్లు ఈ కరవు సమస్య పైన అందరం ఏకమై పోరాటం చెయ్యాలి. అన్ని పార్టీల వారికి డిల్లీకి తీసుకెళ్లండి. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి నిధులు తెచ్చుకోవాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Please sit down.

శ్రీ జె. రంగారెడ్డి: మీరు వచ్చారంటేనే నాకు భయం వేస్తుంది సార్.

MR. DEPUTY SPEAKER: I am doing my job. మీరు భయపడవలసిన అవసరం లేదు. We have to run the House. ఇంకా చాలా బిజినెస్ ఉంది. మిగతా సభ్యులు కూడా మాట్లాడాలి. మీకు కేటాయించిన టైం ప్రకారం నేను రిమైండ్ చేశాను.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపించండి. కేంద్రప్రభుత్వంలో మీకు పలుకుబడి ఎక్కువగా ఉంది. ముప్పై మూడు మంది సభ్యులు ఇక్కడి నుండి ఎన్నికయ్యారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడంలో తప్పు ఏముంది? అందరం కలిసి ప్రయత్నం చేద్దాం. కరవు నివారణా చర్యలను చేపట్టడంలో, ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నిర్లక్ష్యం చేస్తుంది. ఈ పరిస్థితిని కొనసాగించకుండా, యుద్ధప్రాతిపధికన తగ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, ఒక పక్క ఆర్థికమాంద్యం దేశాన్ని కుదేలు చేస్తుంటే మరొక పక్క దేశంలో చాలా ప్రాంతాలలో కరవు ఉంది. మన రాష్ట్రంలో 21 జిల్లాలలో దుర్భిక్షం కలిసి రావడంతో ఒక తీవ్రమైన సంకటం ఈ రాష్ట్రంలో చెలరేగింది. సంక్షోభం అని అనడం లేదు. ఇది పార్టీలకి, పక్షపాతాలకు అతీతమైనటువంటిది. పక్షపాతాలకు అతీతంగా అందరం కలిసి దీనిని ఎదుర్కుందామని నేను మనవిచేస్తున్నాను. వర్షం రావడం మా ప్రతిభ అని అధికార పార్టీవాళ్లు అనుకుంటున్నారు, చెబుతున్నారు, ప్రకటనలు చేసుకుంటున్నారు. వర్షాభావం ప్రభుత్వ వైఫల్యమని ప్రతిపక్షం వాళ్లు అంటున్నారు. ఈ విపరీత ధోరణులు చాలా ప్రమాదకరమైనవి. మూడు రోజులుగా పది, పదకొండు జిల్లాలలో మంచి వర్షం పడింది, పడుతోంది, పడాలని ఆశిద్దాము. మనం సద్వినియోగం చేసుకుంటే ఈ మూడు రోజుల వర్షం విలువ పది వేల కోట్ల రూపాయలు ఉండొచ్చు. వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. కంటిన్‌జెన్సీ ప్లాన్ కాగితం మీద ఉంటుంది. వాస్తవంగా అమలులో చాలా కష్టం అవుతుంది. ఎందుకంటే, దానికి తగ్గ యంత్రాంగం మన దగ్గర లేదు. మనస్సులో మనకు ఆరాటం ఉన్నా కూడా స్పందించే శక్తి మనకు లేదు. ఇది వాస్తవం. వెంటనే స్వల్పకాలిక పంటలని, దుర్భిక్షాన్ని తట్టుకునే పంటలను, కనీసం చెమ్మ వచ్చిన చోట, వర్షం పడిన చోట్ల, వెంటనే దానికోసం కదలకపోయినట్లయితే మనం మళ్లీ మళ్లీ ఇదే మాట్లాడుకుంటాము. వెంటనే స్పందించే శక్తి లేకపోవడం చేత మనం ముప్పై, నలభై ఏళ్ల నుండి ఇదే పాట పాడుతున్నాము. నేను ప్రభుత్వంలో చేరి 29 సంవత్సరాలయ్యింది. చేరిన దగ్గర నుండి కరవు పరిస్థితిలో, సెంట్రల్ టీమ్స్, వాళ్ల దగ్గర డబ్బుల కోసం ఎదురు చూపులు, ఎదో కొంత రిలీఫ్ ఇచ్చారని అనుకోవడం మళ్లీ వచ్చే ఏడాది షరా మామూలే. ఇదంతా దైవాదీనంగా తయారయ్యింది. ఒకే స్పందన, ఒకే భాష, ఒకే చర్య. ముప్పై ఏళ్లగా ఏ మార్పు లేదు. రుతు పవనాలు ఒకప్పుడు బాగుంటాయి, ఒకప్పుడు బాగుండవు. ఇది ఇవ్వాళ కొత్త కాదు. శతాబ్దాల పర్యంతం ఈ రాష్ట్రంలో, దేశంలో మనం చూస్తూనే ఉన్నాము. అయినా ఎల్లకాలం వర్షం సమస్య ఎందుకు వస్తుంది. ఎందుకని వ్యవసాయాన్ని, రుతుపవనాలను, ఆటుపోటులను ఎదుర్కొనే శక్తిని ప్రసాదించే ఏర్పాట్లను చెయ్యలేకపోతున్నాము. దాని మీద దృష్టి పెట్టకుండా మనం కేవలం కంటితుడుపు చర్యలు తీసుకుంటే ఏ విధమైన లాభం లేదు. 1991లో అంతర్జాతీయ పత్రిక ఒక విషయాన్ని ప్రచురించింది. భారతదేశంలో అధికారులు, విధాన నిర్ణేతలు, ప్రభుత్వాలు అందరూ కూర్చొని వ్యవసాయాన్ని మేము నాశనం చేయాలని కుట్ర పన్నినట్లయితే, ఇంతకంటే బాగా చేసుండే వాళ్లు కాదని చెప్పింది. అది కటువైన విమర్శ కావచ్చు. కాని, ఖచ్చితంగా వ్యవసాయాన్ని, గ్రామీణ రంగాన్ని దీర్ఘకాలికంగా బాగు చేయడానికి కావలసిన పథకాలను మనం అమలు చేయలేదు.

మ.12.20

అందుకనే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా గత నలభై, యాభై సంవత్సరాలలో వ్యవసాయాభివృద్ధి కేవలం 2.1 శాతం మాత్రమే సగటున ఈ రాష్ట్రంతో సహా మన దేశంలో ఉంది. దాని పర్యవసానమే ఇది.

పంటలు బాగా పండినపుడు ఆదాయం లేదు. వర్షం లేకపోతే అసలు పంట లేదు. రైతుకు ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే శక్తి లేకుండా నడ్డి విరిచారు. ఆ నేపథ్యంలో ఇవాళ ఇవన్నీ ఆలోచించాలి. వాటిని నివారించేందుకు తాత్కాలిక చర్యలు మనందరికీ తెలుసు. పెద్దలందరూ ఆ విషయాలు మాట్లాడారు. ప్రధానంగా తీసుకోవలసిన చర్యల గురించి నేను ప్రస్తావిస్తాను. ఈలోగా తాత్కాలిక చర్యలను కొన్నింటిని చెబుతాను. మంచినీటి కొరత ఎప్పుడైతే ఉంటుందో అప్పుడు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. గ్రామాలలో గానీ, పట్టణాలలో గానీ ఇవాళ మంచినీటి సరఫరా సరిగాలేదు. మంచినీరు అందుబాటులో ఉన్నా కూడా సురక్షితమైన నీరు సరిగా అందించడంలేదని స్పష్టంగా చెబుతున్నాను. కనీసం రాష్ట్రంలోని తొంభై శాతం గ్రామాలలో సరిగా ఫిల్టరేషన్ గాని, క్లోరినేషన్‌గానీ చేయడంలేదు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలులో కూడా అక్రమాలు, అవకతవకలున్నాయి. రాష్ట్రమంతా కొంటే రెండు, మూడు కోట్ల రూపాయల బ్లీచింగ్ పౌడర్ కొంటాం. దానిలో కూడా లంచాలు మింగడం. దానిలో కూడా అసమర్థత, లోటు. రాష్ట్రంలో ఎక్కడ ఏ గ్రామంలో కూడా సురక్షిత మంచినీటిని అందించలేకపోతున్నాం . కాబట్టి దానిమీద వెంటనే చర్య తీసుకోండి. ముఖ్యంగా చెరువులమీద ఆధారపడే గ్రామాలు మన రాష్ట్రంలో బహుశా వేల సంఖ్యలో ఉన్నాయి.

వ్యాధులు కేవలం మంచినీటివల్లే కాకుండా పౌష్టికాహారలోపం వల్ల కూడా వస్తున్నాయి. అవి మరింత ప్రబలే అవకాశం కూడా ఉంది. ఐసీడీఎస్ పథకాలు మన రాష్ట్రమంతా అమలులో ఉన్నాయి. కాగితాలమీద కొన్ని చోట్ల ఉన్నాయి, వాస్తవంగా కొన్ని చోట్ల ఉన్నాయి. దయచేసి వాటిని సక్రమంగా ఉపయోగించుకోండి. ఈ అంశం కేవలం రెవిన్యూ మంత్రికి, వ్యవసాయ మంత్రికి సంబంధించినదే కాదు. రాష్ట్ర యంత్రాంగం అంతా కూడా కదలాలి. ఇమ్యునైజేషన్ గానీ, పౌష్టికాహార లోపం గానీ సమర్థవంతంగా చేపట్టాలి. మూడవది పశుపోషణకు సంబంధించినది. పశువులకు గడ్డి కొరత ఉన్నట్లయితే ఎన్‌డీడీబీ సహాయం చేస్తుంది. పెద్దఎత్తున దాణాకోసం ఏర్పాట్లు చేయండి. నాల్గవది గతంలో ఎప్పుడూ లేనటువంటి అదృష్టం ఏమిటంటే – గతంలో మేం కలెక్టర్లగా ఉండగా కరవు అంచనా టీంలు కేంద్రం నుంచి రావాలని కోరుకునేవారం. కరవు పేరుతో వందల కోట్లు రాకపోయినా పదుల కోట్ల రూపాయలు వస్తాయని దొంగ లెక్కలు కూడా రాసే ప్రయత్నాలు చేసేవారం . ఈవేళ అది అక్కరలేదు. జాతీయ ఉపాధి హామీ పథకం అమలులోకి రావడంతో వేలాది కోట్ల రూపాయలు మన రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చాయి. ఆర్థిక శాఖమంత్రిగారు చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు ఏడు వేల కోట్ల రూపాయలు మన రాష్ట్రానికి ఈ పథకం కింద వచ్చే అవకాశముంది. బహుశా తొమ్మిది వేల కోట్ల రూపాయలవరకు రావచ్చు. బహుశా మండలానికి సుమారుగా పదికోట్ల రూపాయలు రావచ్చు. మనకు ఆ నిధులను సద్వినియోగం చేసే శక్తి ఉంది. నిధులను ఖర్చు చేయడమే కానీ ఉపాధి హామీతో వనరులను ఏర్పాటుచేయడంతోబాటు దీర్ఘకాలికంగా దుర్భిక్షాన్ని తట్టుకునే ఏర్పాటు చేయడంలో శ్రద్ధ లేదు. తెలంగాణ ప్రాంతంలో చూస్తే సగటు వర్షపాతం 900 మి.మీ. ఆ నీటిని సద్వినియోగం చేసుకుంటే అనగా చెరువులు గానీ, ఇతర భూసార పరిరక్షణ చర్యలు గానీ, నీరు ఇంకడంకోసం చర్యలు చేపడితే అసలు దుర్భిక్షం రాకూడదు. కానీ ప్రతి సంవత్సరం తెలంగాణలో దుర్భిక్షమే. అలాగే రాయలసీమలో, ప్రధానంగా కోస్తా మెట్ట ప్రాంతాలలో వాటర్‌షెడ్‌లను ఈ నిధులతో చాలా పెద్దఎత్తున చేపట్టాల్సిన అవసరముంది. అందుకోసం కొన్ని నిబంధనలను సడలించాలి. రైతుల పొలాల్లో డ్రౌట్ ప్రూఫింగ్ వర్క్స్ చేసేందుకు వీలుగా నిబంధనలను సడలించాలి. అలాగే నవంబర్ నెలలో రాష్ట్రంలో పెద్దఎత్తున వర్షాలు వచ్చి, కల్లాలలోని ధాన్యం తడిసి రంగు మారితే ఆ ధాన్యాన్ని సేకరించాలని ఎఫ్‌సీఐకి ఒక డెలిగేషన్‌ను కోరతాం . ఇక్కడ చర్చ కూడా మొదలుపెడతాం . రెయిజ్డ్ ప్లాట్‌ఫాం కల్లాలు కావాలి. ఈ చట్టంలో అందుకు కావలసిన ఏర్పాటు చేయాలి.

కోస్తా ప్రాంతంలోని తీర ప్రాంత గ్రామాల్లో బెస్తవారు చేపలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. సముద్రతీరంలో వారికి చేపలు దొరకడంలేదు. మెకనైజ్డ్ బోట్ల వలన బెస్తవారికి చేపలు దొరకడంలేదు. ఎస్ట్యువరీస్, చిన్న డ్రైయిన్లు, చిన్న నదులలో ఇసుకమేటలు వేసి నీరు లేకపోవడంతో ఎస్ట్యువరీస్ పూర్తిగా ఎండిపోయినాయి. చేపలు గుడ్లు పెట్టేది ఆ ప్రాంతంలోనే. బెస్తవారందరికీ ఉపాధి దొరకాలంటే జాతీయ ఉపాధి హామీ పథకంకింద ఆయా ప్రాంతాల్లో పూడికలు తీయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అట్లాగే మ్యాంగ్రోవ్స్ విషయానికి వస్తే ఫ్యూయల్స్ పేరుతో మన రాష్ట్రంలో పెద్దఎత్తున కొట్టివేసి పవర్‌ప్లాంట్స్‌కు ఇంధనంగా వినియోగిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఇటువంటి పవర్ ప్లాంట్లనుంచి ఎంత విద్యుదుత్పత్తి అవుతుందో నాకు తెలియదు గానీ దానివలన ఎంతో కీలకమైన మ్యాంగ్రోవ్స్ అంతరించిపోతున్నాయి. దానివలన మత్స్య సంపద కూడా తగ్గిపోతుంది. బెస్తవారు ఇబ్బందులనెదుర్కొంటున్నారు. మ్యాంగ్రోవ్స్ నాటడం కూడా ఈ పథకంలో భాగంగా చేపట్టండి. ఎస్ట్యువరీస్‌లో పూడికలు తీయడం, మ్యాంగ్రోవ్స్ నాటడం చేపట్టినట్లయితే చేపలు కోస్తా ప్రాంతంలో విరివిగా లభ్యమవుతాయి. ఇవన్నీ చేయాలంటే కాస్త విజ్ఞత కావాలి, దూరదృష్టి కావాలి, అవగాహన కూడా కావాలి.

విద్యుత్ విధానం గురించి చాలా స్పష్టంగా చెబుతున్నాను. మన రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ విధానం కేవలం జనాకర్షణ కోసం, ఓట్ల వేట కోసం తప్ప, వ్యవసాయాన్ని బాగుచేయడంకోసం, దీర్ఘకాలికంగా భూగర్భ జలాలను కాపాడడంకోసం కాదు. ఈ మాట వాస్తవం . అక్కడ కూర్చున్నవారందరికీ ఈ విషయం తెలుసు. కానీ పైకి చెప్పే సాహసం లేదు. మెట్ట ప్రాంతంలో ఒక రైతుకు డబ్బు పెట్టగల శక్తి ఉంటే ఉచిత విద్యుత్ ఉంది కాబట్టి వందల మీటర్ల లోతుకు బోరుబావులు తవ్వి నీరు వెలికితీస్తున్నారు. దానితో పక్కనున్న రైతు బావులు ఎండిపోతున్నాయి. వచ్చిన నీటిని కూడా నీరెక్కువ అవసరమైన పంటలు అనగా వరి, చెరకు, అరటి లాంటి పంటలు వేసి ఎక్కువ నీరు ఉపయోగిస్తున్నారు కానీ తక్కువ నీరు కావలసిన ఆరుతడి పంటలు వేయడంలేదు. రాష్ట్రాన్ని డిజర్టిఫికేషన్ వైపుకు ఎడారివైపుకు నడిపిస్తున్నారు. ఈ విషయమై అందరూ దయచేసి ఆలోచించండి.

రేషన్ షాపులో చాలా పెద్దఎత్తున కార్డులున్నాయి. ఇంకా కార్డులు అందవలసిన నిరుపేదలు చాలా మంది ఉన్నారు. వారందరికీ కార్డులు అందించే ఏర్పాట్లు చేయండి. అలాగే పెన్షన్లు అందనివారు కూడా ఉన్నారు. ఎక్కడికెళ్లినా మనకు కనిపిస్తున్నారు. ఇక మద్యం సంగతి. మనకు దుర్భిక్షం వచ్చినపుడు, ఆదాయం తగ్గినపుడు ఉన్న కాస్త డబ్బు తాగుడుకు ఖర్చుపెడితే కుటుంబాలు పూర్తిగా నాశనమవుతాయి. రోశయ్యగారు వింటారు, సానుభూతి వ్యక్తం చేస్తారు కానీ బడ్జెట్ చూసిన తరువాత వెనక్కు జారుకుంటారు. అయ్యా, ఈ బెల్టు షాపుల విషయంలో ఎంత కాలం తాత్సారం చేస్తాం? దీర్ఘకాలిక చర్యలు చాలా కీలకమైనవి.

అధ్యక్షా, మన రోశయ్య గారు చాలా గడుసుగా మాట్లాడుతూ వరుణయాగం మేం చేయలేదు, తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించారని చెప్పారు. సాంకేతికంగా వస్తే అధికారికమైన అనుమతితోనో లేదా స్పాన్సర్‌షిప్‌తోనే చేశారు. అది మీకు తెలుసు, నాకూ తెలుసు. లేకపోతే ఈ వరుణ యాగంతో ఈ రాష్ట్రం బాగుపడుతుందా? రాష్ట్ర ప్రభుత్వం ఈవిధంగా మూఢనమ్మకాలు పెంచకూడదు. అదే కరెక్ట్ అయినట్లయితే రేపు పొద్దున రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు కాబట్టి వనరులు సమకూరడంలేదు కాబట్టి లక్ష్మీ యాగం చేస్తే రోశయ్యగారూ, మీకు ఏవిధమైన ఇబ్బంది ఉండదు. పన్నులు కూడా పెంచనక్కరలేదు. వేల కోట్ల రూపాయలు

వస్తాయి. రాష్ట్రంలో విద్య అధ్వాన్నంగా ఉందని, విద్య కావాలంటే రేపు పొద్దున నుంచి ప్రభుత్వం సరస్వతీ యాగం నిర్వహిస్తే మిత్రులు మాణిక్య వరప్రసాదరావుకు పని ఉండనక్కరలేదు. మనం దీర్ఘకాలిక చర్యలు చిత్తశుద్ధితో చేపట్టకుండా తమాషాలు, జిమ్మిక్కులతో ప్రజలను మభ్యపెట్టడంకోసం చేస్తున్నాం, ప్రజలను మోసం చేస్తున్నాం.

వ్యవసాయంలో ఎక్స్‌టెన్షన్ ఎక్కడ ఉంది? వర్షం కురిసిన తరువాత స్వల్పకాలిక పంటలు వేద్దామంటే అందుకు కావలసిన యంత్రాంగం మనవద్ద ఉందా? మనల్ని మనం మోసం చేసుకుంటున్నాం. నేను వ్యవసాయ శాఖమంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి గ్రామంలోనూ సంక్షోభాన్ని అవకాశంగా మలచుకోండి. పాల్ రూమర్ ఒక మాట చెప్పారు. A crisis is terrible think to waste a crises. A crisis must be an opportunity. దయచేసి సంక్షోభాన్ని అవకాశంగా మలచుకోండి. ప్రతి గ్రామంలో అగ్రి క్లినిక్‌లు పెట్టండి. అక్కడే భూసారాన్ని పరీక్షించడం, కంప్యూటర్‌లో పంటలను నమోదుచేసి, ఆ పొలంలో ఏ పంట వేయాలో రైతుకు అవగాహన కలిగించడం, మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, వినిమయాలను అనగా రైతుకు అవసరమైన విత్తనాలు, పురుగుమందులను, ఎరువులను ఆయా గ్రామంలోనే అందచేసే ఏర్పాట్లు చేయడం, రైతుకు కావాల్సిన సాంకేతిక విజ్ఞానాన్ని అందించడం లాంటి చర్యలు తీసుకోవాలి. ఈ ఏర్పాట్లు చేయడానికి పెద్ద ఖర్చు కాదు. కానీ చిత్తశుద్ధితో వ్యవస్థాగత ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

నీటిపారుదల సౌకర్యంకోసం ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నామని అంటున్నాం కానీ ఆ పథకాల ప్రయోజనం ఏమేరకు ఉందో చూసుకోకుండా కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ లేకుండా ఇష్టం వచ్చినట్లు చేస్తున్నాం. ఈ విషయాన్ని నేను బడ్జెట్ ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పాను. మీ అందరికీ ఆ విషయం తెలుసు. భవిష్యత్తులో ముప్పై సంవత్సరాల తర్వాత ఏమి జరుగుతుందో, మనకు ఏమి పోయింది అనుకుంటూ ఆత్మ వంచన చేసుకుంటున్నాం. దయచేసి నిధులను సద్వినియోగం చేయండి. ప్రత్యామ్నాయ ప్రాజెక్టులను, పథకాలను చేపట్టండి.

హరిత విప్లవం మన దేశంలో కానీ, మన రాష్ట్రంలో కానీ కేవలం పల్లపు భూముల్లో పల్లపు పంటలను తప్ప మెట్ట ప్రాంతాన్ని, మెట్ట ప్రాంతంలోని పంటలను అసలు తాకలేదు. రెండవ హరిత విప్లవం గురించి చాలా కాలంగా మాట్లాడుతున్నాం. మెట్ట ప్రాంతాల్లో హరిత విప్లవం గురించి చాలా స్పష్టమైన, పటిష్టమైన దీర్ఘకాలిక చర్యలు కావాలి. విద్యుత్ సంగతి ఇందాక చెప్పాను. ఈలోగా చేయగలిగిన పనులు ఉన్నాయి. విద్యుత్ విధానాన్ని మార్చే ధైర్యం మీకు రాజకీయంగా లేకపోయినా, వోల్టేజి హెచ్చుతగ్గులను ఆపవచ్చు. ఇరవై నాలుగు గంటలూ ప్రతి గ్రామంలో విద్యుత్ అందించే ఏర్పాటు చేసినట్లయితే గ్రామాలనుంచి పట్టణాలకు, నగరాలకు వలసలు తగ్గుతాయి. వ్యవసాయమే కాకుండా వ్యవసాయేతర వనరులమీద రైతులు ఆధారపడినపుడు దుర్భిక్షం వచ్చినపుడు క్షామంబారిన పడకుండా బతికి బట్టకట్టే అవకాశం ఉంటుంది.

మ.12.30

అధ్యక్షా, రెండు నిమిషాల్లో ముగిస్తాను. పాడి పరిశ్రమ విషయానికొస్తే, ఈ రాష్ట్రంలో వర్షపాతం సరిగ్గా ఉన్నా లేకున్నా, పంటలు పండినా పండకున్నా లక్షలాది మంది రైతులను రక్షిసోంది పాడి పరిశ్రమ. నేను చాలా నిర్దుష్టమైన ఆరోపణ చేస్తున్నాను. ఈ పాడి పరిశ్రమను బాగు చేసేది లేకపోయినా ఈ ప్రభుత్వం పాడి

పరిశ్రమను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నది. నేను దృష్టాంతాలను ఇస్తున్నాను. రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా కడప జిల్లా, ప్రతిపక్ష నాయకుడి సొంత జిల్లా చిత్తూరు జిల్లా, ఈ రెండు జిల్లాల్లో ఉన్న సహకార డెయిరీలు 64 చట్టం క్రింద ఉన్నాయి. రెండూ జిల్లాల్లో ఈ డెయిరీలు మూతపడ్డాయి. ఒక్క లీటరు పాలు కూడా సేకరించడం లేదు. మిగతా డెయిరీలన్నీ కూడా, మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ గారికి కూడా తెలుసు. గతంలో చేసారు వారు. మిగతా డెయిరీలన్నీ కూడా 95 చట్టం, మ్యాక్స్ చట్టం క్రింద ఉన్నాయి. అన్నీ చోట్ల లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నారు. మనమేం చేశాం, రైతులు సొంతంగా నడుపుకుంటే లాభం లేదు. మన రాజకీయ ప్రయోజనాలు కావాలని చెప్పి మన వేళ్లు పెట్టాలంటే, జోక్యం చేసుకోవాలంటే పాత చట్టం కావాలని అర్ధరాత్రి కలం పోటుతో కలెక్టర్ల చేతికి అప్పగించాం. ఉద్యోగుల చేతికి అప్పగించాం. ఇవాళ రైతులకు, ప్రభుత్వానికి మధ్య సుప్రీంకోర్టులో యుద్ధం నడుస్తున్నది. ఇదా పాడి పరిశ్రమను బాగుచేసే తీరు? ఇదా విధానాలను రూపకల్పన చేసే తీరు? ఖచ్చితంగా వ్యవసాయాన్ని, పాడి పరిశ్రమను నాశనం చేయటం కోసం ప్రభుత్వం తెలిసో, తెలియకో కంకణం కట్టుకున్నది. ఇప్పటికైనా ఈ చెత్త చర్యలను విరమించండి. ఇప్పటికైనా ఈ రైతుల కోసం వారి చేతుల్లో.... చేతనైతే వారికి సాయం చేయండి. కానీ నాశనం చేయబోకండి.

ఇక పంచాయతీలకు నిధులివ్వండి. మీరు పంచాయతీలకు నిధులిచ్చినట్లైతే ఆ ఊరిలో మంచి నీళ్లు గానీ, ఆ ఊరిలో ఇతర అవసరాలు గానీ, ఆ ఊరిలో పనులు గానీ తేలిగ్గా అవుతాయి. దయచేసి ఏ పంచాయతీకి ఆ పంచాయతీకి ఇక్కణ్ణించి కాకుండా అక్కడ ఇచ్చేయండి. వలసల నిరోధం కోసం పెట్టుబడులను ప్రధానంగా స్థానికంగా పెట్టి అక్కడే వ్యవసాయేతర పనుల్లో కూడా వారికి ఉపాధి కలిగే ఏర్పాట్లు చేయండి. ముఖ్యంగా మార్కెట్లను రైతుల చేతుల్లో పెట్టండి. దాంట్లో వచ్చినప్పుడు కనీసం వారికి అధిక ఆదాయం వచ్చి వాల్యు ఎడిషన్ జరిగి ఆ పరిశ్రమ ద్వారా బాగుపడే అవకాశం ఉంటుంది.

ఇక టెనెన్సీ చట్టం. ఈవేళ వ్యవసాయంలో వర్షం పడ్డప్పుడన్నా కాస్త పెట్టుబడి పెడదామనుకున్నా కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. ఎందుకంటే పెట్టుబడి పెట్టాలంటే భూమి ఉండాలి. భూమి ఉండాలంటే కౌలుకు తీసుకోవాలి. కౌలు గనుక నమోదు అయినట్లైతే ఇక సొంతదారీ హక్కులు పోయినట్లే. కాబట్టి రాష్ట్రంలో నాకు తెలిసి వంద కౌళ్లు కూడా నమోదు కావడం లేదు. మొన్న మంత్రి గారు చెబుతున్నారు. 2 లక్షల 50 వేల మంది కౌలుదార్లకు ఈసారి అప్పులిద్దామంటున్నారు. కౌలుదారని కాగితం మీద ఎక్కడా లేదు. రాష్ట్రంలో వంద కూడా లేవు. ఈ బలమైన చట్టం అమలు కానిది తీసివేసి ఈచట్టాన్ని పరిమితమైన హక్కులు కౌలుదార్లకు వచ్చేట్లుగా మీరు సవరించండి. అప్పుడు సమర్థులైన వాళ్లు పెట్టుబడి పెట్టి వ్యవసాయంలో అవకాశం ఉన్నప్పుడు ఎక్కువ లాభాలు ఆర్జించే ఏర్పాట్లు చేస్తారు. భూమి ఉన్న వాళ్లకు హక్కు పోకుండా ఉంటుంది. ఎప్పుడన్నా భూమి తీసుకునే హక్కు ఉంటుంది. వ్యవసాయం బాగుపడుతుంది. వ్యవసాయంలో సమర్థుల పెట్టుబడి లేకుండా వ్యవసాయ రంగాన్ని మీరు బాగు చేయలేరు. ఉపాధిలో శిక్షణకు జాతీయ స్థాయిలో పెద్దయెత్తున పథకాలు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు కనీసం 10 లక్షల మందికి శిక్షణ ఏర్పాట్లు చేయండి. బ్రతగ్గలమనే విశ్వాసం వారికి కలుగుతుంది. మత్స్య పరిశ్రమ గురించి ఇందాక కొన్ని అంశాలు చెప్పాను. ఇంక నేను లోతుగా వెళ్లను.

చివరగా నేను మనవి చేసేది ఈ ప్రభుత్వంలో ఒక ధోరణి కనిపిస్తున్నది. నేను చాలా జాగ్రత్తగా, నిశితంగా గమనించి చెబుతున్నాను. కోపంతో కాదు, ద్వేషంతో కాదు. మేము అన్నీ చేసేశాం, ఇక మేము ఏమీ

చేయక్కరలేదు. మాకంటే ఇంక చేసేవాళ్లు ఎవ్వరూ లేరు. మేము చాలా గొప్పవాళ్లమన్న smugness, self-satisfaction, అంతా అద్భుతంగా ఉందన్న భావన ఏవన్నా విమర్శ వస్తే మీ తొమ్మిదేళ్లలో మీరేమి చేసారట బోడి అని ఆ అంకెల తారతమ్యం. అది తప్ప మనం చేసింది చాలా స్వల్పం. చేయవలసింది చాలా ఎక్కువ. బాగా చేసినట్లైతే ఈ పార్టీ గానీ, ఆ పార్టీ గానీ 62 ఏళ్ల పాటు, కాస్తంత వర్షం చినుకు రెండు నెలలు ఆగగానే ఇంత దుర్భిక్షం ఉండే పరిస్థితి ఉండకూడదు. ఇంత పేదరికం భయంకరంగా కరాళ నృత్యం చేయకూడదు. ఇంత మంది ఈ రాష్ట్రంలో అక్షర జ్ఞానం లేకుండానో, కడుపు మాడుతూనో, అనారోగ్యంతోనో, దుర్భర దారిద్ర్యంలో ఉండవలసిన అవసరం లేదు. ఈ స్పృహ లేకుండా మేము అన్నీ చేసేశాం, ఇంత కంటే ఏమి చేయం అని అనుకొంటున్నాం. అది మంచి లక్షణం కాదు. మనం చేసింది చాలా తక్కువ. చేయవలసింది చాలా ఎక్కువ. ఇదేదో లైట్ స్విచ్ ఆన్ చేస్తే వెలిగి స్విచ్ ఆఫ్ చేస్తే ఆరిపోయేది కాదు. దీర్ఘకాలికంగా ఆలోచించకుండా ఏ పూటకాపూట, ఎప్పటికి ఏది ప్రస్తుతమో అనుకున్నట్లైతే, ఈ అడ్‌హాక్ మెజర్స్ ఏవైతే ఉన్నాయో, ఈ పూటకి ఏదో చేద్దాం అమ్మయ్య వర్షం కురిసింది, అంతా మళ్లీ షరా మామూలే. రేపొద్దున వరదలు వచ్చినాయి, మరలా వరదల కోసం ఒక సెంట్రల్ టీము... దీన్నుంచి బయటపడి కొంచెం దీర్ఘకాలికంగా ఆలోచిస్తే ఈ శాఖలు కాకుండా సమన్వయం చేసుకొని ఇంటిగ్రేటెడ్‌గా ఆలోచించినట్లైతే ఈ రాష్ట్రాన్ని కాపాడుకోగలం, వ్యవసాయాన్ని కాపాడగలం, పేదరికాన్ని అంతం చేయగలం, వరుణదేవుడి యాగం చేయక్కరలేదు. వర్షం వచ్చినా, కొంచెం తగ్గినా తట్టుకునే శక్తి ఈ సమాజానికి వస్తుంది. అది తప్ప స్వల్పకాలిక పరిష్కారాలు లేవు. దయచేసి లోతుగా ఆలోచించండి. నిర్దిష్టమైన పరిష్కారం చెప్పే ప్రయత్నం చేశాను. మరికొన్ని ఉన్నాయి. సమయం లేక నేను ఆపుతున్నాను. మనసుంటే మార్గం లేకపోలేదు. కానీ అవతల వాళ్లను పూర్వపక్షం చేయటం కోసమే మనసుంటే మనం ఏమి పనిచేసినా వాదనలో తాత్కాలికంగా నెగ్గాలనే కోరిక మాత్రమే ఉంటే, రాజకీయంగా ఓట్లు రాబట్టాలనే కోరిక మాత్రమే ఉంటే దేశంలో మార్పు కోసం కాకుండా, బిడ్డల భవిష్యత్తు కోసం కాకుండా అది రాజకీయంగా ఫలితాలనివ్వవచ్చు గానీ జాతికి మాత్రం న్యాయం చేయలేం. మరొకసారి మీకు నమస్కారాలు తెలియచేస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, నేను మీకు మనవి చేసుకునేది రాష్ట్రంలో తీవ్రమైన కరువు ఉంది. ప్రతి శాసనసభ్యుడికి మాట్లాడాలనే కోరిక ఉంటుంది. వాళ్ల నియోజక వర్గాల్లో కరువు గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రజలు ప్రశ్నించే అవకాశం ఉంటుంది కాబట్టి దీనికి విరివిగా సమయాన్ని ఇచ్చి ఎక్కువ మందితోటి మాట్లాడించే అవకాశం కల్పించవలసిందిగా మీతో సవినయంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఒరిజినల్‌గా ఎలాట్ చేసిన టైము 2 గంటలు. ఆ 2 గంటలు కాస్తా పొడిగించుకుంటూ పోయి 5 గంటలకు పొడిగించాము.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : అట్లా కాదు సార్. కొంచెం లిబరల్‌గా వెళ్లండి. ఒక్కోసారి ఒక ప్రశ్న మీద మనం 5 1/2 గంటలు చర్చిస్తున్నాం.

MR.DEPUTY SPEAKER : Let us not go into that.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, ఈరోజు ఈ రాష్ట్రంలో తీవ్రమైన కరువు నెలకొని ఉంది. ఈరోజు ఎస్ఆర్ఎస్పీలో 4 టిఎంసీల నీరు ఉంది. ఇంత వరకు కృష్ణా నది అంటే మా జిల్లాను దాటి మన రాష్ట్రానికి

వచ్చింది కేవలం 70 నుంచి 75 టిఎంసీలు మాత్రమే ఈ రాష్ట్రం లోపలకు కృష్ణా నదిలో మన ప్రాజెక్టులకు వచ్చింది అనే మాటను నేను మనవి చేస్తున్నాను. ఫస్టు జూన్‌కే నారుమళ్లకు కృష్ణా డెల్టాలో నీరు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చింది. జూలైలో ఇచ్చినా ఇంత వరకూ నాట్లు పడని పరిస్థితి ఉంది. 40 శాతం కూడా కాలేదు. సాగర్ క్రింద 22 లక్షల ఆయకట్టు నీరు లేక ఈరోజు ప్రాజెక్టు.... ఎప్పుడు వదులుతారా అని ఆశతో ఎదురు చూస్తోంది. ఇంత తీవ్రమైనటువంటి కరువు ముందెన్నడూ లేదు. దాదాపుగా మొత్తం జొన్న చేనంతా ఎండి పోయింది. మొక్కజొన్నలు అన్నీ ఎండిపోయాయి. మాజిల్లాలో పెట్టిన పత్తి చాలా స్టంటెడ్ గ్రోత్, ఆరు ఏడు ఇంచులు పెరిగి అప్పుడే పూత పూస్తున్నది. చిన్నగా పిందె లేస్తున్నది. ఆ వేడి తట్టుకోలేక అది కూడా రాలిపోతున్న పరిస్థితి ఉంది. వరి చేలు నారుమళ్లు అట్లే ఎండిపోయి, పశువులను మేపుతున్న పరిస్థితి ఉంది. వరి చేలన్నీ బీటలు వారి ఎంత ఈల్డ్ ఇస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. పైపులు పెట్టుకొని ఆరుతళ్లకు వేసుకునే దీనావస్థలో రాష్ట్రం ఉందని నేను మీకు మనవి చేస్తున్నాను.

మన వర్షపాతం చూస్తే విజయనగరంలో కేవలం 9 శాతం నార్మల్ కంటే ఎక్కువ ఉంది. -12% తో శ్రీకాకుళం కూడా నార్మల్‌లో ఉంది. స్కాంటీ చూసుకుంటే గుంటూరు -78, -69 నెల్లూరు, -64 హైదరాబాద్, -69 మహబూబ్‌నగర్, -72 స్కాంటీ మెదక్‌లో ఉంది. నల్గొండలో కూడా -72 ఉంది. -65 రంగారెడ్డి మిగిలిన జిల్లాలన్నీ డెఫిషిట్‌గా ఉన్నాయి. అంటే just about 60. ఇంత తీవ్రమైన కరువు ఎన్నడూ ఈ రాష్ట్రంలో లేదు. 50 సంవత్సరాలుగా ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదని ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఈనాడు ఉంది. ఎంత బాధ వేస్తున్నదంటే ముఖ్యమంత్రి గారు గౌరవ రాజశేఖర్‌రెడ్డి గారు ఒక వివరణ ఇచ్చారు. ఈ వివరణకు ఎలాంటి సవరణ చేయకుండానే అదే వివరణను మా గౌరవనీయులైన ధర్మాన ప్రసాదరావు గారు, రెవిన్యూ శాఖా మంత్రి గారు ఇచ్చారు. ఎంత క్యాజువల్‌గా తీసుకుంటున్నారయ్యా? రైతులను అపహాస్యం చేసే విధంగా రాష్ట్ర ప్రజలను అపహాస్యం చేసే విధంగా వీళ్ల వివరణ చూస్తే తెలుస్తుంది. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఈ వివరణను మా జిల్లా మంత్రులు చదివారో, చదవలేదో దాంట్లో పశుగ్రాస పరిస్థితి చూడండి.
మ. 12.40

డా. నాగం జనార్ధనరెడ్డి : దాంట్లో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, మెదక్, నల్గొండ, వరంగల్, గుంటూరు, ప్రకాశం, ఎస్‌పిఎస్ నెల్లూరు జిల్లాల్లో పశువుల క్యాంపులు, పశుగ్రాసం విత్తనాల సరఫరా కోసం వ్యూహరచన రూపొందించడం కోసం, రు. 3.5 కోట్ల మొత్తాన్ని పశుసంవర్ధక శాఖకు విడుదల చేయడమవుతున్నది. మహబూబ్ నగర్ జిల్లాలో గగ్గోలు పెడుతూ వున్నాం. నేను గౌరవనీయులైన ఫైనాన్స్ మినిస్టర్ గారికి ఒక లేఖ వ్రాసాను. అదేవిధంగా రెవిన్యూ శాఖామంత్రి గారికి నేను ఫోన్ చేస్తే, వారి పిఏ ఎత్తారు, ఏదో వారు బిజీగా వున్నారు, వారు మాట్లాడలేకపోయినారు. ఎందుకు చెబుతున్నానంటే, తీవ్రమైనటువంటి గడ్డి కొరత ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో వుంది. పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి. ఒక్కసారి గౌరవనీయులైన మంత్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవనీయులైన కాంగ్రెస్ శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కసారి మీరు జిల్లా బార్డర్‌కు వెళ్లి గణాంకాలు తీయండి. ఎన్ని పోతున్నాయి, ఎన్ని పశువులు ఈ రోజు వున్నాయి, ఎన్ని రోజురోజుకు ఇవాళ కబేళాలకు తరలిపోతున్నాయి? అదేమన్నా లెక్క ఈ ప్రభుత్వం తీస్తూ వుందా? ఈ నోట్ లో మాత్రం లేదు.

అదేవిధంగా, త్రాగునీరు. అధ్యక్షా, ఈ త్రాగునీరు కోసం పది కోట్లు ఇస్తామంటున్నారు. దీంట్లో ఎందుకు మళ్లీ ఈ క్యాబినెట్ లోపల.. గతంలో నేను కూడా మంత్రిగా వున్నాను. నేను కూడా పంచాయితీరాజ్ శాఖామంత్రిగా, త్రాగునీటి శాఖా మంత్రిగా వున్నాను. రూరల్ వాటర్ సప్లైలో ఎన్ని బోర్లున్నాయి, ఎన్ని ఇంకి పోయాయి, ఈ స్కీములు ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని స్కీములు అంటే బోర్లు పనిచేయడం లేదు, దానికెంత అవసరముందనేది ఇవాళ మంత్రి గారిని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు ఇప్పటికే ఎంతవరకు జిల్లాలో బాకీలు పడివున్నారు? ఇవాళ మా జిల్లాలో ఒక మీటింగ్‌లో ఒకటిన్నర కోటి రూపాయలు బాకీ వున్నామని చెబితే, మీరిచ్చే ఈ పది కోట్లలో జిల్లాకు ఎంతిస్తారండీ? రు. 40 లక్షలో, రు. 50 లక్షలో ఇస్తారు. చేసిన అప్పులే తీర్చలేని పరిస్థితి వుంటుంది. ఇవాళ పట్టణాలకు కూడా పది కోట్లు ఏవిధంగా సరిపోతాయని చెప్పి అంటున్నాను. మీరు ఎంత క్యాజువల్‌గా ఈ నోట్ ఇచ్చారంటే, గ్రామీణ ఉపాధి హామీ .. అన్నింటికీ జిందా తిలిస్మాత్. సార్, ఇవాళ నేను ఒక్కటి ఇక్కడ వుండే గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సార్, మీ ద్వారానే మనవి చేస్తున్నాను. పది, ఇరవై మంది, యాభై మంది కూలీలకు ఉపాధి కల్పించినటువంటి రైతు, ఈ రోజు జాబ్‌కార్డ్ కోసం క్యూలో నిలబడే దుస్థితి ఈ రాష్ట్రంలో దాపురించింది, ఇప్పటికైనా ఈ మొద్దునిద్రకెల్లి ఈ ప్రభుత్వాన్ని నిద్ర లేవమని చెప్పి ఈ ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సార్, రైతే రాజు ఒకనాటి మాట. ఈరోజు రైతే ఒక ఉపాధి కూలీగా మారిన నగ్న సత్యమిదని చెప్పి మీకు తెలియజేస్తున్నాను సార్.

(అధికార పక్ష గౌ. సభ్యుల నుంచి అభ్యంతరాలు)

మీకు.. కరువు కనిపించదు. మీకు కరువు లేదు. ఉపాధి హామీ అంతా మీ కరువు తీర్చింది. మీ కరువు పూర్తిగా, టోటల్‌గా దూరమయ్యింది. ఇవ్వాళన్నా... అయ్యా! ఐదేళ్లు బొక్కేను ఉపాధిహామీలో .. ఇప్పుడన్నా కూలీలకు వదిలిపెట్టరా ఈ కరువులో..

(ఈ సందర్భంలో అధికారపక్ష గౌ. సభ్యులు కొందరు బియ్యం అని అన్నారు)

డా. నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, బియ్యం అని అంటున్నారు. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, ఒక రోజుకు పది నుంచి పన్నెండు కిలోల బియ్యం కూలీగా ఇచ్చేది. ప్రతి కూలివాడి ఇంట, పంట పండకున్నా పది నుంచి ఇరవై సంచులు దొంతరలుండేవి. ఇవాళ.. మేము నూరు రూపాయలు కూలీ ఇస్తున్నామని చెప్పి గొప్పగా చెప్పుకుంటున్నారు. నూరు రూపాయల కూలీకి ఐదు కిలోల బియ్యం వస్తాయా అధ్యక్షా? ఎన్నికలకు ముందు వంద ఇచ్చారు, ఇవాళ అరవై, డెబ్బై రూపాయలకి తగ్గించారు. ఇవ్వాళ మీరు.. అయ్యా! ప్రభుత్వం మీది వుంది. ఆ రోజే ముఖ్యమంత్రి గారు చెప్పినప్పుడే చెప్పినాను. నా మీద ప్రత్యేకంగా కమీషన్ వేస్తానని చెప్పినాడు. ఒకవేళ బియ్యం నేను ఒక్క గింజని అవినీతి చేసినట్లు వుంటే, సభలోకెల్లి ఇప్పుడే రాజీనామా చేసి పోతా. నిరూపించకపోతే, మీ ముఖ్యమంత్రిని, మీ మంత్రులను ఈ సభలో క్షమాపణ చెప్పమని చెప్పండి, ముక్కు నేలకు రాయమని చెప్పి ఆ రోజు చెప్పాను. ఈ రోజూ అదేమాట మీద నిలబడ్డాననే మాట మనవి చేసుకుంటున్నాను.

(అధికార పక్ష గౌ. సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER : Janardhan Reddy garu.. Let's get into to the subject..

డా. నాగం జనార్థనరెడ్డి ః అధ్యక్షా, మొన్న దయాకర్‌రావు గారు ఒక్కమాట అన్నారని, రెండు రోజులు సస్పెండ్ చేసారు. ఇవాళ వాళ్లలో ఎంతమందిని చేస్తారు సార్ మీరు? వాళ్లకో న్యాయం, మాకో న్యాయమా సార్?...

MR. DEPUTY SPEAKER : Please confine to the subject…

డా. నాగం జనార్థనరెడ్డి ః అధ్యక్షా, ఇవాళ నాకున్న సమయమే ఒక హాఫ్ ఎన్ అవర్ ఇస్తారనుకుంటా! దాంట్లో నేను కొన్ని ముఖ్యమైన విషయాలు చెబుతాను...

MR. DEPUTY SPEAKER : You have already finished 10 minutes.

డా. నాగం జనార్థనరెడ్డి ః అధ్యక్షా, ఈ రోజు పశువుల మేతకు సంబంధించి, గతంలో ఇట్లా కరువు వస్తుందన్నప్పుడే, మేము ఈ రాష్ట్రంలోపల గడ్డి ఎక్కడెక్కడ ఈస్ట్ గోదావరిలో దొరుకుతుందా, వెస్ట్ గోదావరిలో దొరుకుతుందా, కృష్ణాలో దొరుకుతుందా, గుంటూరులో దొరుకుతుందా, రాయచూర్‌లో దొరుకుతుందా అని చెప్పి అధికారులను పంపించేవాళ్లం. అక్కడికెళ్లి గడ్డి కంప్రెస్ చేసి, బేళ్లు వ్యాగన్‌లో వచ్చేవి. ఇవాళ ఏం సార్? ఈ కరువుకు నీళ్లకేమన్నా ప్రిపేర్డ్‌నెస్ వుందా? కరువుకేమన్నా ఆలోచనుందా ఈ ప్రభుత్వానికి? ఒక్కటి సార్.. ఇవాళ రోశయ్య గారు కాని, లేకపోతే ధర్మాన గారు కాని కరువు మాన్యువల్ ఎప్పుడన్నా చదువుకున్నారా? కరువు ప్రకటించడానికి ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నారు? ఎందుకు భేషజాలకు పోతున్నారు? దీంట్లో నాలుగు పాయింట్లు తీసుకోమన్నారు. ఒకటి rainfall deficiency. లేదా సార్? Scanty అని చెప్పి మీరే ఇచ్చినారు కదా? రెండవది, reduction in the cropped area. లేదా సార్? normal reduction in crop yields. అసలు పంటే పండకపోతే, గింజలే రాకపోతే మీ యాభై పర్సంట్ అన్న లెక్క ఎక్కడిది సార్ ఈ రోజు? Dry spells and its impact on crop damages. మీరు అన్న నిబంధనలు నాలుగు కూడా వర్తిస్తాయి, రెండు కాదు. రెయిన్ ఫాల్ తీసుకోవాలి, ఇంకో రెండు నిబంధనలు తీసుకోవాలి. కానీ, మీ నాలుగు నిబంధనలు వర్తించినపుడు మీనమేషాలు ఎందుకు లెక్కపెడుతున్నారు, కరువు డిక్లేర్ చేసేందుకు నామోషీ ఎందుకు మీకు? ఇవాళ నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పోయిన సంవత్సరం మా జిల్లాలో 31 మండలాల్లో తీవ్రమైన కరువు వచ్చింది. As usual గా కలెక్టర్లు నివేదికలు పంపించారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు డిక్లేర్ చేయలేదు. ఆ విధంగా చేయనందుకు ఈ రోజు ఇన్సూరెన్స్ పోయింది. పాపం, మా జిల్లాలో మీటింగ్‌లో మా మంత్రులంటారూ.. ఎప్పుడైనా ఇన్సూరెన్స్ ఇవ్వొచ్చు అంటారు. అక్కడ బ్యాంకర్స్ ఏమంటున్నారు? మీరు కరువే డిక్లేర్ చేయకపోతిరి, crop cutting experiment చేయకపోతిరి, మేం ఎట్లా ఇస్తాము అని బ్యాంకర్స్ చెబుతున్నారు. మేము ప్రపోజల్సే పంపించలేదని అంటున్నారు. అయ్యా! నమస్కారాలండీ.. ఫైనాన్స్ మినిస్టర్ గారూ.. ఇప్పటికైనా మీరన్నా మా రెస్క్యూలోకి రండి. మీ నిబంధనలు ఒకవేళ ఒప్పుకోకపోతే, రాష్ట్ర ప్రభుత్వమన్నా ఆ 31 మండలాల రైతులకు ఇన్సూరెన్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, లేకపోతే మాత్రం అక్కడి రైతులు మిమ్మల్ని క్షమించరని చెప్పి కూడా నేను మీకు సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇదే నిబంధనలపైన, ఇదే డ్రౌట్ మాన్యువల్‌లో పేజ్ – 6 లో 43 days ఒకవేళ యాభై పర్సంట్ రెయిన్ తక్కువుంటే అది severe drought క్రిందకు వస్తుంది. ఒకసారి నేను రెవిన్యూ శాఖామంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు వరల్డ్ బ్యాంక్ రిపోర్టు కూడా మీకు ఇచ్చినవి వున్నాయి. మీ తరువాత వచ్చినవి

వున్నాయి. దాంట్లో మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా ఒక ప్రత్యేకమైన స్థానం కల్పించారు. ఏ విధంగా బోర్లు డీపెన్ చేస్తున్నారు, అధికంగా బోర్లు వేస్తున్నారు, పశువులు అమ్ముకుంటున్నారు, మేకలు అమ్ముకుంటున్నారు, బంగారు ఆభరణాలు కుదువపెడుతున్నారు, బంగారం అమ్ముతున్నారు, భూములమ్ముతున్నారు. కడకు వాళ్లు ఇచ్చింది extreme practices గా సూసైడ్స్ ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్రంలో ఈ రెండు నెలలోపు దాదాపు 132 మంది చనిపోయారు. Subject to correction. ఇది పత్రికల్లో వచ్చిందో, మాకు తెలిసిందో మేము కలెక్ట్ చేసింది మీకు పంపిస్తున్నాం సార్. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు ఇరవై మందే చనిపోయారని. ఆయన చచ్చిపోకముందేమో, మూడు వేల మంది చనిపోయారన్నాడు. ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఎంతమంది చనిపోయారో, లెక్కలివ్వయ్యా, పేర్లివ్వయ్యా అంటే ఇవ్వడు. ఇవ్వాళనేమో, 132 మంది.. ఇది నేను మీకు పంపిస్తున్నాను. దాంట్లో పది మంది మా రైతులున్నారు.

(ఈ సందర్భంలో సదరు ప్రతులను గౌ. సభాపతి గారికి అందజేశారు)

అధ్యక్షా, నేనొకటి మనవి చేస్తున్నాను. ఇవాళ గడ్డి కోసం.. నెల రోజుల క్రితం రోశయ్య గారికి.. ఇప్పుడే వచ్చారు పెద్దలు. వారికి కూడా నేను మనవి చేసుకున్నాను. వ్రాతపూర్వకంగా కూడా ఇచ్చాను. సార్, గడ్డి దొరకక, మొట్టమొదట పోతే రు. 3 వేలకు ట్రాక్టర్ లోడిచ్చారు, ఇవ్వాళ రు. 16 వేలు వుంది రోశయ్య గారూ.. పశువును అమ్మినా కూడా అంత రాదండీ అని. అందుకోసమే ఇవాళ అమ్మే స్థితికి పెద్దపెద్ద రైతులు వచ్చినారు. ఏవిధంగా కాపాడతారో! నిన్న నాలుగు మండలాల్లో కొన్ని చినుకులు, జల్లులు పడ్డాయి. మరి మిగిలిన వాటి సంగతేమిటి? ఇవాళ నేను ఒక్కటే చెబుతున్నాను. సార్, ఇవాళ గడ్డి తీసుకురావడానికిపోయి.. పులిల కూర్మయ్య, లక్ష్మయ్య పెద్దాపూర్ గ్రామం, నాగర్‌కర్నూల్ మండలం, సుధాకర్‌రెడ్డి అని దేశి ఇటిక్యాల మండలం, మాల పెద్ద కూర్మయ్య, రావిపట్ల వీళ్లంతా కూడా గడ్డి కోసం పోయి ట్రాక్టర్ల క్రింద యాక్సిడెంట్‌కు గురై చనిపోయారు.

మ.12.50

వాళ్లకు కనీసం ఒక రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియ అయినా ఇవ్వమని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. అదేవిధంగా, ఈరోజు రైతులు ఎండిన పొలాలను చూసి, గుండె పగిలి చస్తున్నారు. నేను మొన్న మా నియోజకవర్గానికి పోతే, మాల నర్సయ్య అని చెప్పి, రాయపాకలో పొలంలో గుండె పగిలి చనిపోయాడు. ఇవ్వాళ అంత హృదయవిదారకంగా గడ్డి దొరకక కరువు తీవ్రత ఉంటే.. ఈరోజు నేను ఒకటే విజ్ఞప్తిచేస్తున్నాను.. మీరిప్పుడు విత్తనాలిస్తే, గడ్డెప్పుడు వస్తుందోగాని, మీకు ఏమి ప్లాన్ ఉంది? ఏ విధంగా మీరు గడ్డి సప్లై చేయదల్చుకున్నారు? మీరు చెప్పాల్సిందిగా నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

అతేకాకుండా, గొర్రెలు మా దగ్గర గతంలో ఫారెస్ట్‌కి పోయేవి, అదేవిధంగా, మిర్యాలగూడ, గుంటూరు ఆ ప్రాంతానికి పోయేవి. పాపం ఈరోజు వాటి పరిస్థితి ఎట్లా అయిపోయిందంటే, గొర్రెల కాపరుల పరిస్థితి చాలా దీనంగా ఉంది. గొర్రెలన్నీ చాలా విపరీతంగా చావుకు గురయ్యేటువంటి ప్రమాదంలో ఉన్నాయి. సార్.. ముఖ్యమంత్రిగారు అంటారు.. ఈ కరువుకు కావాల్సినవన్నీ.. చర్యలు చేపట్టామన్నారు సార్.. ఒక పిడికెడు గడ్డివ్వకపోతిరి, ఒక్క బోరెయ్యలేదు.. ఒక్క నీటి తొట్టి కట్టించలేదు.. ఒక్కరికి ఇన్సూరెన్స్ ఇవ్వలేదు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, fodder camps పెట్టాము, ఫాడర్ క్యాంప్స్ పెట్టిందే కాకుండా అక్కడికి వచ్చిన రైతులకు ఆహారం కూడా సప్లైచేయడం జరిగింది. అయ్యా.. మీరు ఫాడర్

క్యాంప్స్ పెట్టండీ.. పెట్టి అక్కడికి వచ్చిన రైతులకు కూడా ఆహారం వసతి కల్పించమని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, మంచి నీరు.. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్.. ఈనాడు మీరు ఎగతాళి చేసినారు. ఈరోజు ఇంటర్నేషనల్‌గా ఫాలో అవుతున్న మెథడ్స్ ఏమిటి? ప్రవహించే నీరును నెమ్మదిగా పారేటట్లుచేయాలి. చెక్ డ్యామ్స్ కట్టాము, ఇంకుడు గుంతలంటే మీకు అసహ్యం ఎందుకు అని అడుగుతున్నాను. ఆఖరికి అవే రక్షణ సార్.. లేకపోతే ఈవెన్ వృక్ష సంపద కూడా నశించిపోతుంది. ఈరోజు వృక్ష సంపదను, ఫారెస్ట్‌ను కూడా కాపాడుకోలేకపోతే, మొత్తం సర్వనాశనమైపోతాం. ఇప్పటికే 33 పర్సెంట్ ఉండాల్సిన ఫారెస్టు, 20 పర్సెంటుకు అది కూడా బుషెష్ క్రిందకు వచ్చింది. దాని మీద ప్రత్యేకంగా శ్రద్ధ వహించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దయచేసి దానిని కూడా అభివృద్ధి చేయాలని చెప్పి, నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

అదేవిధంగా, ఈరోజు 132 గ్రామాలకు మేం ఒక అచ్చంపేట స్కీము తీసుకువచ్చాము, 32 గ్రామాలకు ఇస్తున్నారు, మేం ఆరోజు మంత్రులుగా ఉన్నప్పుడు ఇచ్చిన రూ.63 కోట్లేగాని మళ్లీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈరోజు కల్వకుర్తికి, అచ్చంపేటకు, వనపర్తికి, నాగర్ కర్నూలుకు పారే నీళ్లు, ఆ మంచి నీళ్ల అట్లే ఈ రూ.10 కోట్లు రాష్ట్రంలో సరిపోవు సార్ పెంచమని విజ్ఞప్తిచేస్తున్నాను. నిన్న చంద్రబాబు నాయుడు గారు కరువుందంటే మా జిల్లాకొచ్చినారు మీ ముఖ్యమంత్రికి తీరిక లేదు, మీ మంత్రులకు తీరకలేదు, ఈనాడు అక్కడుండే పరిస్థితి చూస్తే...

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఇప్పుడూ.. ముఖ్యమంత్రి గారు అంటారూ..

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ముఖ్యమంత్రిగారంటారూ.. వరుణదేవుడు పారిపోయాడంట సార్.. ఫైనాకు పారిపోయాడంట సార్..

(అంతరాయం కొనసాగింది)

మహాకూటమి ఎక్కడ అధికారంలోకి వస్తుందోనని భయపడి పారిపోయిండంటా.. అయ్యా.. రోశయ్య గారు.. మీరూ.. మీరు చేస్తున్న మేఘమధనంతోటే.. మీ మేఘమధన అవినీతి.. అయ్యా తానేదో వర్షం కురిపిస్తుంటే, దానిని కూడా మేఘమధనం పేరుమీద సొమ్ము చేసుకున్న ఈ ప్రభుత్వాన్ని చూసి పారిపోయాడు వరుణదేవుడు గాని మరొకటి కాదని చెప్పి నేను మీకు మనవిచేస్తున్నాను. ఇయ్యాల ఎక్కడయ్యా.. మేఘమధన లెక్కలడుగుతున్నాను మంత్రులను లెక్కలు చెప్పమని చెబుతున్నాను. వానలు పడుతున్నప్పుడు మీరు చేసిన మేఘమధనంతో పడిన వర్షమెంతా? వానలు పడకుండా మీరు క్లౌడ్ సీడింగ్ చేసి కురిపించిన వర్షమెంతో చెప్పాల్సిందిగా నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు విద్యుత్ సరఫరా.. సర్ నిన్న చంద్రబాబు నాయుడు గారు వస్తుంటే .. విద్యుత్ లేదని రైతులు గొడవ పెట్టుకుంటున్నారు. 4 గంటలు కూడా రావడం లేదు, 9 గంటల మాట దేవుడెరుగు గాని..

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఈరోజు , ఎస్టీలు సార్.. సత్యానాయక్ అనే వ్యక్తి, నాకిద్దరు కవలపిల్లలున్నారూ.. రెండుమూడొందలు ఇచ్చి తీసుకుపోండీ.. ఈ కరువులో నేను పెంచలేకపోతున్నాను.. అని మాతో కాదుసార్ ప్రెస్ వాళ్లతో మొరపెట్టుకున్నాడు. ఇంతకంటే దుర్భరమైన పరిస్థితులు, కరువు పరిస్థితులు ఈ ప్రభుత్వానికి కానరావడం లేదా అని సూటిగా నేను అడుగుతున్నాను. ఒక్కటి సార్, ఇప్పుడు వర్షం పడినా.. ఎండిన మొక్కలు, ఎండిన జొన్నలు ఊచబడ్డ ప్రత్తి తిరిగి రాదు సార్.. ఈరోజు ఈ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్ జనార్ధన్ రెడ్డిగారు.

శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి : ఇంకో పది నిమిషాలు సార్.. వెంటనే కరెంటైనా సక్రమంగా ఇచ్చి, ఇయ్యాల వర్షాలు పడితే రబీలోనైనా పంటలను పండించుకునే అవకాశం ఇయ్యండి. 90 పర్సెంటుకు విత్తనాలు ఉచితంగా ఇయ్యమని కూడా నేను డిమాండ్ చేస్తున్నాను.

అధ్యక్షా, చేతివృత్తుల వాళ్లు సార్.. మీరు కూడా ఊరులోనుంచే వచ్చారు. కమ్మరిగాని, కుమ్మరిగాని, వడ్రంగిగాని, నాయీ బ్రాంహ్మణులుగాని, రైతులు పంట పండిస్తే, ఆ పంట కల్లము దగ్గరకు వచ్చి తీసుకొని పోయి వాటి ద్వారా బ్రతుకుదెరువు ఉంటుంది. ఇయ్యాల కల్లాలు లేవండీ.. కల్లాలు లేకుండా పోయింది. ఈ రాష్ట్రంలో బహుశా, ఇన్ని సంవత్సరాలతో పోలిస్తే, ఈ సంవత్సరమే, అది మన ప్రభుత్వ హయాంలోనే, అధ్యక్షా, ఇక నిన్న.. గౌరవనీయులైన ముత్యం రెడ్డిగారు మాట్లాడారు సార్.. కరువు ఎక్కడున్నది అన్నారు సార్.. మా అన్నకు కరువు కనిపించడంలేదా సార్.. ఆర్తనాదాలు చేస్తున్నాను అంటున్నారు సార్.. మూడు నెలల కరువుకే ఇంత గగ్గోలు పెడుతున్నాను అన్నాడు సార్.. ఇయ్యాల నేను ఒకటే చెబుతున్నాను సార్..

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

సార్.. అక్కడ మనం కరువులో ఏమేమి పనులు చేసినం, ఎన్ని చెక్ డ్యాంలు కట్టినం, ఎన్ని పెర్కొలేషన్ ట్యాంక్స్ పెట్టినం, ఎన్ని సబ్–స్టేషన్స్ ఇచ్చినం, ఎన్ని సబ్–స్టేషన్లను డెవలప్ చేశామో, ఒక్కసారి వారిని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. సార్.. కరువున్నప్పుడు, శ్రీశైలం ఎండి పోయినా.. సాగర్ ఎండిపోయినా.. 9 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత ఒక్క నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కిందని చెప్పి నేను మీకు మనవిచేస్తున్నాను. ఇయ్యాల ఏముంది సార్.. ఎందుకింత అవకతవకలు.. ఎందుకు మీరు చేయలేకపోతున్నారు.. ప్రభుత్వం ఎప్పుడూ ఒక కంపేర్ చేస్తూ ఉంటుంది.

ఈరోజు ధరలు సార్.. 2004కి పూర్వం ఏమి ధరలున్నాయి? 2009 ఎన్నికలప్పుడు ఏమి ధరలున్నాయని అడుగుతున్నాను?

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

సార్.. నేను ఎకనామిక్ సర్వే దాంట్లో నుండి చెబుతున్నాను.

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

సార్ ఇది మంచిది కాదు సార్.. ఎవరైన మైక్ తీసుకొని మాట్లాడితే మాట్లాడండి. ఎకనామిక్ సర్వేలో 231వ పేజీలో నార్త్ ఈస్ట్ మాన్సూన్ కోస్టల్ ఆంధ్రా మైనస్ 30 పర్సెంట్ సార్.. పోయిన సంవత్సంది చదువుతున్నాను. రాయలసీమ 14 ప్లస్ పర్సెంట్ సార్.. తెలంగాణా మైనస్ 70 పర్సెంట్ , టోటల్‌గా మైనస్ 29 పర్సెంట్. ఈవిధంగా, ఇప్పుడు వరుణ దేవుడు ఫైనాకు పోయాడు, పోయిన సంవత్సరం నార్త్ ఈస్ట్ మాన్సూనప్పుడు ఎక్కడికి పోయాడయా.. వరుణ దేవుడు?

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

అప్పుడు మీ అవినీతిని అడ్డంపెట్టుకొని పారిపోయాడా? ..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: జనార్థన్ రెడ్డిగారు ప్లీజ్ కంప్లీట్.

శ్రీ నాగం జనార్థన్ రెడ్డి : ఐదు నిమిషాలు సార్.. ఐదు నిమిషాలలో ముగిస్తాను సార్.. నాకు ఒకటి విచిత్రం సార్.. నేను మొన్న మా ప్రాంతానికి పోతే ప్రజలడుగుతున్నారు, ఎందుకు ఇంత ధరలు పెరిగినాయి? రైస్ ఎందుకు పెరగాలి? పల్సెస్ ఎందుకు పెరగాలి? చక్కెరెందుకు పెరగలేదని అడిగినారు. 2004-05లో రూ.96 లక్షల క్వింటాల రైస్ పండింది. 1995-96లో 117 లక్షల క్వింటాలు, 2006-07లో 118 క్వింటాలు పండింది. 2007-08లో 133 లక్షల క్వింటాలు పండింది. ఈరోజు 142 లక్షల క్వింటాలు అంటే మిలియన్ టన్స్ పండితే, ఎందుకు షార్టేజ్ వచ్చిందయ్యా? ఎవరయ్యా బాధ్యులు?

(గౌరవ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

సార్.. కందులు అంటే పప్పు చూడండి సార్.. 2003-04లో 12 లక్షల 39 వేల మిలియన్ టన్నులు, 2004-05లో 10 లక్షల 17 వేలు మిలియన్ టన్నులు, 2005-06లో 13 లక్షల 75 వేలు మిలియన్ టన్నులు, 2006-07లో 13 లక్షల 47 వేలు మిలియన్ టన్నులు, 2007-08లో 16 లక్షల 97 వేలు మిలియన్ టన్నులు, 2008-09లో 14 లక్షల 54 వేలు మిలియన్ టన్నులు. సార్.. 10 లక్షల టన్నులు పండినప్పుడే, ధరలు రూ.17, రూ.18 ఉంటే, 14 లక్షల మెట్రిక్ టన్నులు పండినప్పుడు ఎందుకొచ్చిందయ్యా ఈ కరువు?

మ.1.00

ఎందుకు ధరలు పెరుగుతున్నాయి? మొన్న ఎన్నికల సమయంలో కందిపపప్పు ధర కేజీ రూ.40/- మాత్రమే ఉండింది. ఇప్పుడు దాని ధర రూ.100/- అయింది. గతంలో మా పాలనలో బియ్యం కేజీ.రూ.12/- లేక రూ.14/, చక్కెర కేజీ రూ.19/- అమ్మితే ఇప్పుడు కేజీ బియ్యం రూ.40/-, కేజీ చక్కెర రూ.35/- అమ్ముతున్నారంటే ఇది కరవుకు సంకేతం కాదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కరవులో ఆహారధాన్యాల ధరలు పెరుగుతాయనే నిబంధనలు లేవా అన్న దానికి ప్రభుత్వం ఏమని సమాధానం చెబుతుంది?

గత సంవత్సరం రైతులు పండించిన పంటనంతా బ్లాక్ మార్కెట్‌కు తరలించిన నాయకులనందరిని బయటకు తీయమని ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను.

MR.DY.SPEAKER:-Janardhan Reddy Garu please conclude. Please conclude.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః- ఆంధ్ర రాష్ట్రం నుంచి ఇంత వరకు కరవు నివేదికలు రాలేదని ప్రధాన మంత్రిగారు అడిగారు. కరవు నివేదికలను పంపడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తున్నదనే దానికి వివరణ ఇవ్వాలి. జాప్యం ఎందుకు చేస్తున్నారనేది ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూడా తెలుసుకోవాలి. ఇదివరకే జాతీయ విపత్తు క్రింద 170 జిల్లాలను కరవు ప్రాంతాలుగా ప్రకటిస్తే, మీరు నివేదికలు పంపించడానికి ఎందుకు వెనకాడుతున్నారు? అంటే ఒకవేళ ఇప్పుడు వర్షాలు పడితే ఎండిపోయిన జొన్న చేలు మళ్లీ మొలకెత్తి పంటలు పండుతాయనుకుంటున్నారా? ఇది సాధ్యం అయ్యే పని కాదు. అందువల్ల రాష్ట్రాన్ని వెంటనే కరవు ప్రాంతంగా ప్రకటించి జాతీయ విపత్తు క్రింద తీసుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను.

మొన్నటి వరకు వరుణ దేవుడు కరుణిస్తాడని రైతులు ఆకాశం వైపు చూశారు. నిన్ననేమో ప్రభుత్వం వారికేమైనా సహాయం చేస్తుందేమోనని చూశారు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంటే ప్రజలు ప్రతిపక్షం వైపు చూస్తున్నారు కనుకనే మేం జిల్లాలలో యాత్రను చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. రోశయ్యగారూ, రామనారాయణరెడ్డిగారూ, కన్నా లక్ష్మీనారాయణ గారూ, కరవును గురించి అవహేళన చేయకండి. రాష్ట్రంలో తీవ్రమైన కరవు ఏర్పడితే మీరు దాని గురించి ఆలోచించకుండా చంద్రబాబునాయుడు గారి మానసిక స్థితి గురించి మాట్లాడుతారా? మీరు ఏ.సి రూముల్లో కూర్చొని కులుకుతుంటే, మా నాయకుడేమో ఒకవైపు వర్షపు జల్లులు పడుతున్నా ప్రజల కోసం, రైతుల కోసం వారి దగ్గరకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వానికి సూచనలు చేయాలని ప్రయత్నం చేస్తుంటే...............

MR.DY.SPEAKER:- please conclude. We cannot go on like this.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః- ప్రకృతిని శాసించే శక్తి ముఖ్యమంత్రికి ఉందా అని అడుగుతున్నాను. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు హైకమాండ్‌కు చెప్పులు మోశారు. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు ప్రకృతిని శాసిస్తాననుకుంటున్నారు.

MR.DY.SPEAKER: - Janardhan Reddy Garu your time is over. Please sit down.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః- అధ్యక్షా, అడ్వర్టైజ్‌మెంట్ల కోసం ప్రభుత్వం ఎన్నో లక్షలు, కోట్ల రూపాయలను తగలేస్తున్నది. కరవును ఎదుర్కొనేందుకు మాత్రం ప్రభుత్వానికి పైసలు కరువు. అడ్వర్టైజ్‌మెంట్లను మీ పత్రికలకు ఇచ్చుకోవడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. (ఈ సమయంలో మైక్ కట్ అయింది)

(టి.డి.పి సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః - రాష్ట్రంలో కరవు లేదని ఎవరూ చెప్పలేదు. రాష్ట్రంలో కరవు ఉంది అనే ఉద్దేశ్యంతోనే జిల్లాలలో ప్రతి క్షణం, ప్రతి రోజు సంబంధిత కలెక్టర్లతో మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ చర్యలైన NREGS పనులు కాని లేకపోతే ప్రత్యామ్నాయ పంటలకు కావలసిన విత్తనాలు కాని, మంచి నీటి అవసరాలు మొదలైన వాటన్నింటి గురించి కలెక్టర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడి తగు చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

అలాగే మంత్రులందరం జిల్లాలలో సమీక్షలు పెట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి కావలసిన విత్తనాలను అందించే విషయంలో గాని ప్రజలకు మంచి నీటిని అందించే విషయంలో గాని లేకపోతే NREGS పనులు తీసుకువే విషయంలో గాని సమీక్షలు జరిపి కలెక్టర్లకు ఎప్పటికప్పుడు సలహాలు ఇచ్చి పనులు చేబడున్నాం. కాని ప్రతిపక్ష సభ్యుల మాదిరిగా కరవు వస్తే పండుగ చేసుకోవడం కాదు. ఎందుకంటే మీరు మా జిల్లాలలో చూశారు పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటుచేసి పశుగ్రాసాన్ని అందిస్తున్నాం. ఎండిపోయిన మొక్కజొన్న దంటును రైతులు తగలబెడతారు. ఆ విధంగా తగలబెట్టే మొక్కజొన్న దంటులను తీసుకొచ్చి పశుగ్రాసం అని పశువుల మేత కూడా మేసిన చరిత్ర కలిగిన మీకు మమ్మల్ని గురించి మాట్లాడే అర్హత ఉన్నదా అని నేను అడుగుతున్నాను. ఎండిపోయిన మొక్కజొన్న దంటులను తీసుకొచ్చి పెట్టిన మీరు పిచ్చిపట్టి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్న మీకు రైతుల గురించి మాట్లాడే అవకాశం ఉందా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మినిస్టర్ గారూ, మీరు కూర్చోండి.

డా.యస్. శైలజానాథ్:- అధ్యక్షా, ధన్యవాదాలు. టి.డి.పి సభ్యులను కొంచెం కంట్రోల్ చేయాలి. వాళ్లకు కేటాయించిన సమయం పదకొండు నిమిషాలు అయినా మీరు పెద్ద మనసుతో అర గంట సమయం మాట్లాడనిచ్చారు కనుక ఇప్పుడు కూర్చోబెడితే బాగుంటుంది. ~~ఈరోజున ఈ~~ శాసన సభలో ఒక విచిత్రమైన పరిస్థితిని ......................

(టి.డి.పి సభ్యుల నుండి అంతరాయం)

MR.DY.SPEAKER:-This is not the way you speak to the Chair. Your party whip has given 20 minutes of time. You have spoken beyond 30 minutes. I cannot give any more time. House has to run. We have still another 44 minutes. మీరు ఆందోళన చేసినంత మాత్రాన మీకు మైకు ఇవ్వం . Repeatedly I have informed the Members that the time is up. దయచేసి మీరు కూర్చోండి. That is not correct. The Member should know how much time he has been allotted. How can we run the House? Please sit down.

డా. కె. రోశయ్య:- అధ్యక్షా, నా మనవి ఏమిటంటే జనార్ధన్ రెడ్డి గారు రెండు మూడు నిమిషాలు మాట్లాడి ముగిస్తానన్నారు. మాకేం అభ్యంతరం లేదు.

(టి.డి.పి సభ్యుల నుండి అంతరాయం)

ఇదేం పద్ధతండీ. చంద్రబాబునాయుడు గారూ, మీరు మీ సభ్యులకు కూర్చోమని చెప్పండి. జనార్ధన్ రెడ్డి గార్కి మాట్లాడటానికి రెండు నిమిషాల సమయం ఇవ్వమని చెబుతుంటే కూడా గొడవ చేయడం – ఇదేం పద్ధతి, ఎక్కడ నేర్చుకున్నారు? మీ నాయకుడు మాట్లాడుతుంటే కూడా ఇరవై మంది ఎగబడటమంటే ఇదెక్కడి సభ అండీ! ఇది చట్ట సభ అనిపించుకోదు.

జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడటానికి ఇంకా రెండు మూడు నిమిషాల సమయం అడిగారు కనుక వారికి సమయం ఇవ్వటానికి మా పక్షం నుండి ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే ఛైర్‌కు మేం సలహా చెప్పే వాళ్లం కాదు. You take a decision. వారు రెండు మూడు నిమిషాల సమయం కావాలంటే ఇవ్వడంలో మాకు అభ్యంతరం లేదని తెలియపర్చవలసిన అవసరం లేదు.

MR.DY.SPEAKER: -Janardhan Reddy Garu two minutes to conclude. Please conclude.

డా. నాగం జనార్ధన్ రెడ్డి: - అధ్యక్షా, ఈ ప్రభుత్వం దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి మేం మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఈ రకమైన పద్ధతి మీకు బాగున్నదా? మేం కొన్ని డిమాండ్లను పెడుతున్నాం. ప్రతిపక్ష నాయకుడు జిల్లాలో పర్యటనకు వెళ్లిన దాన్ని కూడా మీరు అవహేళన చేయడం మంచిది కాదు. ప్రతిపక్షం యొక్క ధర్మాన్ని మేం నిర్వర్తిస్తున్నాం. మీ ధర్మాన్ని మీరు విస్మరించినా, మా ధర్మాన్ని మేం నిర్వర్తిస్తున్నాం. రాష్ట్రంలో మంచి నీటి కట కట, కరెంటు కటకట ఉన్నది.
మ.1.10

ఈ రాష్ట్రంలో మంచినీటికి కటకట వుంది. కరెంటుకు కటకట వుంది. విత్తనాలకు కూడా, రైతులు ఒక వేళ ఇదివరకే వేసినటువంటి విత్తనాలతో పంటను చెడగొట్టుకుని మరల క్రొత్తగా విత్తనాలను వేసుకోవాలంటే కూడా దానికి కటకటనే వున్నది. ఇవాళ పశువులకు గడ్డి కూడా దొరకనటువంటి ఎంతో తీవ్రమైన పరిస్థితి రాష్ట్రంలో నెలకొని వుంది. ప్రభుత్వానికి ఒక ప్రణాళికాబద్ధంగా కరువు నివారణ కోసం మొత్తాన్ని మంజూరు చేసి ఇవ్వాల్సినటువంటి బాధ్యత వున్నది.

సార్, వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వం అడ్వర్‌టైజ్‌మెంట్ల కొరకు వెచ్చిస్తుంది. అడ్వర్‌టైజ్‌మెంట్లలో, ముఖ్యమంత్రి గారు నడుచుకుంటూ ముందుకు వస్తుంటేనంట, గడ్డి ఒరుసుకుంటూ వెనుక వస్తున్నట్టుగా టి.వి.ల్లో కనబడుతుంది ఇవాళ.

(అంతరాయం)

ఇవాళ ఎందుకు సార్, ఫ్లైట్ నుండి క్రిందకు దిగి భూమి మీద నడిస్తే, ముఖ్యమంత్రి గారి పాదాలు ఏమైనా అరగిపోతాయా? ఈరోజు నేను ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను. ఏమిటంటే, ఈ ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాలపై సభలో ఎదురుదాడి చేసి, సభలో చర్చ జరుగుతున్నటువంటి కరువుపై కూడా సరిగ్గా స్పందించకుండా, తప్పించుకునే ప్రయత్నం చేస్తూ వుంది. మీరు నేల మీదకు దిగిరండి. మీ ముఖ్యమంత్రిగారిని నేల మీదకు దించండి. ఇవాళ ఈ ముఖ్యమంత్రిని రాష్ట్రంలో నెలకొని వున్న కరువు యొక్క వాస్తవ పరిస్థితిని తెలుసుకోమని చెప్పండి. ఇప్పుడే ఒక మంత్రిగారు సభలో చెబుతూ వున్నాడు. మేమేదో ఇదివ రకే ఎండిపోయినటువంటి జొన్న చొప్పను తీసుకొని వచ్చి చూపించామని.

సార్, ఇవాళ, రోశయ్య గారినో, రెవిన్యూ మినిస్టర్ గారినో, పొన్నాల లక్ష్మయ్య గారినో ధైర్యముంటే రమ్మని చెప్పండి. వారికి మేము జొన్న చేలు తదితర పంటలు ఎన్ని వేలు, లక్షల ఎకరాల్లో వుందో చూపించడానికి సిద్ధంగా వున్నాం. ఇవాళ మేమొక్కటే కోరుకుంటున్నాం. ఏమిటంటే, ఈ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలి. ఇవాళ రాష్ట్రంలో కరువును తక్షణమే డిక్లేర్ చేయాలి. ఇది జాతీయ విపత్తు. ఇది ఆటమ్‌బాంబ్ కంటే ప్రమాదకర

మైంది. రాష్ట్రంలో తినడానికి తిండి లేక పిల్లలు చనిపోయేటటువంటి పరిస్థితి ఏర్పడింది. తిండి పెట్టలేక తల్లి దండ్రులు వారి పిల్లలను ఈరోజున అమ్ముకోవడమే కాదు, మునుపెన్నడు లేని విధంగా, గత యాభై ఏళ్ల లో ఎన్నడూ లేని విధంగా, ఈరోజున రాష్ట్రంలో కరువు వస్తే, దాన్ని కూడా అపహాస్యం చేస్తే, ఈ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ దమననీతిని ఆపమనిచెప్పి మాత్రం నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

సార్, ఒక అర నిమిషం. ఇవాళ ప్రభుత్వం ప్రతిపక్షాల ఆలోచనను, సలహాలను, సూచనలను పరిగణన లోనికి తీసుకోదా. వాళ్లు చెప్పేది ఎట్లా వుందంటే, వాళ్లు కరువు ప్రాంతాల్లో తిరగరు, ప్రతిపక్షాలను తిరగకుండా ఇంట్లో కూర్చోమంటారు. ఇదే ప్రభుత్వ ఉద్దేశం. వాళ్లు ఎ.సి. రూమ్‌లలో కూర్చొడానికే పరిమితమైనారు. వారికి కరువు పరిస్థితి ఎట్లా తెలుస్తుంది. కానీ రాష్ట్ర ప్రజలు కరువుతో ఇవాళ విలవిల్లాడుతున్నారు. వారిని ఈరోజున ప్రభుత్వం ఆదుకోకపోతే మాత్రం, ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు. కాబట్టి ఇవాళ తక్షణమే ప్రభుత్వం రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి. జిల్లాల్లో మొత్తం అధికారులను, మంత్రులను తిరిగి, పరిస్థితిని తెలుసుకోవల సిందిగా స్పీకర్‌గా మీరు వారికి ఆదేశాలు ఇవ్వండి. పదివేల కోట్ల రూపాయలను, ఇరవై ఆరు వేల కోట్ల రూపా యల సహాయాన్ని బీహార్ రాష్ట్రం కేంద్రాన్ని అడిగితే, పది వేల కోట్ల రూపాయలను మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడగడానికి మనకు ఏమి ఇబ్బంది వున్నది. కాబట్టి, తక్షణమే, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో కరువు పరి స్థితి ఏర్పడింది కాబట్టి తక్షణమే కేంద్ర ప్రభుత్వాన్ని పది వేల కోట్ల రూపాయల సహాయాన్ని కరువును అధిగ మించడానికి అందించమని, కేంద్రం జాతీయ విపత్తు క్రింద రాష్ట్రాన్ని పరిగిణించమని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చి నందుకు నేను మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కాంగ్రెస్ పార్టీ నుండి డా. శైలజానాథ్ గారు,

(అంతరాయం)

(అంతలో ఆర్థిక శాఖ మంత్రి, శ్రీ కె. రోశయ్య గారు మాట్లాడుతూ)

శ్రీ కె.రోశయ్య: నేను ఇప్పుడు గౌరవనీయులు, జనార్ధన్ రెడ్డి గారు చెప్పినటువంటి సలహాలకు నేనేమి ఇప్పుడు జవాబు చెప్పడం లేదు గానీ, ఒక్క మాట మీ అనుమతితో, మీకు మనవి చేయాలనుకుంటున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చెప్పండి. రోశయ్య గారు.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: సార్, ఏమి చెప్పాలో, లేదో నాకేమి అర్థం కావడం లేదు. ఒక్కమాట అధ్యక్షా, గౌరవనీ యులు, జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, మేము తొమ్మిది గంటలు విద్యుత్ ఇచ్చామని అన్నారు. నాకు ఆ మాట వింటుంటే, నాకు ఆశ్చర్యం కాదు. నా చిన్న తనంలో మా ప్రక్క ఊరిలో వుండే అతను వచ్చి, రోజుకు ఒక వార్త చెప్పేవాడు. ఈవార్త ఎవరు చెప్పారయ్యా అంటే, నాకు తెలియదయ్యా, మా రేడియోలో చెప్పింది అని. నీ రేడియో ఏమిటి? ఆలిండియా రేడియో, అందరికి ఒకటే కదా! అంటే, నాకు అవన్నీ తెలియదు, మా రేడియో

చెప్పింది అని అంటాడు. జనార్ధన్‌రెడ్డి గారు కూడా మా రేడియో చెప్పింది అని, తొమ్మిది గంటలు తప్ప.మీరు తొమ్మిది గంటలు పవర్ ఇచ్చారా? మీ పార్టీ అధికారంలో వున్నప్పుడు, ఎనర్జీ మినిస్టర్‌గా పనిచేసినటువంటి సుబ్బారాయుడు గారు ఇప్పుడు మీతో లేడు. ఆయన్ను పిలిచి ఇప్పుడు అడగండి. ఆయన ఆరు గంటలు కాదు, ఐదు గంటలు కాదు, నాలుగు గంటలు ఏకకాలంలో డబ్బు తీసుకుని ఇవ్వలేక పోయాడు. డబ్బు వసూలు చేసి కూడా రైతులకు విద్యుత్ సరఫరా చేయలేక పోయింది మీ ప్రభుత్వం.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You will be having another opportunity. Don't waste time. Sailajanath garu మీరు మాట్లాడండి.

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, మీరు వారిని కంట్రోల్‌లో పెట్టాలని కోరుకుంటున్నాను. మీరు అత్యంత పెద్ద మనసుతో, మొదటగా, కేవలం మీకు ఇచ్చిన పదకొండు నిమిషాల సమయాన్ని, మళ్లీ అర్థ గంటకు పైగా పొడిగించారు. అది గుర్తుపెట్టుకొని మాట్లాడవలసిందిగా గౌరవ సభ్యులను నేను ఇక్కడ కోరుతు న్నాను.

అధ్యక్షా, మా పక్షానికి కూడా ఒక గంటకు పైగా సమయాన్ని ఇవ్వవలసిందిగానే నేను మిమ్మల్ని కోరు కుంటున్నాను. అధ్యక్షా, ఈరోజున, ఈ గౌరవ శాసన సభలో..............

(అంతరాయం)

ఈ గౌరవ శాసన సభలో ఈరోజు ఒక విచిత్రమైన పరిస్థితిని గమనిస్తున్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయచేసి కూర్చొండి ముత్యం రెడ్డి గారు,

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: యస్, ముత్యం రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ చెరుకు ముత్యం రెడ్డి(దొమ్మాట): అధ్యక్షా, నేను కరువు గురించి మాట్లాడినప్పుడు, రాష్ట్రంలో కరువు లేదని నేను ఎప్పుడూ మాట్లాడలేదు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని, రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సిద్ధంగా వున్నారని మాత్రమే నేను సభలో చెప్పడం జరిగింది. ఆనాడు చెప్పిందే నేను ఈనాడు మళ్లీ చెబుతున్నాను. ఆనాడు వున్న రేషన్ కార్డ్సను పెంచినందుకా? ఆనాడు వున్న ఐదు రూపాయల ఇరవై ఐదు పైసలకు కిలో బియ్యాన్ని, ఈనాడు రెండు రూపాయలకే కిలో బియ్యం చెసినందుకా? ఏడు గంటలు రైతులకు ఉచిత కరెంటు ఇచ్చినందుకా? ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి అమలుచేసినందుకా? ఉన్నది ఉన్నట్టుగా నేను మాట్లాడితే మీరు ఉలికి పడతారెందుకు. ఇవాళ మీరు సభలో లేచి ముత్యం రెడ్డి కరువు లేదని అంటున్నాడని మీరంటున్నారు. నేను ప్రొద్దున నిద్ర లేచిన ప్పటి నుండి గ్రామీణ ప్రాంతంలో నివసించినటువంటివాడిని.మీరు పట్టణ ప్రాంతంలో హైదరాబాదులో వుండే వాళ్లు. మీకు కరువు ఎక్కడిదయ్యా, గ్రామీణ ప్రాంతంలో వుండే మాకు కరువు వచ్చిందని నేనంటే, దాన్ని మీరు వేరే విధంగా భావించారు. కరువు లేదని చెప్పి నేను ఎప్పుడూ మాట్లాడలేదు.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: యస్, ముత్యం రెడ్డి గారు కూర్చొండి. శైలజానాథ్ గారు మీరు మాట్లాడండి.

డా.ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, కొద్దిగా సభను ప్రశాంతంగా నడిపేందుకు మీరు కృషి చేయాలి.

(అంతరాయం)

అధ్యక్షా, ఈరోజున ఒక విచిత్రమైన పరిస్థితిని ఇక్కడ నేను చూస్తున్నాను. ఎంతో గొప్పగా, గట్టిగా మాట్లాడుతున్నారో, తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు, వాళ్ల నాయకుడి గొప్పలకని నేను అనుకుంటున్నాను.

(అంతరాయం)

రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడాల్సి వస్తే, వాళ్లకు ఫేమస్ కొటేషన్ ఒకటి వుంది. చరిత్రలో చెరిపేస్తే చెరిగిపోనటువంటి కొటేషన్ ఒకటి వాళ్ల దగ్గర వుంది. ఆత్మహత్యకు గురైన వారికి ఎక్స్‌గ్రేషియా అందజేస్తే, అది ఫోబియాగా మారి, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయానికి ఆశపడి మరణాల సంఖ్య పెరుగుతుందని శెలవిచ్చిన పార్టీ అది. వాళ్లు ఈరోజు రైతుల గురించి, కరువు గురించి, రైతుల ఆత్మ హత్యల గురించి, గనుల గురించి, మొదలు పెట్టారు.

అధ్యక్షా, ఒకానొక శాసన సభ్యుడు మాట్లాడాడు చంద్రబాబునాయుడుగారి గురించి. ఏమనంటే, చాలా పనులు చేశాడు చంద్రబాబు నాయుడు గారు, మీరంతా ఏమి చేస్తూలేరని మొదలుపెట్టాడు. అసలు ఆ మాట మాట్లాడడానికి కనీసం వీళ్లకు ఏమైనా మనసు వుందా? నాకైతే ఏమి అర్థం కాలేదు గానీ, అనంతపురం జిల్లా విషయానికి వస్తే, చాలా గొప్ప పనులు చేశారు నిరంతరం తీరికె లేకుండా. హంద్రీ నీవా సుజల స్రవంతి 1989 సంవత్సరంలో ప్రారంభించబడితే, ఏ మాత్రం ఇబ్బంది లేకుండా.....

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే ఓహో అంటూ కామెంట్)

ఓహో, అనే నిస్సిగ్గుగా, ఏ మాత్రం సిగ్గు పడకుండా, రెండు సార్లు ఒకే పథకానికి శిలాఫలకం వేసి, కేవలం ఐదు కిలో మీటర్ల దూరం వరకు మాత్రమే పనులు చేసి, పనులను నిలిపివేసిన చరిత్ర కల్గిన తెలుగు దేశం పార్టీ వాళ్లు, ఈరోజున మాట్లాడడానికి సాహసించడం నాకు చాలా ఆశ్చర్యమేస్తుంది.

(అంతరాయం)

అంతేనా, అధ్యక్షా, బచావత్ అవార్డ్ పూర్తి కాబోతూ వుంది. ఈ రాష్ట్ర జల అవసరాలు, ఈ రాష్ట్రంలోని భూమి అవసరాల గురించి ఆలోచించాల్సిన అవసరమొచ్చినా, ఇంగిత జ్ఞానం లేకుండా, ఒక సంవత్సరమైనా, జల విధానానికి ఏ మాత్రం నడుంకట్టకుండా నిస్తేజంగా వున్న తెలుగు దేశం పార్టీ ఈరోజున ఈ చర్చపై మాట్లాడుతూ, మా గురించి మాట్లాడే సాహసం చేసినందుకు నేను చాలా ఆశ్చర్యపోతున్నాను.

(అంతరాయం)

ఎవరు చెప్పారు ఇక్కడ, మీకెవరైనా చెప్పారా? లేకపోతే, మా పెద్దాయన చెప్పినట్లు, మీ రేడియో ఏమైనా మీ ఇంట్లో చెబుతూ వుందా రాజశేఖరరెడ్డి కరువు లేదంటున్నారని? ఈ కాంగ్రెస్ పార్టీ, కరువు లేదని లేక వర్షం పడలేదని మీ ఇంట్లో, బహుశా ఎన్.టి.ఆర్. భవన్ నుంచి బ్రాడ్‌కాస్ట్ అయ్యే రేడియో చెబుతుందేమో గానీ, మేమైతే మాత్రం, ఈ రాష్ట్రంలో వర్షాభావం వుంది, ఈ రాష్ట్రంలో ఇట్లాగే ఈ వర్షాభావ పరిస్థితులు కొనసాగితే, ఒక తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోబోతున్నామని ధైర్యంగా ప్రకటించిన ప్రభుత్వం ఇది. మీలాగ, రైతుల ఆత్మహత్యలు జరిగితే, వాటికి కనీసం కేసులు కూడా నమోదు చేయకుండా, ఎఫ్.ఐ.ఆర్. లు తయారు చేయకుండా, వ్రాయనీయకుండా చేసినటువంటి ప్రభుత్వం మాది కాదు. అంతేగాకుండా రైతులు పిచ్చిపట్టి ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రకటించినటువంటి నాయకత్వం మా దగ్గర లేదు. అంతేగాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గంజి కేంద్రాలు ఏర్పాటు చేస్తే, ఏ మాత్రం కూడా భయం, బెరుకు లేకుండా, జంకు లేకుండా, నిస్సిగ్గుగా, అత్యంత హీనంగా కరువు లేదు, ఆకలి చావులేనని ప్రకటించిన ప్రభుత్వం కాదు మా ప్రభుత్వం. ఇది రైతు ప్రభుత్వం. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం.

(అంతరాయం)

అయ్యా, మీరందరూ చాలా గుర్తు పెట్టుకోవాలి. ఊరికె మాట్లాడితే ఏముందిలే గానీ, నీవు మాట్లాడవచ్చు, నేను మాట్లాడవచ్చు, అలాగే జనార్ధన్ రెడ్డి గారు కూడా మాట్లాడవచ్చు. ఇబ్బందేమి లేదు మాట్లాడుకుంటే. కానీ కొన్ని విషయాల్ని స్పష్టంగా మాట్లాడుకోవాలి. ప్రభుత్వం వుంది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వుంది.
మ.1.20

ఈ రెండింటి యొక్క విషయాలు గురించి మాట్లాడుకుందాము. రాజ్యం అన్నది శాశ్వతంగా వుండే ఒక అంశం . ఈ ప్రభుత్వం కూడా మీరు అంతా చాలా సార్లు చెప్పుకొనే విధంగా ఆశపడే విధంగా కంటిన్యుయస్ ప్రాసెస్ ఇది. ఆ రోజున బాధ్యత ఏవిధంగా స్వీకరించబడింది మీ యొక్క అధికార హయాంలో అన్న విషయం మీరు అందరు కూడా ఆలోచించుకోమని నేను కోరుతున్నాను. ఏ పనులు చేశారు? మీరు మననం చేసుకోమని చెబుతున్నాను మీకు. అది మర్చిపోయి, ఆ రోజున పెద్దమనిషి మాట్లాడుతాడు సభ్యత, సంస్కారం అడ్డం వస్తుంది కాబట్టి ©★★అనలేదు నేను, చాలా సభ్యత కల వాళ్లం అని చెప్పిన ఆయన ఆవిధంగా మాట్లాడడం తగదు ఆ సభ్యత ఏదో ఆ పదజాలం ప్రయోగంలోనే అర్ధం అవుతుంది. తెలుగుదేశం పార్టీ భావజాలం ఏమిటో కూడా నాకు అర్ధం అవుతుంది. 5 వేల కోట్ల రూపాయలు బియ్యం రూపేణ కేవలం అనంతపురం జిల్లా లాంటి జిల్లా పేద ప్రజానీకం పేరు చెప్పుకొని వాళ్ల ఎండిన డొక్కల్ని చూపించి తెచ్చుకున్న డబ్బులు అచ్చంగా గోదాములు లాంటి మీ కడుపుల్లో చేరిన సంగతి పనికి ఆహారం పథకం క్రింద మర్చిపోయారా అని మేము అడుగుతున్నాము. మాట్లాడకండి ఆ రోజున లెక్కలు తీద్దాము ఆ రోజు ఏమి జరిగింది? ఎన్ని లక్షల టన్నుల బియ్యం అమ్ముకున్నారు మీరు? ★★అని ఆయన అనకపోవచ్చు కాని ధైర్యంగా మేము అయితే ★★ లాగా అని చెప్పాము. ఆ మాటకు, మా నాయకుడు, మా పార్టీ ఈ రోజు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాము. కరువు పేరు చెప్పి కరువుయొక్క పరిస్థితులను వివరించి, ఈ రోజు మీరు మాట్లాడిన మాటలె, కేవలం మీరు మాట్లాడిన మాటలే, మా మాటలు ఏవి కాదు ఇవి, మీరు మాట్లాడిన మాటలు మీకు అప్పచెబుతున్నాము. మీరు మాట్లాడిన మాటలే, మీకు సభ్యత వుంది, సంస్కారం వుంది ★★ అనలేరు మీరు, కాని ★★ అంటే అది మాట్లాడిన సభ్యత, సంస్కారాలకు మీ తల ఎక్కడ

© Expunged as ordered by the Chair

పెట్టుకోవాలో ఆలోచించుకోమని నేను కోరుతున్నాను. కరువు గురించి మీకు ఏమి తెలుసయ్యా, కరువు గురించి మాకు తెలుసు. 750 ఎం .ఎం . కంటే తక్కువ వర్షపాతం పడేటటువంటి కరువు ప్రాంతంగా ప్రకటిస్తారు. నిరంతరం కరువులో వున్న రాయలసీమ ప్రాంతం నుంచి ప్రత్యేకించి అనంతపురం జిల్లా నుంచి వచ్చిన వాళ్లం . కరువు గురించి చెబుతాము వినండని మిమ్ములను కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కూర్చోమని చెప్పండి సర్, నిలబడి వుంటే మాట్లాడలేమండి, వాళ్లకు అరవడం, నిలబడిఉండడం, అలవాటు మాకు ఆ శక్తి లేదు. కాబట్టి వాళ్లను కూర్చొమని చెప్పండి. ఇది గన్ పార్క్ కాదు, ఇది గౌరవ శాసన సభ, సభను అర్డర్లో పెట్టండి మాట్లాడుతాను.

ఒక సత్యాన్ని మీ ద్వారా ప్రకటించాలని అనుకుంటున్నాను. కరువు గురించి ఏమి మాట్లాడుతారు వీళ్లు?

ఇప్పటికే వాతావరణంలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడి వర్షం సరిగా కురవక విత్తనం సకాలంలో పడని పరిస్థితులను మాత్రం మనం చూస్తున్నాము.

తెలుగుదేశం పార్టీ వాళ్లకి అలవాటు అయిపోయింది, వాళ్లు మాట్లాడినంత సేపు మనం వినాలి. మేము మాట్లాడితే వాళ్లు మాట్లాడనీయరు. సభను అర్డర్లో పెట్టండి సర్.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు సమయాన్ని ఉపయోగించుకున్నారు. అదే విధంగా గౌరవ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు మీరు కూడా అవకాశం కల్పించాలి. దయచేసి కూర్చోండి, అవునండి,మీ తరుపున ఇంకొక గౌరవ సభ్యుడు మాట్లాడే అవకాశం వుంది.

డా.ఎస్.శైలజానాథ్: అధ్యక్షా, అవి కరువు కేకలు కాదు, అధికారం కోసం వేసే కేకలు అవి, కూర్చోమని చెప్పండి సర్, మాట్లాడుతాను.

MR. DEPUTY SPEAKER : Please sit down.

డా.ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, ఈరోజున ప్రభుత్వానికి కూడా ప్రత్యేకమైన శ్రద్ధ వుంది. ప్రభుత్వాలు వాటికి అవి పనిచేసే క్రమంలో ప్రజలయొక్క అవసరాలు తీర్చడానికి ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవి రాజకీయ సూత్రాలు కాని రాజనీతి గ్రంధాలు కాని ఒక విషయాన్ని స్పష్టంగాచెప్పాయి. భారతదేశానికి సంబంధించి కౌటిల్యుడి మాటల్లో మాట్లాడవలసి వస్తే రాజు, రాజ్యం పరస్పర ఆధారంగావుంటుంది. రాజ్యం కాని రాజు కాని ఆ ప్రజలయొక్క అన్ని అవసరాలు తీర్చే క్రమంలో తమకు వున్న యావచ్ఛక్తిని ఉపయోగించాలని చెప్పారు. కరువుకాటకాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఎవరు ఏపనిచేయాలో ఆ నాడే చెప్పబడింది భారత రాజనీతి గ్రంధాల్లో . 2000 సంవత్సరంలో కరువు వచ్చిన పరిస్థితులను ఒకసారి మనం అంతా పునరాలోచించుకోమని ఆ దృశ్యాన్ని మన కళ్ల ముందు పెట్టుకోమని ఏలిన వారు ఆరోజున ఘనంగా చెప్పుకొనే పనికి ఆహారం పథకం నడుస్తున్న రోజులు అవి ఆ రోజుల్ని గుర్తుకు తెచ్చుకోమని చెప్పండి. ఆరోజున

అనంతపురం జిల్లాలో కరువు యంత్రాలు సాగాయి. ఒక చిన్న కంపారిటివ్ స్టడీ చెబుతా. ఆ రోజు అనంతపురం జిల్లాలో దాదపు 5 లక్షల మంది జనాభా భార్యాపిల్లలను వదిలివేసి ముసలి తల్లిదండ్రులను వదిలివేసి అనంతపురం జిల్లా దాటి బెంగుళూరు, ముంబాయి, ఢిల్లీ వరకు కూడా పోయి జీవనం సాగించిన పరిస్థితిని ఈ రోజు గుర్తు చేస్తున్నాను. ఆ రోజున పనికి ఆహార పథకం అమలు అవుతుందో కాదో తెలియక గోదాములకు గోదాములు బియ్యం తర్లిపోతావుంటే ఆ విషయం ఏ మాత్రం తెలియని కూలీలు అన్నం లేదనుకొని గంజి కేంద్రాల దగ్గర వరుసగా క్యూలు కట్టిన పరిస్థితులను కూడా గుర్తు చేస్తున్నాను. అంతేకాదు ఏలినవారు ప్రజలు కరువు బారిన పడుతున్నారు, ఆకలితో చస్తున్నారని గుర్తించడానికి కూడా నిరాకరించిన దానికి కన్న కఠోరమైన పరిస్థితిని మనం గుర్తుకు తెచ్చుకోవాలి. నేటి పరిస్థితి , మా ప్రభుత్వ హయాంలో మా నాయకులు రాజశేఖరరెడ్డిగారు కరువును ఏ విధంగా అడ్డగించాలి, కరువు రక్కసిని ఏవిధంగా ఓడించాలి? మొత్తం భూములను సస్యశ్యామలం ఎలా చేయాలనేది ఆలోచించి మానాయకుడి నేతృత్వంలో ఈ రోజు వుండే పరిస్థితిని గుర్తు కు తెచ్చుకోమని కోరుతున్నాను. ఒకసారి చూడమని చెబుతున్నాను. ఈ రోజు ఉపాధి హామి పథకంలో రండి మీరు, అక్కడక్కడ లోపాలు జరిగివుండవచ్చు రండి మీకు గ్రామాల్లో చూపిస్తాము. మేము చేసే పని చూపిస్తాము రమ్మనమని చెబుతున్నాను. కేవలం కూలి లభించక వలసపోతున్న వాళ్లు ఎవరు రమ్మని చెప్పండి. రాజకీయ వలసలు వుండవచ్చు కాని మా జిల్లాలో నుంచి ఇప్పటికి కూలి లేక వలసలు పోయిన పరిస్థితి మాత్రం కనపడలేదు. It is only the greatness of the Congress Party. It is only the greatness of Smt. Sonia Gandhi and our Chief Minister Dr. Y.S.Rajasekhara Reddy వాళ్ల వాళ్ల ఊరికే వెళదాము రమ్మనమని చెప్పండి. వాళ్ల మెదడు అంతా కూడా చెడ్డ ఆలోచన. వాళ్ల మెదడు అంతా కూడా చెడిపోయిన ఆలోచన తప్ప మంచి ఆలోచనలు నాకు కానరావు. బియ్యం అంటేనే ఈ పని అన్న మాట దోచుకోడానికే కదా ఆలోచించే మనసతత్వం, గత అనుభావాలు గతంలో చేసిన విషయాలు గుర్తుకు రావడం, మాటలు తప్ప ఇంకొకటి కాదు. ఈ రోజు మారుమూల ప్రాంతానికి రండి కూలీలు కూడా ఒక 10 రోజులు ఆలశ్యంగానో5 రోజులు ముందుగానో డబ్బులు తీసుకొనేది చూపిస్తామని రమ్మనమని కోరుతున్నాను. మీ మాదిరి మీ ఇంటిదగ్గర నుంచి వాళ్ల ఇంటి దగ్గరకు, వాళ్ల ఇంటి దగ్గర నుంచి మీ ఇంటి దగ్గరకు రోడ్డు వేసుకొని బియ్యాన్ని కర్నాటకలో అమ్ముకొన్న ఘోరమైన చరిత్ర మాత్రం మాకు ఎవరికి లేదని నేను స్పష్టంగా చెప్పాలని అనుకుంటున్నాను.

మ.1.30

అధ్యక్షా ఏమిటి ఒకాయన మాట్లాడుతాడు అక్కడ నేను స్వచ్ఛంగా వున్నానని, మీ ఆలోచనే అంతా మీ వాళ్లు ఎంఎల్ఏ అయి వుండి, మీరు పార్టీ పెట్టింది, మీకు వున్న వాటిని పెంచుకోవడానికి, డబ్బులు దండుకోవడానికి, జనాలను భయపెట్టుకోవడానికి మమ్మల్ని గురించి మాట్లాడుతారా మీరు? మీరు మాట్లాడ లేదా, ఇది అంత కడుపు నింపుకున్నామని ఇప్పుడు మీ నాయకుడు మాట్లాడ లేదా? మాట్లాడే ముందర ఆ నాలుకకు నరం లేకపోతే పోయె, కొద్దిగా అడ్డం పెట్టుకొని మాట్లాడే ప్రయత్నం చేయమని చెబుతున్నాము. కరువు గురించి ఈ రోజే మాట్లాడుతున్నారు.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

ఏమి మాట్లాడ లేదా? మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారు వాతావరణ ప్రతికూల పరిస్థితులపై స్టేట్‌మెంట్ ఇవ్వలేదా? ఈ రాష్ట్రంలో వున్న ప్రజానీకాన్ని, ఈ రాష్ట్రంలో వున్న వివిధ రంగాలలో కరువు యొక్క చెడు

ఫలితాన్ని ఏ విధంగా అరికట్టుకోవాలో తెలిసిన వాళ్లం మేము. ఈ ప్రజానీకాన్ని సలక్షణంగా చూసుకోవాల్సిన ఆలోచన గలిగిన వాళ్లం మేము. మన_గాదె వెంకట రెడ్డి చెప్పిన విధంగా పరిపాలన సాగిస్తున్న వాళ్లం మేము. రమ్మని చెప్పండి ఎన్ని సాంప్రదాయక వనరులను బాగు చేశారో నీళ్ల క్రింద రమ్మని చెప్పండి. పోయిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎన్ని ప్రాజెక్టులను మొదలు పెట్టారో, ఎన్ని ప్రాజెక్టులను పూర్తి చేశారో, ఎన్ని డబ్బులు ఇచ్చారో చెప్పమని చెప్పండి. ఇవన్నియూ ఏమి లేకుండా కేవలం నంగనాచి కబుర్లు, మొసలి కన్నీరు, దొంగ ఏడుపులతో ముందుకు వస్తే ఈ రోజు ప్రజలు నమ్మరని_ గుర్తు పెట్టుకోమని కోరుతున్నాను.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

ఇదే కాదు. మాకు తెలియదా? అయ్యా, మీరు ఎవరూ కూడా, మీ నాయకుడుతో సహా కూడా కరువుపై ఎప్పుడు ఆలోచించడం లేదు. మీరు కరువు ప్రాంతాలలో వుండడం లేదని ఈ రోజున మేము ధైర్యంగా చెబుతున్నాము. రాయలసీమ కంటే మించిన కరువు ప్రాంతం భారత దేశంలో మరొక ప్రాంతం లేదు. అనంతపురం జిల్లా కంటే కరువులో నిండా మునిగి తేలుతున్న ప్రాంతం కూడా లేదు. ఈ భారత దేశ కరువు చరిత్ర అంటే రాయలసీమ చరిత్రే. అనంతపురం జిల్లా చరిత్ర అంటే కరువు చరిత్రే. కరువు గురించి తెలిసిన వాళ్లం మేము, మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారు. అయ్యా, ఈ రోజున వరైనా మీలో ఒక రోజు కరువు రైతాంగం కోసం, కరువు నీళ్ల కోసం ఒక అడుగైనా ఎక్కడైనా తిరిగిన చరిత్ర మీకు వుందా అని మిమ్మల్ని అడుగుతున్నాను. ఒక నిమిషం మీ జీవితంలో మా జిల్లా గురించి, మా జిల్లా నీళ్ల గురించి ఆలోచించారా అని అడుగుతున్నాం. మీరు గొప్పగా చెప్పుకొని రెండుసార్లు ప్రజలను మోసం చేయడానికి పునాది రాళ్లు, శిలాఫలకాలు వేసుకొని ఊరేగిన హంద్రి - నీవా మీ హాయంలో త్రాగు నీళ్ల పథకంగా 4.5 టిఎంసి నీళ్లగా మార్చిన చెడ్డ బుద్ధి మీది.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

మరిచిపోతే ఎట్లా? మీరు మాతో మాట్లాడితే ఎట్లా? అదే పథకాన్ని 40 టిఎంసి నీళ్లతో సాగునీటిగా మార్చుతున్న చరిత్ర మాది. ఆ ఘనత మాది. మీరు మాతో మాట్లాడితే ఎట్లా? ఎక్కడ మీకు మాతో మాట్లాడానికి అర్హత వుంది? తెలుగు దేశం పార్టీ ఏకచత్రాధిపత్యంగా వాళ్ల మామను చంపిన తర్వాత ఏలిన రోజులలో కూడా మీ మాట చలామణి_కాలేదే?

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ క్రింద డైవర్షన్ ఇచ్చిన తర్వాత తుంగభద్ర నుండి కె.సి. కెనాల్ భాగాన్ని అనంతపురం జిల్లాకు మళ్లించిన చరిత్ర మాది. ఆ ఘనత మాది. ఎప్పుడైనా మీకు ఆ సాహసం, ఆ ధైర్యం వుంటే రండి మాట్లాడండి.

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

బచావత్ తీర్మానం తర్వాత రాబోయే నీళ్లను ఇప్పటికే జిల్లాకు ప్రకటించిన, గొప్పమనసున్న నాయకులు వున్న వాళ్లం మేము. మీరు మాట్లాడుతారా? మరొకసారి స్పష్టంగా చెప్పాలని అనుకున్నాను మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకం ఈ రోజున చూస్తా వుంది. కరువు పైన గాని, ఆంధ్ర ప్రదేశ్‌లో జల వనరుల పైన గాని, బీడు భూములను పచ్చగా మార్చే క్రమాన్ని గాని ఆలోచించే హక్కు గాని, మాట్లాడే హక్కు గాని, ధైర్యం గాని తెలుగు

దేశం పార్టీ చేయకపోతే అది వాళ్లకే మంచిదని స్పష్టంగా చెప్పాలని అనుకుంటున్నాను. ఈ రోజున కరువు గురించి మాట్లాడుతా వున్నారు. వాస్తవానికి.......

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 1.35 p.m. to meet again tomorrow at 8.30 a.m. ie., the 18th August, 2009).